ఆటపాటల్లో సాంకేతిక వైద్యవిద్యతోపాటు అన్నిరంగాల్లోనూ భారత్ యువత ఎంతో కీర్తిప్రతిష్ఠలు సంపాదించి ప్రపంచంలోనే తమ కంటూ ఒక స్థానాన్ని ఏర్పర్చుకుంటుందని ఒకపక్క సంతోషిస్తుంటే మరొకపక్క అనైతిక కార్యక్రమాలకు దేశాన్ని అడ్డాగా మారుస్తుందనే ఆవేదన వ్యక్తం అవుతుంది. ముఖ్యంగా ఇటీవల దేశవ్యాప్తంగా బయటపడుతున్న మాదకద్రవ్యాలు విస్తుపోయేలా చేస్తున్నాయి. వేలాది కోట్ల రూపాయల విలువైన మత్తుపదార్థాలు నిత్యం పట్టుబడుతూనేఉన్నాయి. బుధవారం అరేబియా సముద్రంలో గుజరాత్‌లో పోరుబందర్ తీరంవద్ద మూడువేల మూడువందల కిలోల మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. అక్కడే కాదు రోజూ ఎక్కడో ఒకదగ్గర ఈ మాదకద్రవ్యాలు పెద్దఎత్తున పట్టుబడుతూనేఉన్నాయి. ఈ మాదకద్రవ్యాల మత్తులో జరుగుతున్న అనర్థాలు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు దేశప్రతిష్ఠను మంటగలుపుతున్నాయి. ముఖ్యంగా గోవా, హైదరాబాద్, ఢిల్లీ, ముంబయితోసహా పంజాబ్ రాష్ట్రాల్లోనూ అనేక ప్రాంతాల్లో మాదకద్రవ్యాల వ్యాపారం అంతకంతకు విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. ఈవ్యాపారం వెనుక ముఖ్యంగా విదేశీయులే కీలకపాత్ర వహిస్తున్నట్లు పట్టుబడుతున్న సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. ఉపాధి, పర్యాటకం, వ్యాపారం, విద్యాభ్యాసం కోసం వీసాతీసుకొని భారత్‌కు వస్తున్న నైజీరియావంటి ఆఫ్రికా దేశాల యువతే ఈమత్తు పదార్థాల విక్రయంలో కీలకపాత్ర వహిస్తున్నారు. హైదరాబాద్‌లో పుడింగ్ మింక్, పబ్‌డ్రగ్స్ వ్యవహారంలో కీలకసూత్రధారి. నైజీరియా నుంచి వచ్చి భారత్‌లో తిష్టవేసిన పేరు మోసిన అంతర్జాతీయ స్మగ్లర్ టోనీ గ్యాంగ్‌తో సంబంధాలున్నాయని పోలీసులు అప్పట్లోనే గుర్తించారు. గోవాలో లక్షలాది రూపాయల విలువైన ఎండిఎంఎ మత్తుపదార్థాలతో ఒక నైజీరియన్ పట్టుబడ్డాడు. విదేశీయుల వీసాగడువు ముగిసిన తర్వాత భారత్‌లోనే తిష్టవేసిన వారి వివరాలు సేకరించి చర్యలుతీసుకోవడంలో అధికార వర్గాలు విఫలమవుతున్నాయి. టోనీ విషయంలో కూడా అప్పట్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. కేవలం మూడునెలల వీసాతో భారత్‌కువచ్చిన టోనీ తొమ్మిదేళ్లుగా దేశంలో ఉంటున్నా పట్టించుకునేవారు లేకుండాపోయారు. ఇలా ఎందరో భారత్‌లో గోవా, హైదరాబాద్, చండీగఢ్, ఢిల్లీ లాంటి నగరాల్లో యేళ్ల తరబడి వీసా ముగిసిన తర్వాత కూడా కొనసాగుతూ ఈ వ్యాపారాలు చేస్తున్నారు. పోలీసుల దాడుల్లో అప్పుడప్పుడు పట్టుబడుతున్న మాదకద్రవ్యాలు సరఫరా అవుతున్న దాంట్లో పదోవంతు కూడా ఉండకపోవచ్చునని అధికారులు వివరిస్తున్నారు. మొత్తంమీద దేశంలో మాదక ద్రవ్యాల వ్యాపారం రానురాను విస్తరించిపోతున్నది. గతంలో కొకైన్, బ్రౌన్‌షుగర్, చరస్‌వంటి మాదకద్రవ్యాలు పరిమితంగా ఉండేవి. ఎక్కడో మూలనో, సందుగొందుల్లో ఎంతో రహస్యంగా ఈ వ్యాపారం జరిగేది. మాదకద్రవ్యాలు విక్రయించేవారు కానీ, వాడకం దార్లు కానీ పోలీసులు అంటే హడలెత్తిపోయేవారు. పట్టుబడితే అటు జైళ్లల్లోనే జీవితం ముగిసిపోతుందన్నట్లుగా భయపడేవారు. రానురాను ఆ భయభక్తులు సన్నగిల్లడం, చట్టంలో ఉన్న లొసుగులతో తప్పించుకోవచ్చుననే ధీమా పెరగడంతో క్రమేణ ఒక వ్యూహం ప్రకారం వాడకందార్లను పెంచుకుంటున్నారు. వాస్తవంగా తెలంగాణరాష్ట్రం వరకుపరిశీలించినా నూతన ముఖ్యమంత్రి మాదకద్రవ్యాలను ఉక్కుపాదంతో అణచివేస్తామని, రాష్ట్రంలో ఎక్కడా మత్తుపదార్థాల వ్యాపారం కానీ, వినియోగం కానీ జరగకూడదని తీవ్రంగానే హెచ్చరించారు. అందుకు తగినట్టుగా యంత్రాంగాన్ని సమాయత్తం చేస్తున్నారు. దాడులు జరుగుతున్నాయి. పట్టుకుంటున్నారు. అయినా ఇవి ఆగడంలేదు. నిన్న హైదరాబాద్‌లో ప్రముఖ హోటల్‌లో జరిగిన డ్రగ్‌పార్టీ వ్యవహారంలో సరఫరాదారున్ని సైబరాబాద్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. హోటల్ నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. కొందరిని అరెస్టు చేశారు. మరోప్రముఖ సినీ డైరెక్టర్‌ను విచారణకు పిలిపిస్తున్నారు. అక్కడ ఎంతో కాలంగా డ్రగ్‌పార్టీలు జరుగుతున్నట్లు దర్యాప్తులో వెలుగు చూసింది. ఈ మాదకద్రవ్యాల విషవలయంలో ప్రధానంగా బలైపోతున్నది యువతీయువకులే. ఇటీవలకాలంలో ఏడు, ఎనిమిదితరగతులు చదువుతున్న అన్నెంపున్నెం ఎరుగని విద్యార్థులను కూడా ఒక పథకం ప్రకారం ఈ విషవలయంలోకి దించుతున్నారు. సమాజంపై ఇంతటి ప్రభావం చూపుతున్నా పటిష్టమైన చర్యలు తీసుకోవడంలేదు. పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ముఖ్యంగా మాదకద్రవ్యాలతోసహా పట్టుబడుతున్నకేసుల్లో తిరుగులేని సాక్ష్యాలు సేకరించి రుజువులతో న్యాయస్థానాల ముందు నిందితులను ఉంచినేరాలు నిరూపించడంలో దర్యాప్తు అధికారులు విఫలమవుతున్నారు. అధికశాతం కేసులు న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. దీంతో మళ్లీ,మళ్లీ నేరాలు చేసేందుకు నిందితులు వెనుకాడడం లేదు. అంతే కాదు పటిష్ఠంగా వ్యవహరించకపోవడం వల్లనోలేక చట్టంలో ఉన్నలొసుగులో ఏమోకానీ చిన్నపాటి శిక్షలతోజైలుకు వెళ్లినా తిరిగి వచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. ఈ మహమ్మారిని పారద్రోలేందుకు నార్కోటిక్ విభాగమేకాదు స్థానికపోలీసుల సహకారం కూడా ఎంతోఅవసరం. స్థానిక పోలీసులను ఇందులో భాగస్వాములను చేయాలి. ఏదిఏమైనా మానవజీవనంతో ఆటలాడుకుంటున్న ఈ మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. అంతేకాదు వీటిని నిరోధించే విషయంలో బాధ్యతఅంతా పాలకులపై వదిలిపెట్టకుండా స్వచ్ఛందసంస్థలు, ప్రజాస్వామ్యవాదులు అందరూ కలిసికట్టుగా పోరాడాల్సిన తరుణమిది.

ఔన్నత్యం గల వ్యక్తి ఎన్ని సంవత్సరాలు జీవించవచ్చుననే దాని కంటే ఎంతటి ఉన్నత విలువలు పాటిస్తున్నామనే విషయానికే ప్రాధాన్యతిస్తాడు.



సెనెకా

కోపం ఒక ఘనత అనుకొని, లాభం అనుకొని దానికి లొంగిపోయిన వారికి, అందువల్ల కలిగే కీడు అనుభవించక తప్పదు.



తిరుక్కురళ్

# ప్రజావాక్కు



## ఉద్యోగుల ఆవేదన పట్టేదెవరికి?

**రాష్ట్రవ్యాప్తంగా** విద్యాశాఖలో వివిధ విభాగాలలో గత 15ఏళ్లుగాసుమారు 22వేలమంది వివిధహోదాలలో పని చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారు. కుటుంబాన్ని కూడా పోషించుకోలేక పస్తులుంటున్నారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గతంలో ప్రభుత్వానికి ఎన్నో వినతిపత్రాలు ఇచ్చినా స్పందన శూన్యం అని వాపోతున్నారు. 2023 ఆగస్టు 17 నుంచి 45 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో, ప్రదేశాల్లో సామూహిక, రిలే నిరాహార దీక్షలుచేశారు. అధికారులకు ఎన్నోసార్లు వినతి పత్రాలను సమర్పించారు. దీక్షలు విరమించి విధుల్లో చేరితేనే చర్చలు జరుపుతామని గత ప్రభుత్వం ప్రకటించడంతో విధులలో చేరారు. ఉద్యోగ భద్రత కల్పించి సమాన పనికి సమానవేతనం చెల్లించేలా ఏర్పాటుచేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## నిజం నిలకడ మీద తెలుస్తుంది

**ఆంధ్రప్రదేశ్‌లో** కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని కోల్పోయి పది సంవత్సరాలు అవుతోంది. పదిసంవత్సరాలలో ఎపిలో జరిగిన ఏ ఎన్నికల్లోను కాంగ్రెస్ గెలవలేకపోయింది. కనీసం ఖాతా తెరవలేకపోయింది. ధరావత్తును దక్కించుకోలేకపోయింది. ఎపిలో కాంగ్రెస్ పార్టీకి ఇలాంటి దయనీయమైన పరిస్థితిఎప్పుడూ ఎదురుకాలేదు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా విడగొట్టి రెండు ముక్కలు చేయడమే కాంగ్రెస్ పార్టీ ఈ స్థితికి కారణం. కాంగ్రెస్ ఈ విషయంలో తప్పు చేసింది. అయితే కాంగ్రెస్‌తోపాటు బిజెపి, టిడిపిలు కూడా తప్పు చేశాయి. అయితే ఆ పార్టీలకి ఎటువంటి నష్టం జరగలేదు.

-ఎం.ఎస్.శర్మ, హైదరాబాద్

## ఉచితంగా ట్రైనింగ్ ఇవ్వాలి

నిరుద్యోగ సమస్యకి కొత్త పరిష్కారం లభించాలంటే వేరే రంగాలపై దృష్టిపెట్టాలి. స్వయం ఉపాధి, వ్యవసాయం, విదేశీయానం లాంటి వాటిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. ఉద్యోగం లేకపోతే అన్నీ ఆగిపోతాయి. ఆదాయం చాలా అవసరం. వివాహం, సంతానం వగైరా ఉద్యోగం ఉంటేనే వీలుపడుతుంది. స్వయం ఉపాధి విద్యతో సంబంధం లేకుండా ప్రతీ వ్యక్తి తనకు నచ్చిన, వచ్చిన రంగాలలో ప్రభుత్వం ఉచితంగా ఆరు నెలల ట్రైనింగ్ ఇవ్వాలి.

-శశిధర్, విశాఖపట్నం

## స్వార్థ ప్రయోజనం వీడాలి

**జగన్** ప్రభుత్వం అధికారం చేపట్టిన పిదప ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లపై ఉక్కుపాదంమోపి వారి కోర్కెలపై ఆందోళన చేసేందుకు అవకాశం ఇవ్వకుండా అణచివేస్తోంది. ఈ విషయంలో ఉద్యోగసంఘాల కార్యాచరణ నానాటికీ తీసికట్టుగాఉన్నాయి. చలో విజయవాడకార్యక్రమానికి ఉవ్వెత్తున 'సిద్ధం' కాగా తాత్కాలికంగా వాయిదా వేయడం నాయకులు చేతకానితనానికి నిదర్శనంగా కనిపిస్తోంది. పదమూడు లక్షల మంది సంక్షేమం కంటే ప్రభుత్వ పెద్దల అడుగులకు మడుగులొత్తడమే నాయకుల ఎజెండాగా మారింది. కనీసం కరవుభత్యం బకాయిలనూ సాధించుకోలేని దౌర్భాగ్యస్థితిలో రాష్ట్ర జేఏసి ఉండడం నేతల చేతగాని తనానికి నిదర్శనం. నాయకత్వం వహించేవారుస్వార్థప్రయోజనాలకుస్వస్తిపలకకపోయినట్లయితే సభ్యులకు రక్షణ కల్పించవలసిన సంఘాలు కాలగర్భంలో కలిసిపోవడమే కాకుండా, నాయకులు చరిత్ర హీనులుగా నిలవగలరు.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

## ప్రజలు గుణపాఠం చెప్పేనా?

**అధికారంలో**ఉన్నన్నాళ్లు పేదవారికోసం ఏమీచేయలేదు. తమ పార్టీ వారి కోసం డబ్బులున్న వారికోసమే అన్ని చేశారు. బిఆర్ఎస్ పథకాల ఫలాలను వారే అందుకున్నారు. అందుకే బిఆర్ఎస్ ఓడి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. వచ్చీ రాగానే పేద ప్రజలకు సేవచేయడంలో వేగాన్ని కనబరుస్తూ రెండు గ్యారెంటీలను అమలు చేసింది. మిగిలిన నాలుగు గ్యారెంటీల అమలు కోసం ప్రజాపాలన ప్రారంభించింది. అర్హులైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించింది. వారం రోజుల్లో లక్షలాది మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరందరికి ప్రభుత్వం న్యాయం చేయాలి. సంక్షేమ ఫలాలు అందించడానికి కృషి చేయాలి. ప్రతిపక్షాల వారు చాలా తొందర పడుతున్నారు. తాము చేయలేని పనులను చేస్తున్నందుకు కాంగ్రెస్‌పార్టీని విమర్శిస్తున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## పరిశోధనలు జరగాలి

**తెలంగాణ** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలలో విద్యవైద్యం వ్యవసాయం పంచాయతీరాజ్ అన్ని రకాల సంస్థలలో ఆయా శాఖలలో వివిధస్థాయిలలో ఉద్యోగాలుచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులను ఆయా శాఖలో నూతన సంస్కరణలు చేపట్టాలి. సంస్థల అభివృద్ధికి అవసరమైన సలహాలను సూచనలను ఇవ్వడానికి పరిశోధనలను ప్రభుత్వ సంస్థలు నిర్వహించాలి.

-రాపాక రవీందర్, జనగామ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# మితిమీరుతున్న కార్చిచ్చు ప్రమాదాలు

*ఉష్ణమండల వర్షారణ్యాల్లో లేదాఆకురాల్చే అడవుల్లోని ఉష్ణో గ్రత జోన్‌ల్లో అరుదుగా కార్చిచ్చులు సంభవిస్తుంటాయి. అయితే ఎక్కువ వర్షపాతం, పటిష్టమైన శీతోష్ణస్థితి కలిగిన అతి శీతల ప్రాంతాల్లో పెరిగే కోనిఫెరస్ అడవుల్లో నిత్యం హరితవనాలతో ఉండేప్రాంతాల్లో అంతగా మంటలు వ్యాపించకపోయినా, వేడి,పొడారే ప్రదేశాల్లో చెట్ల చిటారుకొమ్మలు మంటలకు బలైపోతున్నాయి. గాలి, ఇంధనం ఈ రెండూ పొడిగా ఉంటేనే మంటలు వ్యాపిస్తాయి. యూకలిప్టస్, ఓకు వంటి నిత్యహరిత వృక్షాల పచ్చని ఆకులు మందేతత్వం కలిగిన మైనపు పూతలతో ఉంటాయి. పచ్చదనం ఉన్నప్పటికీ భయంకరంగా జ్వాలలు రేపుతుంటాయి. ఒకసారి మంటపుడితే గంటకు 15కిమీ వేగంతో గాలివాటుబట్టి మంటలువ్యాపిస్తాయి. వాతావరణం మారే వరకు ఇంధనం అయిపోయేవరకు మంటలు వ్యాపిస్తూనేఉంటాయి.*



కనుకుల యాదగిరి రెడ్డి

ప్రపంచానికి అవసరమైన ఆక్సిజన్‌లో 20 శాతం ప్రాణవాయువును అమెజాన్ అడవులు అందిస్తుంటాయి. అందుకే ఈ అడవులను ప్రపంచానికి ఊపిరితిత్తులుగా అభివర్ణిస్తుంటారు. దక్షిణ అమెరికాలోని బ్రెజిల్, పెరూ, కొలంబియాల్లో విస్తరించిన ఈ అడవులు జీవ వైవిధ్యానికి పెట్టింది పేరు. బ్రెజిల్ వాయువ్య ప్రాంతం నుంచి పెరూ, కొలంబియా, వెనిజులా, ఈక్వెడార్, బొలీవియా, గయానా, ఫ్రాన్స్ వరకు లక్షలాది కిలోమీటర్ల విస్తీర్ణంలో ఇవి వ్యాపించి ఉన్నాయి. అయితే బ్రెజిల్ పరిధిలోని ఈ అడవుల్లోనే తరచుగా అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రపంచంలోని జీవ వైవిధ్యంలో 10శాతం ఈ అడవుల్లోనే ఉంది. ఇలాంటి అడవులు తరచుగా దావాగ్నికి గురికావడం అత్యంత విషాదకరం. సహజంగా నిప్పంటుకునే లక్షణం ఈ అడవులకు లేకపోయినా, తరచుగా ఎందుకు దహించుకుపోతున్నాయన్నది ప్రశ్నగా మిగిలింది. చాలావరకు మానవ కల్పిత చర్యలే ఈ అడవులు దగ్ధం కావడానికి దారి తీస్తున్నాయని అనేక సంఘటనలను బట్టి తెలుస్తోంది. ఇటీవల చిలీ ద్వీపకల్పంలో అడవులు కార్చిచ్చుకు బలికావడం, దాదాపు 200 మంది వరకు ప్రాణాలు కోల్పోవడం తెలిసిందే. మనదేశంలోనూ అడవులను కార్చిచ్చు ప్రమాదాలు 52 శాతంవరకు పెరిగాయని కౌన్సిల్ ఆన్‌ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్ విశ్లేషణ వెల్లడించింది. గత యేడాది 2023లో కూడా అగ్నిప్రమాదం అంటే ఎరుగని గోవాలోని తేమ అడవుల్లో, కర్ణాటక, ఒడిశా, ఉత్తరాఖండ్ అడవుల్లోనూ కార్చిచ్చు సంఘటనలు సంభవించాయి. ఎల్‌నినో వాతావరణ పోకడవల్ల కూడా పొడివాతావరణం ఏర్పడి అడవుల్లో కార్చిచ్చు చెలరేగడానికి దోహదం చేస్తుందని ప్రపంచ వాతావరణ సంస్థ చెబుతోంది. మధ్య,తూర్పు ఉష్ణమండల పసిఫిక్ మహాసముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు వేడెక్కడానికి ఎల్‌నినో వాతావరణానికి సంబంధం ఉంటుంది. అయితే భారత దేశంలో అడవులు తగులబడే సంఘటనల్లో చాలావరకు మానవ కల్పితమైనవిగానే ఉంటున్నాయి. అకాల అధిక ఉష్ణోగ్రతలు, లోటువర్షపాతం, ఇవన్నీ వృక్షసంపద తీవ్రమైన పొడిబారడానికి దారితీస్తాయి. ఫలితంగా అగ్నిప్రమాదాలు వేగంగా వ్యాపించడానికి కారణమవుతుంది. వచ్చే ఐదేళ్లలో ప్రపంచం 1.5 డిగ్రీల ఉష్ణోగ్రత స్థాయి పరిధిని అధిగమిస్తుందని ప్రపంచ వాతావరణ సంస్థ గత యేడాది మేలో తన నివేదికలో పేర్కొంది. అంటే రానున్న ఐదేళ్లలో ఉష్ణోగ్రత అసాధారణంగా పెరగడంతోపాటు అస్థిర వర్షపాత పోకడలు నెలకొని దుర్భిక్షానికి, వరదలకు దారి తీస్తుందని ఆ నివేదిక హెచ్చరించింది. అడవులు పొడిబారడం వల్లనే కాదు, మానవ చర్యల వల్ల ముఖ్యంగా స్థానికులు కొందరు తమ ప్రయోజనాల కోసం అడవులను తగులబెట్టడం జరుగుతోంది. అడవుల్లో ఎండిన ఆకులపై కాలిన సిగరెట్టు, బీడీల వల్ల కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీసే సంఘటనలు ఎదురవుతుంటాయి. ఈ కార్చిచ్చు ప్రమాదాలన్నీ సహజమైనవి కావని, రైతులు తమ పొలాలను ఖాళీ చేయడానికి పంటలకోతల తరువాత మిగిలిన గడ్డిని, పొట్టను తగుల బెడుతున్నారని ఉపగ్రహాల ద్వారా తెలిసిందని గత యేడాది మార్చిలో అప్పటి ఒడిశా అటవీ, పర్యావరణ శాఖమంత్రి పికె అమిత్ వెల్లడించడం ఈ సందర్భంగా ప్రస్తావించవలసి ఉంది. అలాగే గత యేడాది మార్చిలోనే తమిళనాడులోని కొడైకెనాల్ కొండల సమీపంలో భారీఎత్తున అడవులు దగ్ధమయ్యాయి. గోవా, అసోం, మణిపూర్ అడవుల్లో మంటలు చెలరేగాయి. మణిపూర్ పోలీసులు గతయేడాది మార్చిలో అడవిలో ఎండుగడ్డిని తగులబెట్టిన ముగ్గురు తేనె వేటగాళ్లను అరెస్ట్‌చేశారు. ఈ వేటగాళ్ల దుందుడుకు చర్యవల్ల మణిపూర్‌లోని ఆగ్నేయ భాగం తెంతకాంగ్లా చింగ్టోల్ అడవుల్లో మంటలు చెలరేగాయి. సాధారణంగా మార్చి నుంచి వేసవి



ప్రారంభమై అడవుల్లో కార్చిచ్చు ఏర్పడే పరిస్థితులు కనిపిస్తుంటాయి. గత యేడాది మార్చి 14నాటికే దేశంలో 337 కార్చిచ్చు సంఘటనలు సంభవించాయని ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ ప్రకారం తెలుస్తోంది. అరుణాచల్‌ప్రదేశ్‌లో 38, జార్ఖండ్‌లో 18, మణిపూర్‌లో 16, మేఘాలయలో 15, మిజోరంలో 44, ఒడిశాలో 147 కార్చిచ్చు ప్రమాదాలు జరిగాయి. ఏదేమైనా మనదేశంలో వేసవి కాలంలో అడవుల కార్చిచ్చు సంఘటనలు జరగడం పరిపాటిఅయింది. 2020 నవంబర్ నుంచి 2021 జూన్ వరకు కార్చిచ్చు సీజన్‌లో మోడెరేట్ రీసల్యూషన్ ఇమేజింగ్ స్పెక్ట్రో రేడియోమీటర్ (ఎమ్‌ఒడిఐఎస్) ఉపయోగించి 52,785 కార్చిచ్చు సంఘటనలను గుర్తించగా, ఎస్‌ఎన్‌పిపి-విఐఐఆర్‌ఎస్ (సుయోమీ-నేషనల్ పోలార్ ఆర్బిటింగ్ పార్టనరేషిప్-విజిముల్ ఇన్‌ఫ్రారెడ్ ఇమేజింగ్ రేడియోమీటర్ సుయెట్) ఉపయోగించి 3,45,989 కార్చిచ్చు సంఘటనలను గుర్తించారు. పొడిబారి ఎండి, ఆకురాల్చే అడవుల్లో తీవ్రమైన కార్చిచ్చు సంఘటనలు సంభవిస్తుంటాయి. నిత్యం పచ్చగా ఉండే అడవుల్లో, పర్వత ప్రాంతాల సమశీతోష్ణ అడవుల్లో కార్చిచ్చు ప్రమాదాలు చాలా తక్కువగా ఉంటాయి. దేశంలోని అడవుల్లో 36 శాతం తరచుగా కార్చిచ్చు ప్రమాదాలకు దారితీసేవిగా ఉంటోంది. దాదాపు నాలుగుశాతం అడవులు తీవ్రమైన కార్చిచ్చు జోన్‌గా ఉండగా, ఆరుశాతం అడవులు చాలా భారీకార్చిచ్చు ప్రమాదాల జోన్‌గా ఉంటున్నాయి. ఫారెస్ట్ ఇన్వెంటరీ రికార్డులప్రకారం భారతదేశంలో 54.40శాతంఅడవులు, అప్పుడప్పుడు కార్చిచ్చులకు బలవుతుండగా, 7.49శాతం అడవులు మధ్యస్తంగా తరచుగా అగ్నిప్రమాదాలకు నెలవుగా ఉంటున్నాయి. 2.40 శాతం అడవులు అధికంగా కార్చిచ్చు సంభవించే స్థాయిల్లో ఉన్నాయి. కార్చిచ్చు కారణంగా చెట్టు, జీవ కణజాలం ప్రాణాంతక ఉష్ణోగ్రతకు బలైపోతుంది. చెట్టు బెరడు కిందనున్న ఫ్లోయెం, కాంబియం అనే జీవ కణజాలం నాశనమవుతుంది. 49డిగ్రీల సెంటిగ్రేడ్ (120 డిగ్రీలఫారన్‌హీట్)తో ప్రారంభమై ఒక గంటసేపు ఈ వేడి కొనసాగితే చెట్టు జీవకణజాలం మాడిమసైపోతుంది. చెట్లకలప పదార్థం జ్వలించే ఉష్ణోగ్రత సుమారు 343డిగ్రీల సెంటిగ్రేడ్ (650 డిగ్రీల ఫారన్‌హీట్) వరకు ఉంటుంది. అలాగే జ్వాల నుంచి వెలువడే ఉష్ణోగ్రత 870 నుంచి 980 డిగ్రీల సెంటిగ్రేడ్ (1600 నుంచి 1800డిగ్రీల ఫారన్‌హీట్)వరకు ఉంటుంది. ఉష్ణమండల వర్షారణ్యాల్లో లేదాఆకురాల్చే అడవుల్లోని ఉష్ణోగ్రత జోన్‌ల్లో అరుదుగా కార్చిచ్చులు సంభవిస్తుంటాయి. అయితే ఎక్కువ వర్షపాతం, పటిష్టమైన శీతోష్ణస్థితి కలిగిన అతిశీతల ప్రాంతాల్లో పెరిగే కోనిఫెరస్ అడవుల్లో నిత్యం హరితవనాలతో ఉండేప్రాంతాల్లో అంతగా మంటలు వ్యాపించకపోయినా, వేడి,పొడారే ప్రదేశాల్లో చెట్ల చిటారు కొమ్మలు మంటలకు బలైపోతున్నాయి. గాలి, ఇంధనం ఈ రెండూ పొడిగా ఉంటేనే మంటలు వ్యాపిస్తాయి. యూకలిప్టస్, ఓకు వంటి నిత్యహరిత వృక్షాల పచ్చని ఆకులు మందేతత్వం కలిగిన మైనపు పూతలతో ఉంటాయి. పచ్చదనం ఉన్నప్పటికీ భయం కరంగా జ్వాలలు రేపుతుంటాయి. ఒకసారి మంట పుడితే గంటకు 15కిమీ వేగంతో గాలివాటుబట్టి మంటలు వ్యాపిస్తాయి. వాతావరణం మారేవరకు ఇంధనం అయిపోయే వరకు మంటలు వ్యాపిస్తూనేఉంటాయి. ఈకార్చిచ్చు సంఘటనలను నివారించడంలో శాటిలైట్‌ఆధారిత రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీ, జిఐఎస్ పరికరాలు సమర్థంగా పనిచేస్తున్నాయి. కెనడా ఫారెస్ట్ ఫైర్‌డేంజర్ రేటింగ్ సిస్టమ్ (సిఎఫ్‌ఎఫ్‌డిఆర్‌ఎస్)రూపొందించిన ఫైర్‌వెదర్ ఇండెక్స్ (ఎఫ్‌డబ్ల్యుఐ) ఆధారంగా ఇవి పనిచేస్తున్నాయి. కార్చిచ్చు ప్రమాదాలుఎప్పుడు ఏసమయంలో సంభవిస్తాయో ముందుగా ఈవ్యవస్థలు అంచనా వేయగలుగుతున్నాయి. కార్చిచ్చులను నివారించడానికి మూడు దశలవారీగా సమర్థవంతమైన చర్యలుచేపట్టడం అవసరం. మొదట ఇంటర్నెట్, భౌగోళిక క్షేత్రస్థాయి సాంకేతికతలను అందిపుచ్చుకోవడం తప్పనిసరి. అగ్నిప్రమాదాలకు ముందు ఎక్కడైతే ప్రమాదాలు ఏర్పడే పరిస్థితులు ఉంటాయో అక్కడ సమగ్రమైన సమీక్షచేయాలి. ఈ సమాచారాన్ని కార్చిచ్చు నివారణ ప్రణాళికల్లో ఉపయోగించుకోవాలి. అగ్నిప్రమాద ఆధారిత హాట్‌స్పాట్ డేటాతోపాటు ఇతర ప్రాంతాలను పరిగణనలోకి తీసుకోవాలి. అడవుల్లో అభివృద్ధి పేరిట మౌలిక సదుపాయాలు కల్పించడం, అడవుల ఆధారంగా నెలకొన్న ఆర్థిక, సామాజిక అంశాలను సమగ్రంగా అధ్యయనం చేయడం అవసరం. రెండో అంశం అడవుల్లో మంటలను నివారించడానికి అటవీ శాఖ సిబ్బంది మాత్రమే సరిపోదు. అడవులకు ఆనుకునిఉన్న స్థానికప్రజల సహాయం ఎంతోముఖ్యం. తమ జీవనాధారం కోసం అడవులపై ఆధారపడే సమాజాలను అలాగే తరచుగా కార్చిచ్చులకు బలైనష్టపోతున్న బాధితులను కూడా ఈ ప్రమాదాల నివారణలో బాధ్యతలు అప్పగించడం సమంజసమవుతుంది. దేశంలో చాలా చోట్ల స్థానిక ప్రజా సమాజాల సహకారంతోనే కార్చిచ్చు ప్రమాదాలు నివారించగలుగుతున్నారు. ●

# జల వివాదాలకు ముగింపులేదా?

డాక్టర్ కోలాహలంరామ్ కిశోర్

తెలంగాణకు కృష్ణాజల్లాల్లో న్యాయమైన వాటాను సాధించే అంశంపై రేవంత్ రెడ్డి నూతన ప్రభుత్వం వెంటనే శ్రద్ధ చూపించాలి. తెలంగాణలో గత ప్రభుత్వంలో లోపాలు వెతకడానికి, చర్చించడానికి చాలా సమయంఉంది. ముందుగా తక్షణావసరాలపై నూతన ప్రభుత్వం చొరవచూపాలి. శ్వేతపత్రాలను విడుదల చేస్తూ ప్రాజెక్టుల చుట్టూ విమర్శలు, ప్రతి విమర్శలతో కాలక్షేపం చేయడంసరికాదు. కీలకమైన ట్రిబ్యు నల్‌కు సంబంధించిన అంశాలపై దృష్టిని సారించాల్సిన అవసరం ఉంది. వచ్చేనెల నుండే వాదనలు ప్రారంభం కావాల్సి ఉండగా అందుకు సంబంధించిన స్టేట్మెంట్ ఆఫ్ కేసుని ఇంతవరకు మన ప్రభుత్వం తరపున దాఖలు చేయలేదు. నూతన ప్రభుత్వం నుండి ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరపకపోవడంతో ఇంటర్ స్టేట్ విభాగం అధికారులు ఏం చేయాలో తెలియని సందిగ్ధ స్థితిలోఉన్నారు. కరవు వర్షపాతం లాంటి పరిస్థితులతోపాటు సాగుకు యోగ్యమైన భూములు క్యాచ్మెంట్ ఏరియా విస్తీర్ణం తదితర అంశాల వారీగా ట్రిబ్యునళ్లు నదీ జలాల్లో వాటాలను కేటాయిస్తాయి. అందుకు విరుద్ధంగా కేవలం అప్పటికే వినియోగంలో ఉన్నకృష్ణా జలాలను మాత్రమే ఎపి పునర్విభజన చట్టం2014లోని సెక్షన్ 89ప్రకారంప్రాజెక్టులవారీగా ఎపి, తెలంగాణకు జలాలను కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం గతంలో బ్రిజేష్ కుమార్‌కు మార్గదర్శకాలను జారీ చేసింది. కానీ ఆ మార్గదర్శకాలతో తెలంగాణకు ఒరిగింది ఏమీ లేదు. అంతరాష్ట్ర జలవివాదాలు చట్టం 1956లోని సెక్షన్ మూడు ప్రకారం ట్రిబ్యునల్ విచారణ చేసే అధికారం కల్పించాలని సుదీర్ఘ పోరాటం చేసింది. దీంతో దిగివచ్చిన కేంద్రం సెక్షన్ మూడు ప్రకారం కృష్ణాజలాలను పంపిణీ చేయాలని కృష్ణాజల వివాద ట్రిబ్యునల్-2కు గత యేడాది అక్టోబర్ నెలలో నూతన మార్గదర్శకాలను జారీ చేసింది. ఉమ్మడి



ఎపికి కేటాయించిన జలాలను ఇరురాష్ట్రాల మధ్య పునఃపంపిణీ చేయాలని, గోదావరి డైవర్షన్ ద్వారా వచ్చే 45 టిఎంసిల నీటి విషయాన్నికూడా తేల్చాలని ట్రిబ్యునల్ సిఫారసుచేసింది. దీనితో నూతన మార్గదర్శకాల ప్రకారం విచారణ చేపట్టేందుకు బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్-2సిద్ధమైంది. తెలంగాణకుఅత్యంత కీలకమైన కృష్ణాజలాల్లో న్యాయమైన వాటా సాధన కోసం ట్రిబ్యునల్ ఎదుట వాదనలను వినిపించాలి అంటే మన రాష్ట్ర ప్రభుత్వం అంతర్ రాష్ట్ర అంశాల్లో అనుభవజ్ఞులైన సమర్థులైన అధికారులు, సహాయకులను ఇంటర్ స్టేట్ విభాగంలో నియమించాలి. వారికి ఈ ఎస్సీ జనరల్ ఎప్పటికప్పుడు దిశానిర్దేశనం చేస్తూ ఉండాలి. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా పోయింది. శ్వేత పత్రం తయారీ, మేడిగడ్డ పర్యటనపై దృష్టి సారించి సమావేశాన్ని నిర్వహించి, వారికి దిశనిర్దేశం చేసినందుకు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవటం అవగాహన లోపమా? నిర్లక్ష్యమా అర్థంకావటంలేదు. మరోకవైపు ఇంటర్ స్టేట్‌విభాగం చీఫ్ ఇంజనీర్ మోహన్‌కుమార్ ఇటీవలే నెలరోజులు సెలవుపై వెళ్లడంతో ప్రభుత్వ బాధ్యతలను ఈఎంసి జనరల్ వద్దవిధులు నిర్వహిస్తున్న చీఫ్ ఇంజనీర్‌కు అప్పగించింది. తెలంగాణ తరపున ట్రిబ్యునల్ ఎదుటబలమైన వాదనలు వినిపించేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం సీనియర్ న్యాయవాదులను నియమించింది. కాని ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తమను కొనసాగిస్తుందా?లేదా?అనే సందిగ్ధంలో న్యాయవాదులు పడిపోయారు. ఆ న్యాయవాదులు విచారణకు సంబంధించిన అంశాలను పొందుపరచడానికి సందేహాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. నూతన ప్రభుత్వాన్ని నుంచి స్పష్టమైన హామీ ఇస్తేతప్ప ట్రిబ్యునల్‌కుసంబంధించిన అంశాలను ముట్టుకోకూడదనే భావనలో వారుఉన్నట్టు తెలుస్తుంది. అయినప్పటికీ అంతరాష్ట్ర జలవిభాగం అధికారులతోకానీ, న్యాయవాదులతోకానీ, రాష్ట్రప్రభుత్వం ఇప్పటివరకు సమావేశాన్ని నిర్వహించలేదు. దీంతో ఏంచేయాలో తెలీక అంతరాష్ట్ర జల విభాగం అధికారులు దిక్కుతోచనిస్థితిలో ఉన్నారు. కొత్త ప్రభుత్వం ఎంతత్వరగా నిర్ణయాలను తీసుకుంటే అంత మంచిది. ●

# నాయకుల మాట తీరులో మార్పు రావాలి



డాక్టర్ సంగని మల్లేశ్వర్

భారత రాజకీయాలు నిరాశావాదంలో కూరుకుపోయాయి. ఆశావాదం మచ్చుకు కూడా కనిపించడం లేదు. నిరాశావాదం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేవ్యవస్థల మూలుగలను పీల్చేస్తుంది. మేలైన ప్రజాస్వామ్యం దాపరికంలేని తత్వం, ప్రజాస్వామ్య ఆవరణలో నిజాయితీగా చర్చించడం ఇలాంటి రాజకీయాలకు వెన్నెముక. ఈ సందర్భంలో రాజకీయ పార్టీలు నిర్దేశిత ప్రమాణాలను పాటించాలి. ఉత్తమ రాజకీయాలకు కట్టుబడి ఉండవలసిన రాజకీయ పార్టీలు దిగజారుడు ధోరణి ప్రదర్శిస్తున్నాయి. వ్యక్తిగతంగా నాయకులు, రాజకీయ పార్టీలు దాపరికం లేకుండా మర్యాదకరంగా వ్యవహరించాలని సమాజం కోరుకుంటుంది. తద్వారా రాజకీయ నాయకులు, పార్టీలు తమను, తాము కాపాడుకోవడంతో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం సాధ్యం అవుతుందని భావిస్తారు. బిఆర్ఎస్‌పై కాంగ్రెస్, కాంగ్రెస్‌పై బిజెపి, బిజెపిపై కాంగ్రెస్, కాంగ్రెస్ బిఆర్ఎస్ మాట్లాడుతుంటే అమ్మో బయట నిలబడి ఈ కారుకూతలు వింటుంటేనే కంగారుపుడుతోంది. ప్రజాస్వామ్య వ్యవస్థ మెరుగైంది అనడం అది అందరి ఆశయం అయినందువల్ల కాదు. అది ఉత్తమ రాజకీయ ఆచరణ మీద ఆధారపడింది. ప్రభుత్వం ఏర్పాటు చేసి 80 రోజులన్న సంగతి మర్చిపోయి పరుష పదజాలంతో ఇరుకున పెట్టే ప్రయత్నం చేయడాన్ని ప్రజలు అసహించుకుంటున్నారు. పైగా ముఖ్యమంత్రిని చిన్న, పెద్ద తేడా లేకుండా చౌకబారుగా మాట్లాడడం, ఒర్వలేమి పిశాచి దేశం మూల్గులను పీల్చేసెనోయ్ అని మహాకవి గురజాడ అన్నారు. దశాబ్దంగా అధికారం చెలాయించిన పార్టీకి ఆరు గ్యారెంటీల పేరుతో జనహిత కార్యక్రమాలు విపక్షాలకు కాకా పుట్టిస్తున్నాయనే విమర్శ ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత శ్వేతపత్రం పేరుతో, స్వేద పత్రం పేరుతో ఒంటి కాలిపై లేస్తూ దిగజారిపోయి మాట్లాడుతున్నారు. అసెంబ్లీలో ఒకరిమీద ఒకరు వ్యంగ అస్త్రాలు విసురుకుంటున్నారు. స్వార్థంతో వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారు. గతప్రభుత్వం తొమ్మి



దేళ్లలో మమ్ములను కఠిన హీనంగా చూశారని, మాట్లాడనిచ్చే వారు కాదని చెప్పుకుంటూనే అదే పంథాలో మేమేం తక్కువేమీ కాదన్నట్టుగా కాలుదువ్వుతున్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో ప్రతిపక్షం ప్రజల పక్షాన లేవనెత్తడం సహజం. అయితే సభలో ప్రతిపక్షం వ్యవహరిస్తున్నతీరు ప్రతీకార్చేతో వ్యవహరిస్తున్న మాదిరిగా బయటి ప్రపంచానికి కన్పించింది. ప్రతిపక్ష పార్టీకి అడిగే హక్కు ఉన్నప్పటికీ, అసెంబ్లీ వేదికగా సభ నడిచిన రోజుల్లో చెప్పుల ఉచ్చారణ, మాట్లాడే భాషపై ప్రజలు ఈసడించుకుంటున్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి గత ముఖ్యమంత్రిని అవహేళన చేశాడని అన్నారు. అన్యభాషలు హక్కుగా మాట్లాడిన అధికార, విపక్ష నేతలకు తెలంగాణలోని చైతన్యవంతమైన ప్రజలు ప్రజాకోర్టులో బాసింగాలు కట్టడం ఖాయం. అధికారం ఉంది కదా అని విర్రవీగితే తెలంగాణ సమాజం పాతాళంలోకి తొక్కుతుంది. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న వక్రభాషలు, మాతృభాషకు గ్రహణమై పట్టిపీడిస్తున్న అజ్ఞాన గ్రహణ చీకట్లను తొలగించాల్సిన అవసరం ఉంది. మాతృభాష, సాహసం వదిలి, బూతు సాహిత్యానికి పట్టం కడుతున్నారు. నిత్యం మనం నాలుక మీద ఉండే వేమన పద్యాలకు బదులు బూతు పద్యాలు చదువుతున్నారు. వెక్కిరింతలతో ఒకరిపై మరొకరు నోరుపారేసుకోవడం చూసి జనాలు ముక్కన వేలేసుకుంటున్నా నేతల తీరులో పెద్దగా మార్పు కన్పించడం లేదు. మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి తిట్టుకోవడం చూస్తే ప్రజాస్వామ్యం సిగ్గుపడుతుంది. ఏ భాష ఏది ఏమి వేషమురా, ఈ భాష ఈ వేశమెవరి మెప్పుకోసమురా అన్న 'కాళోజి' మాటలను గుర్తు చేసుకోవాల్సి వస్తుంది. అయితే నేతలు బూతుపురాణంలో పిహెచ్‌డి చేశారనే చర్చ మొదలైంది. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్యన చౌకబారు విమర్శలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. పదవులకు గౌరవం ఇవ్వకుండా అహంకారం నెత్తికెక్కి ఎదురు దాడి చేస్తే ప్రజలు క్షమించరు. రాజకీయాలలో భాష సభ్యతతో ఉండాలనేది మర్చిపోయి, సహనానికి కూడా హద్దులుంటుందనేది గ్రహించక, ఇంగితజ్ఞానం లోపించి సంబోధించడం ప్రజలు జీర్ణించుకోవడం లేదు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఇప్పుడు బాధ్యతగల సిఎం కనుక తొక్కుడుబండకు ఉన్నంత ఓపిక తెచ్చుకుంటే కానీ ప్రజల మన్ననలు పొందలేరు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పార్టీల గెలుపు కోసం ఇంకా వికృతభాష వినాల్సి వస్తుందో, ఎన్ని సినిమాలు చూడాల్సి వస్తుందోనని ఆందోళన చెందుతున్నారంటే అతిశయోక్తికాదు. ●

# సొంతపార్టీలకు షాకిచ్చిన ఎమ్మెల్యేలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** రాజ్యసభలో ఖాళీకానున్న 56 స్థానాలకు నోటిఫికేషన్ విడుదల కాగా అందులో 41 స్థానాలు ఇప్పటికే ఏకగ్రీవం అయ్యాయి. ఈ నేపథ్యంలోనే మిగిలిన 15 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఈ 15 స్థానాలకు కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్‌లలో ఎన్నికలు నిర్వహించారు. ఈ క్రమం లోనే రాజ్యసభ ఎన్నికల పోలింగ్‌లో క్రాస్ ఓటింగ్ జరిగినట్లు వార్తలు వెలువడుతున్నాయి. ఈ సందర్భంగానే పలు పార్టీలకు క్రాస్ ఓటింగ్ ప్రభావం చూపిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇందులో భాగంగానే హిమాచల్ ప్రదేశ్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇచ్చినట్లు సమాచారం. ఉత్తరప్రదేశ్‌లో బిజెపికి అనుకూలంగా ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఓటు వేయగా కర్ణాటకలో మాత్రం బిజెపికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఉత్తరప్రదేశ్‌లో 10 రాజ్యసభ స్థానాలకు ఓటింగ్ జరిగింది. ఈ పది స్థానాలకు బిజెపి 8 మంది అభ్యర్థులను పోటీలో నిలిపింది. సమాజ్‌వాది పార్టీ ముగ్గురిని బరిలో ఉంచింది. అయితే యూపిలో ఏడుగురు సమాజ్‌వాది పార్టీ ఎమ్మెల్యేలు బిజెపికి అను కూలంగానే క్రాస్ ఓటింగ్ చేసినట్లు తెలుస్తోంది. ఇక హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ అక్కడ బిజెపికి అనుకూలంగా క్రాస్ ఓటింగ్ జరగడం పెను సంచలనంగా మారింది. హిమాచల్‌ప్రదేశ్‌లో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలతో పాటు మరో ముగ్గురు ఇండిపెండెంట్లుకూడా బిజెపికి మద్ద తుగా ఓటు వేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీ తరఫున రాజ్యసభ అభ్యర్థిగా పోటీలోఉన్న అభిషేక్ సింఘ్వీకి నిరాశ తప్పలేదు. ఇక కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఓటు వేయడం సంచలనంగా మారింది. రాజ్య సభ ఎన్నికల్లో బిజెపి, జెడిఎస్ కూటమికి గట్టి షాక్ తగిలింది. బిజెపికి చెందిన ఎమ్మెల్యే ఎస్‌టి సోమశేఖర్ కాంగ్రెస్ అభ్యర్థి అజయ్‌మాకెన్‌కు ఓటేసినట్లు తెలుస్తోంది. మరో ఎమ్మెల్యే శివరాం హెబ్బర్ ఓటింగ్‌కు దూరంగా ఉండిపోవడం కూడా బిజెపికి ఎదురుదెబ్బగా మారింది. దీంతో కాంగ్రెస్ 3 స్థానాల్లో విజయం ఖాయం కాగా బిజెపికి ఒకచోట గెలిచే అవకాశం ఉంది. కర్ణాటక బిజెపిపై గత కొన్ని రోజులుగా అసంతృప్తితో ఉన్న ఈ ఇద్దరు రెబల్ ఎమ్మెల్యేలు ఎస్‌టి సోమశేఖర్, శివరాం హెబ్బర్ గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీతో సన్నిహితంగా ఉన్నట్లు తెలుస్తోంది. రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ నేపథ్యంలో ఎస్‌టి సోమశేఖర్‌పై చట్టప్రకారం చర్యలు తీసుకునే అంశంపై స్పీకర్‌తో మాట్లాడ తామని విపక్షనేత, కర్ణాటక మాజీ ఉపముఖ్య మంత్రి ఆర్ అశోకా తెలిపారు. ఓటింగ్ అనం తరం విలేకరులతో మాట్లాడిన ఎస్‌టి సోమశేఖర్ ఈ రాజ్యసభ ఎన్నికల్లో తన మనస్సాక్షికి అనుగుణంగానే ఓటు వేశానని చెప్పడం మరిన్ని ఊహాగానాలకు దారి తీస్తోంది.



## రష్యాకు ఉత్తర కొరియా ఆయుధాలు!

**సియోల్,ఫిబ్రవరి 28:** ఉత్తర కొరియా నుంచి భారీగా మందుగుండు,ఆయుధాలు రష్యాకు చేరుకొన్నట్లు సమాచారం. ఈ విషయాన్ని దక్షిణ కొరియా కూడా ధ్రువీకరిస్తోంది. ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యాకు అండగా ఉత్తరకొరియా అధినేత కిమ్ నిలబడ్డారు. తాజాగా ఈవిషయం మరోసారి రుజువైంది. గతే డాది జులై మొదలు కొని ప్యాంగ్యాంగ్ నుంచి దాదాపు 6,700 షిప్పింగ్ కంటైనర్లలో ఆయుధాలు, మందు గుండు సామాగ్రిని మాస్కోకు తరలించినట్లు తెలుస్తోంది.ఈ విషయాన్ని దక్షిణ కొరియా చెబుతుంది.ఆ దేశ మంత్రి షిన్ ఒన్ సిక్ ఇటీవల మీడియాతో మాట్లాడుతూ ఈ కంటైనర్లలో 30 లక్షలు 152 ఎంఎం శతిఘ్ని గుండ్లను 5,00, 000 వరకు 122 ఎంఎం రౌండ్స్ గానీ తర లించి ఉండొచ్చుని పేర్కొన్నారు.ముడి పదార్థాలు, విద్యుత్తు కొరత కారణంగా ఉత్తర కొరియాలో ఆయుధ కర్మాగారాలు సామర్థ్యంలో 30 శాతం మేరకు పనిచేస్తున్నాయి. కానీ, రష్యాకు తరలించే గుండ్లను మాత్రం ఏకంగా ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. రానున్న కాలంలో ఉత్తర కొరియా మరో ఉపగ్రహాన్ని క్షక్ష్యలోకి చేర్చనున్నట్లు తెలుస్తోంది. దీనికి రష్యా పూర్తి స్థాయి సహకరిస్తోందని ఆరోపించారు. వైమానిక ఇతర పరికరాలు సాంకేతికతను కిమ్ సర్కారు అడుగుతోంది. మరోవైపు అమెరికా విదేశాంగ శాఖ లెక్కలు మాత్రం ఇంత కంటే అధికంగా ఉన్నాయి. గత సెప్టెంబర్ మొదలు కొని ఉత్తర కొరియా నుంచి దాదాపు 10 వేల కంటైనర్లలో ఆయుధాలు రష్యాకు సరఫరా అయినట్లు అవి చెబుతున్నాయి. దీనికి ప్రతిగా ప్యాంగ్యాంగ్‌కు 9,000 కంటైనర్లలో ఆహార పదార్థాలను మాస్కో సరఫరా చేసినట్లు తెలుస్తోంది. వీటితో ఆ దేశంలో ధరలను అదుపు చేసినట్లు సమా చారం. ఇటీవలే కిమ్–పుతిన్ స్నేహం మరోసారి ప్రపంచానికి తెలిసింది. వ్యక్తిగతంగా ఉత్తర కొరియా అధినేత వాహనాలంటే చాలా ఇష్టం. ఆయన వద్ద అత్యంత విలాసవంతమైన కార్లు చాలా ఉన్నాయి. సెప్టెంబర్‌లో రష్యా పర్యటనక వెళ్లిప్పుడు పుతిన్ కారు ఆరస్ సెనేట్ లిమోసి న్‌ను కిమ్ ఆసక్తిగా పరిశీలించారు. దీన్ని గమ నించి పుతిన్ ఆయన్ని కారులో ఎక్కించుకొని స్వయంగా డ్రైవ్ చేసినట్లు కథనాలు వెలువ డ్డాయి. ఆ తర్వాత అదేకారును ఆయన బహు మతిగా పంపారు. కిమ్ దగ్గర మెర్సిడెస్, రోల్స్ రాయిస్‌వంటి పలులగ్జరీకార్లు ఉన్నట్లు సమా చారం. వాస్తవానికి వీటిని ఉత్తర కొరియాకు ఎగుమతి చేయడంపై ఐరాసనిషేధం విధించింది. తాజాగా పుతిన్ కారు పంపడం సైతం ఆంక్షల ఉల్లంఘన కిందికే వస్తుందని అంటున్నారు.



## అక్రమ మైనింగ్ కేసులో అఖిలేష్ యాదవ్‌కు సిబిఐ సమన్లు

**లక్నో, ఫిబ్రవరి 28:** ఉత్తరప్రదేశ్ మాజీ సిఎం, సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్‌కు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ బుధవారం సమన్లు జారీ చేసింది. అక్రమ మైనింగ్ కేసుకు సంబంధించిన విచారణ కోసం ఫిబ్రవరి 29న కార్యాలయంలో హాజరు కావాలని ఆదేశించింది. అఖిలేష్ యాదవ్‌ను ఈ కేసులో సాక్షిగా సిబిఐ గురువారం ప్రశ్నించనున్నది. కాగా, ఉత్తర ప్రదేశ్‌లోని ఏడు జిల్లాలైన షామ్లీ, కౌశాంబి, ఫతేపూర్, డియోరియా, సహరాన్ పూర్, హమీర్‌పూర్, సిద్ధార్థనగర్‌లో అక్రమ మైనింగ్ కేసులు నమోదయ్యాయి. 2012,2016 మధ్య ప్రభుత్వ అధికారులు నియమాలు, నిబంధన లను ఉల్లఘించి మైనింగ్ సైట్‌లను కొందరికి అక్రమంగా కేటాయించినట్లు సిబిఐ ఆరోపిం చింది. ఎన్‌జిటి ఆదేశాలను ఉల్లంఘించి మైనింగ్ హక్కులు ఇచ్చినట్లు అభియోగాలు మోపింది. 2012,2013 జూన్ మధ్య మైనింగ్ శాఖ నిర్వహించిన అఖిలేష్ యాదవ్‌ను సాక్షిగా విచారణకు రావాలంటూ సిబిఐ సమన్లు జారీచేసింది.

## గగన్‌యాన్ వ్యోమిగామి నాభర్తే

### వెల్లడించిన ప్రముఖ నటి



**తిరువనంతపురం, ఫిబ్రవరి 28:** గగన్‌యాన్ యాత్రకోసం ఎంపికైన వ్యోమగామి ప్రశాంత్ నాయర్ తన భర్తేనని ప్రముఖనటి లీనా వెల్లడిం చారు. ఈ మేరకు ఆమె ఇన్‌స్టాలో పోస్టు పెట్టారు. భారత్ ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన తొలి మానవసహిత అంతరిక్ష యాత్ర 'గగన్ యాన్'కోసం ఎంపికైన నలుగురు వ్యోమ గాముల పేర్లను నిన్న ప్రధాన నరేంద్ర మోదీ ప్రకటించారు.ఇందులో ఒకరైన గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్ తాను ఇటీవల వివాహం చేసుకున్నట్లు ప్రముఖ మలయాళ నటి లీనా వెల్లడించారు. గగన్‌యాన్ బృందాన్ని ప్రధాని ప్రకటించిన కొద్ది గంటల తర్వాత లీనా ఈ విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచు కున్నారు. 'ఫిబ్రవరి 27న మన ప్రధాని మోడీ తొలి 'అస్ట్రోనాట్ వింగ్స్'ను ఎయిర్‌ఫోర్స్ ఫైటర్ పైలట్, గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్‌కు అమర్చారు. ఇది మనదేశానికి, కేరళ రాష్ట్రానికి, వ్యక్తిగతంగా నాకు ఎంతో గర్వించ దగ్గ విషయం.

వృత్తిపరంగా కొన్ని కారణాల వల్ల ఓ విషయాన్ని ఇప్పటి వరకు రహస్యంగా ఉంచాల్సి వచ్చింది. దాన్ని చెప్పేందుకు ఇంత కంటే గొప్ప సమయం ఉండదు.ఈ ఏడాది జనవరి 17న నేను ప్రశాంత్‌ను వివాహం చేసుకున్నా. మాది పెద్దలు కుదిర్చిన వివాహం. సంప్రదాయ పద్ధతిలో కొద్ది మంది అతిథుల సమక్షంలో జరిగింది' అని లీనా రాసుకొచ్చారు. తమ పెళ్లి ఫొటోతోపాటు, ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌తో కలిసి దిగిన చిత్రాలతో ఉన్న వీడియోను ఆమెపంచుకున్నారు. అయితే, ఈమె ప్రకటనపై ప్రశాంత్ కుటుంబ సభ్యుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. 1976లో కేరళలో జన్మించిన ప్రశాంత్ .. ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో అన్ని విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ చాటి 'స్వోర్డ్ ఆఫ్ ఆనర్' దక్కించుకున్నారు.1998 డిసెం బరులో వాయుసేనలో ఫైటర్ పైలట్‌గా చేరారు. 3వేల గంటల ఫ్లయిర్ అనుభవాన్ని సాధించారు. 'కేటగిరి– ఏ' ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్ హోదా పొందారు. అమెరికాలోని యూఎస్ స్టాఫ్ కాలేజీలో శిక్షణ తీసుకున్నారు. ఇప్పుడు ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్‌కు ఎంపికయ్యారు. ఇక, మలయాళ చిత్రసీమలో నటి, రచయిత, స్క్రిప్‌రైటర్‌గా లీనా గుర్తింపు తెచ్చుకున్నారు. మలయాళంతో పాటు హిందీ, తమిళ, తెలుగు భాషల్లో దాదాపు 175 చిత్రాల్లో అలరించారు. ఇటీవల విడుదలైన తెలుగు వెబ్‌సిరీస్ 'సైతాన్' లో ఈమె నటించారు. కాగా .. లీనాకు ఇది రెండో వివాహం. అంతకు ముందు అభిలాష్ కుమార్ అనే వ్యక్తిని పెళ్లిచేసుకోగా.. 2013లో విడాకులు తీసుకున్నారు.

## రాజీవ్ గాంధీ హత్యకేసు దోషి మృతి



**చెన్నై, ఫిబ్రవరి 28:** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్యకేసులో జీవిత ఖైదు అనుభవించి విడుదలైన దోషి శాంతన్ గుండెపోటులో మృతి చెందాడు. మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ హత్యకేసులో జీవిత ఖైదును అనుభవించిన దోషుల్లో ఒకడైన శాంతన్ (55) మృతి చెందాడు. అనారోగ్యంతో తమిళనాడులోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతడు బధవారం తెల్లవారు జామున గుండె పోటుతో ప్రాణాలు కోల్పోయాడు. శాంతన్ అలి యాస్ సుతేంద్రరాజా శ్రీలంకకు చెందిన వ్యక్తి. తిరుచిరాపల్లిలోని ప్రత్యేక శిబిరంలో ఉంటున్న అతడు లివర్ ఫెయిల్యూర్ కారణంగా రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరాడు. చికిత్స పొందుతూ గుండెపోటుతో అస్వస్థతకు గుర య్యాడు. శాంతన్‌ను కాపాడేందుకు వైద్యులు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. బుధ వారం అతను మృతి చెందినట్లు ప్రకటించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని శ్రీలంకకు తరలించేందుకు చట్టపరమైన ఏర్పాటు కొనసాగుతున్నట్లు తెలిపారు.1991 మే 21న తమిళనాడులో శ్రీ పెరుంబుదూరులో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న రాజీవ్ గాంధీపై థాను అనే ఎల్‌టిటిఇ ఉగ్రవాది ఆత్మాహుతి దాడికి పాల్పడింది. ఆ దుర్ఘటనలో రాజీవ్ గాంధీతోపాటు 14 మంది మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఏడుగురిని దోష లుగా తేలుస్తూ కోర్టు మరణశిక్ష విధించింది. దోషుల్లో శాంతన్ కూడా ఒకడు. 2001లో పేరరివాళన్‌తోపాటు శాంతన్, మురగన్ మరణశిక్ష జీవిత ఖైదు తగ్గించింది. 2022లో శాంతన్‌ను సుప్రీం కోర్టు విడుదల చేసింది.

## మురికివాడను సందర్శించిన బిల్‌గేట్స్

### నివాసితులతో సంభాషణ

**భువనేశ్వర్, ఫిబ్రవరి 28:** అమెరికా కుబేరుడు, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ ఒడిశాలో పర్యటించారు. బుధవారం ఉదయం భువనేశ్వర్‌లో ఒక మురికివాడను ఆయన సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో కలిసి మా మంగళ బస్తీలోని బిజూ ఆదర్శ్ కాలనీకి బిల్ గేట్స్ వెళ్లారు. మురికివాడ నివాసితుల యోగ క్షేమాలను అడిగి తెలుసుకు న్నారు. అక్కడ పనిచేసే మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో ఆయన మాట్లాడారు. కాగా, మురికివాడల నివాసితులకు భూమి హక్కులు కల్పించడంతోపాటు నీటి కనెక్షన్లు, మరుగుదొడ్లు, కరెంటు సదుపాయం వంటి వసతులు సమకూర్చడానికి బిల్‌గేట్స్‌కు చూపించినట్లు ఆ రాష్ట్ర డెవలప్‌మెంట్ కమిషనర్ అనుగార్గ్ తెలిపారు. స్లమ్ ఏరియాను మోడల్ కాలనీగా అభివృద్ధి చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం లోని వివిధ విభాగాలు బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేస్తున్నాయని అన్నారు. సిఎం నవీన్ పట్నాయక్‌తో బిల్‌గేట్స్ సమావేశమవుతారని అధికారులు వెల్లడించారు.

## కర్ణాటక అసెంబ్లీలో పాకిస్థాన్ జిందాబాద్ నినాదాలు

### బాధ్యులను విడిచిపెట్టేది లేదన్న సిఎం



**బెంగళూరు, ఫిబ్రవరి 28:** రాజ్యసభ ఎన్నికల ఫలితాల సందర్భంగా కర్ణాటక శాసనసభలో జరిగిన సంఘటన ప్రస్తుతం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చ నీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థి గెలుపొందడంతో ఆయన మద్దతుదారులు అసెంబ్లీలోనే సంబరాలు చేసుకున్నారు. ఈ క్రమంలోనే పాకిస్థాన్‌కు అనుకూలంగా నినాదాలు చేశా రనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారం పెను దుమారం రేపింది. ఈ నినాదాలపై ప్రతిపక్ష బిజెపి తీవ్ర విమర్శలు వ్యక్తం చేసింది. దీంతో కర్ణాటక అసెంబ్లీలో చోటు చేసుకున్న ఘటనపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై విచారణకు ఆదేశించారు. దోషులుగా తేలిన వారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. కర్ణాటకలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో 4 స్థానాలకుగాను మూడింటిని కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. ఇక మరొక స్థానంలో బిజెపి విజయం సాధించింది. అయితే గెలిచిన ముగ్గురు కాంగ్రెస్ నేతల్లో ఒకరైన నసీర్ హుస్సేన్ గెలుపు తర్వాత ఆయన మద్దతుదారులు కర్ణాటక అసెంబ్లీలో సంబరాలు చేసుకున్నారు. ఈ క్రమంలోనే నసీర్ హుస్సేన్ మద్దతుదారులు 'పాకిస్తాన్ జిందాబాద్' అంటూ పాక్ అనుకూల నినాదాలు చేశారని బిజెపి నేతలు ఆరోపించారు. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం బిజెపి చేస్తున్న ఆరోపణల్ని ఖండించింది. దీంతో రెండు పార్టీల మధ్య మరో కొత్త వివాదం వచ్చి పడింది. ఇక కర్ణాటక అసెంబ్లీలో నసీర్ హుస్సేన్ సన్నిహితులు, మద్దతుదారులు పాక్ అనుకూల నినాదాలు చేశారని బిజెపి నేతలు చేస్తున్న ఆరోపణలపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. ఈ నినాదాలు నిజమని ప్రతిపక్ష బిజెపి నిరూపిస్తే అలాంటి నినాదాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఈ ఆరోపణలపై ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ విచారణకు సిఎం ఆదేశించారు. కర్ణాటక అసెంబ్లీలోని వాయిస్ నివేదికను ఎఫ్‌ఎస్‌ఎల్‌కి పంపామని, దాని నివేదిక అందిన తర్వాత నిజానిజాలు తెలుస్తాయని సిఎం అన్నారు. ఈ వ్యవహారంలో ఎవరైనా దోషులుగా తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. కేవలం బిజెపి నేతలతోపాటు మీడియా కూడా అవే ఆరోపణలు చేసిందని, నిందితులు ఎవరైనా అలాంటి వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని సిద్ధరామయ్య పేర్కొన్నారు. మరోవైపు ఇదే వ్యవహారంపై నాసిర్ హుస్సేన్ కూడా స్పందించారు. పాక్ అనుకూల నినాదాలు చేసిన వ్యక్తి ఎవరో తనకు తెలియదని, శత్రుదేశానికి అను కూలంగా నినాదాలు చేయడం సరికాదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆ నినాదాలను ఖండించిన నాసిర్ హుస్సేన్ అధికారులు దర్యాప్తుచేసి నిందితు లను గుర్తించాలని కోరారు. కర్ణాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్ మాట్లా డుతూ ఇది అంతా బిజెపి కుట్ర అని కొట్టిపారేశారు. ఇలా అసత్యాలు ప్రచారం చేసే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ ఆరోపణలతో కర్ణాటక అసెంబ్లీలో బుధవారం గందరగోళం నెలకొంది.

## మణిపూర్‌లో అదనపు ఎస్పీ కిడ్నాప్

### ఆయుధాలు వదిలి పోలీసుల నిరసన

**ఇంఫాల్,ఫిబ్రవరి 28:** మణిపూర్‌లో అదనపు ఎస్పీ అపహరణకు గురికావడంపై ఆ రాష్ట్ర పోలీసు కమాండోలు నిరసన తెలిపారు. బుధ వారం కొద్దిసేపు ఆయుధాలను విడిచిపెట్టి విధులకు హాజరయ్యారు. నిన్న పశ్చిమ ఇంఫాల్ లోని అదనపు ఎస్పీ అమిత్ సింగ్‌తోపాటు మరొకరిని అపరించుకుపోయారు.ఈ ఘటనలో ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం చోటు చేసు కుంది. ఏఎస్పీ అపహరణకు గురయ్యారనే సమాచారంతో అప్రమత్తమైన భద్రతా బలగా లను చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టి గంటల వ్యవధిలోనే ఆయన్ను విడిచినట్లు మణిపూర్ పోలీసులు ఓ ప్రకటనలో పేర్కొ న్నారు. దీనికినిరసనగా బుధవారం కమాండోలు ఆయుధాలను విడిచిపెట్టి నిరసన తెలిపారు. అంతకు ముందు వాహనం దొంగిలించారనే ఆరో పణలతో ఆరంబై టెంగోల్ గ్రూప్‌నకు చెందిన ఆరుగురు వ్యక్తులను ఏఎస్పీ అదుపులోకి తీసుకున్నారు. దీనిపై ఆగ్రహించిన వర్గం వారిని విడిచిపెట్టాలని డిమాండ్ చేస్తూ దాడికి పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో పరిస్థితులు అదుపులో ఉన్నట్లు తెలిపారు. మరోవైపు ఎసీన స్థాయి అధికారి అపహరణకు గురికావడంపై రాష్ట్ర హోంశాఖ అప్రమత్తమైంది.

గత వారం రాష్ట్రంలో కుకీలు–మైతేయ్‌ల మధ్య వైరానికి కారణమైన పేరాను తొలగిస్తున్నట్లు మణిపూర్ హైకోర్టు ప్రకటించింది.మైతేయ్‌లకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న అంశాన్ని పరిశీలించాలని గతేడాది మార్చి 27న కేంద్ర గిరిజనశాఖకు హైకోర్టు ప్రతిపాదన చేసింది. అయితే,వారికి రిజర్వేషన్లు ఇవ్వొద్దని, నాగా, కుకీ–జోమీ తెగ డిమాండ్ చేశాయి. దీనిపై ఇరు వర్గాల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి.

## స్లగింగ్ రాకెట్‌ను ఛేదించిన భారత నేవీ

### గుజరాత్ తీరంలో 3,300 కేజీల డ్రగ్స్ స్వాధీనం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** భారత నౌకాదళం భారీ స్థాయిలో మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసు కుంది. నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరోతో ఈ సంయుక్త ఆపరేషన్‌ను నిర్వహించింది. అరే బియా సముద్రంలో భారీ అంతర్జాతీయ స్మగ్లింగ్ రాకెట్‌ను భారత నౌకాదళం ఛేదించింది. నార్కొ టిక్స్ కంట్రోల్ బ్యూరోతో జరిపిన సంయుక్త ఆపరేషన్‌లో భాగంగా 3,300 కేజీల మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకుంది. గుజరాత్ లోని పోర్‌బందర్ తీరంలో నౌక నుంచి వాటిని సీజ్ చేసింది.ఈ మధ్యకాలంలో ఈ స్థాయిలో డ్రగ్స్‌ను పట్టుకోవడం ఇదే తొలిసారని అధికా రులు పేర్కొన్నారు. నిన్న అనుమానా స్పదంగా భారత జలాల్లోకి ప్రవేశించిన ఒక చిన్నపాటి నౌకను గుర్తించిన అధికారులు వెంటనే దానిని ముట్టడించారు. దాని నుంచి 3089 కేజీల చరాస్, 158 కేజీల మెథామెఫ్తమైన్, 25 కేజీల మార్ఫిన్‌ను స్వాధీనం చేసుకున్నారు.ఐదుగురు వ్యక్తుల్ని అరెస్టు చేశారు. వారంతా పాకిస్థాన్ జాతీయులు.

## అమెరికన్లు ఇష్టపడే మహిళగా మిచెల్ ఒబామా



**వాషింగ్టన్, ఫిబ్రవరి 28:** అమెరికా మాజీ అధ్య క్షుడు బరాక్ ఒబామా భార్య, మాజీ ఫస్ట్‌లేడీ మిచెల్ ఒబామాకు రోజురోజు ఈ క్రేజీ పెరిగిపో తోంది. అమెరికన్లు ఇష్టపడుతున్న మహిళల్లో ఆమె టాప్‌ప్లేస్ కొట్టేశారు. మాజీ ఫస్ట్‌లేడీ హిల్లరీ క్లింటన్ ఆ స్థానం నుంచి 17 ఏళ్ల తరువాత తప్పుకోవాల్సి వచ్చింది.మిచెల్ ఒబామా ఇటీవల బికమింగ్ అనే స్వీయ చరిత్ర పుస్తకాన్ని రాశారు. ఇప్పుడు అది మార్కెట్‌లో బెస్ట్ సెల్లర్. 1025 మందికి నిర్వహించిన సర్వేలో ఆమెకు 15 శాతం ఓట్లు పడ్డాయి.

మాజీ ఫస్ట్ లేడీగా ఉన్న సమయంలో మిచెల్ అనేక సంక్షేమ కార్యకలా పాలు చేపట్టారు.మహిళల హక్కుల కోసం కూడా ఆమె తీవ్రంగా శ్రమించారు. వైట్‌హౌస్‌తో పాటు బయట కూడా ఆమె అనేక కేసుల్ని లీడ్ చేశారు. ఈ ఏడాది ఆరంభంలో యూగోవ్ నిర్వహించిన పోల్‌లో మిచెల్ ఒబామా ప్రపంచంలోనే సెకండ్ మోస్ట్ అడ్మైర్డ్ వుమెన్‌గా నిలిచారు. ఆ పోల్‌లో ఏంజలినా జోలి ఫస్ట్ ప్లేస్‌లో ఉన్నారు. గ్యాలప్ పోల్‌లో హిల్లరీ క్లింటన్ మూడవస్థానంలో నిలి చారు. రెండోస్థానంలో ఒఫ్రావిన్ ఫ్రే ఉన్నారు. ఆ జాబితాలో చోటు సంపాదించిన వారిలో మెలానియా ట్రంప్, క్వీన్ ఎలిజబెత్, ఎంజెలా మెర్కల్ ఉన్నారు.

## టెక్సాస్‌ను కముకున్న కార్చిచ్చు

### 60 కౌంటీల్లో విపత్తుగా ప్రకటన

**వాషింగ్టన్, ఫిబ్రవరి 28:** అమెరికాలో కారిచ్చులు విజృంభించాయి. టెక్సాస్ రాష్ట్రంలోని లక్షల ఎకరాల భూమిలోపచ్చదనాన్ని భస్మం చేశాయి. అమెరికా లోని టెక్సాస్ రాష్ట్రం దావాగ్నుల్లో చిక్కుకొంది.ఈ కార్చిచ్చులకు ఎండిపోయిన గడ్డి, గాలి తోడు కావడంతో చూస్తుండగానే రెండింత లయ్యాయి.వీటిల్లో పెద్దదాన్ని స్మోక్‌హౌస్ క్రీక్ ఫైర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ కార్చిచ్చు కాం ణంగా అక్కడి ప్రభుత్వం చాలా చిన్నచిన్న గ్రామాలను ఖాళీ చేయిస్తోంది. ఆ రాష్ట్ర గవర్నర్ గ్రెగ్ అబాట్ పరిస్థితిని సమీక్షించి 60 కౌటీల్లో విపత్తుగా ప్రకటించింది. దాదాపు 780 కిలోమీటర్ల పరిధితోని 2,00,000 ఎకరాల్లో ఉన్న వృక్షాలను ఈ అగ్నికీలలు దహించి వేశాయి. స్మోక్‌హౌస్ క్రీక్ ఫైర్ లక్షల ఎకరాలను, గ్రేప్‌వైన్ క్రీక్ ఫైర్ 30,000 ఎకరాలను,విండీ ద్యూసీ ఫైరీ 8,000 ఎకరాలు భస్మం చేశాయి. టెక్సాస్ ఏ అండ్ ఎం ఫారెస్ట్ సర్వీస్ ఈ కార్చిచ్చుకు కారణాలను మాత్రం వెల్లడించలేదు. రాష్ట్ర ఉత్తర భాగంలోని ఇరుగ్గా ఉండే ప్రాంతంలో ఈ అగ్ని వ్యాపిచడంతో తీవ్రత కూడా ఎక్కువగానే ఉంది. 'రాష్ట్ర ప్రజలు తమ కార్యక్రమాలను తగ్గించుకోవాలి. అప్రమత్తంగా ఉండాలి. ఆత్మీయులను రక్షించుకోవాలి' అని గవర్నర్ అబాట్ సూచించారు. వేర్వురు ప్రాంతాల్లో కూడా మంటలు అంటుకొన్నట్లు తమకు సమాచారం వస్తోందని అధికారులు తెలిపారు. హెంప్‌హిల్, రాబర్ట్స్ కౌంటీ, కెనేడియన్‌టౌన్ నివాస ప్రాంతాల్లోకి కూడా మంటలు వ్యాపించాయి. అమెరికాలో దాదాపు 11మిలియన్ల మంది కార్చిచ్చు ముప్పునకు సమీపంలో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. జాతీయ రహదారులు పక్కన కూడా అగ్నికీలలు ఎగసి పడుతుండటంతో మూసివేశారు.

## సందేశ్‌ఖాలీలో దారుణాలు: నిర్మలా సీతారామన్



**కలకత్తా, ఫిబ్రవరి 28:** సందేశ్‌ఖాలీ నెలకొన్న పరిస్థితిని ఎత్తిచూపుతూ మమతా బెనర్జీ సర్కా రుపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ విమ ర్శలు గుప్పించారు.తృణమూల్ కాంగ్రెస్ అధికారంలోని పశ్చిమ బెంగాల్‌లో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతోందంటూ కేంద్ర మంత్రి నిర్మాలా సీతారామన్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ అవినీతి కారణంగా ఈ పరిస్థితి నెలకొందన్నారు. కోల్‌కతా బిజెపి అనుబంధ సాంస్కృతిక బృందం ఖోలాహవా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె దీదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 'టీఎంసీ హయాంలో రాష్ట్రంలో అవినీతి, అశాంతి, దోపిడీ రాజ్యమేలుతున్నాయి. సందేశ్ ఖాలీ దారుణాల గురించి మాట్లాడుతుంటే నాకు వణుకు పుడుతోంది.

ఇంత జరుగుతున్నా.. ప్రభుత్వం దోషులను అరెస్టు చేయడం లేదు. మణిపూర్ అంశంపై వారు పార్లమెంట్‌లో ఎలాంటి ప్రశ్నలు లేవనెత్తారో గుర్తుంది. కానీ, ప్రస్తుతం సందేశ్ ఖాలీలో జరుగుతున్నది ఏంటీ? మహిళలపై లైంగిక వేదింపులకు పాల్పడి,వారి భూములను ఆక్రమించిన నిందితుడు, టిఎంసి నేత షాజహాన్ షేక్ ఎక్కడ ఉన్నాడో మీకు తెలుసు. లేదంటే వారం రోజుల్లో అరెస్టు చేస్తా మని ఎలా చెప్పగలిగారు?' అని దీదీ సర్కారును ప్రశ్నిం చారు. తమ మంత్రులను తప్ప ఇతరులను సందేశ్‌ఖాలీని సందర్శించేందకు టిఎంసి ప్రభుత్వం అనుమతించడంలేదని ఆరోపించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ హామీ పథకం నిధులను కేంద్రం వెనక్కు తీసుకుంటోందని సిఎం మమతా బెనర్జీ చేసిన ఆరోపణలకు ఆమె ఈ సందర్భంగా బదులిచ్చారు.

రాష్ట్రంలో 25 లక్షలమంది నకిలీ జాబ్ కార్డులున్నాయని.. అలాంటప్పుడు కేంద్రం నిధులను ఎలా విడుదల చేయగలదన్నారు. ఇది ప్రజలు సొమ్ము.. ప్రైవేటుఆస్తి కాదంటూ దుయ్య బట్టారు. తమ రాజకీయాల ద్వారా టీఎంసీ ప్రభుత్వం రాష్ట్రంలో 'ఆయుష్మాన్ భారత్ ' పథకాన్ని అమలు చేయడం లేదన్నారు.

## దేశంలో ఒక్కరోజులో కరోనా కేసులు 181

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొన సాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 181 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఒకరు మృతి. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50, 29,455కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44, 95,056మంది కోలు కోగా 914 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,485కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

29-2pg6exHMNWJQE.qxd:29-2pg6exHMNWJQE.qxd 1/1/02 7:49 AM Page 1



## సాఫ్ట్‌వేర్ రంగంలో మహిళలదే కీలకపాత్ర : మైక్రోసాఫ్ట్ సీనియర్ డైరెక్టర్ మాధవి



**విజయవాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** సాఫ్ట్‌వేర్ రంగంలో మహిళలదే కీలకపాత్ర అని మైక్రోసాఫ్ట్‌సంస్థ సీనియర్ డైరెక్టర్ మాధవి బొల్లేపల్లి అభిప్రాయం వ్యక్తం చేసారు. బుధవారం ఉదయం విజయవాడలోని వి.ఆర్.సిద్దార్ధ ఇంజనీరింగ్ కళాశాలలో రెండురోజుల జాతీయస్థాయి సాంకేతిక, సాంస్కృతిక పోటీ ఎఫోసెక్ -24కు ముఖ్యఅతిధిగా హాజరైన మాధవి జ్యోతివెలిగించి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్ధినిలు ఎస్‌టిఈఎం స్కిల్స్‌ను అలవరచుకోవాలని సూచించారు. సాంకేతికరంగం వేగంగా మార్పు చెందుతున్న ప్రస్తుత తరుణంలో ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉండాలని, నూతన సాంకేతికతను నేర్చుకోవటంతోపాటు నిరంతరం అధ్యయనం చేయాలని చెప్పారు. సాంకేతిక రంగంలోనూ సాఫ్ట్‌వేర్ పరిశ్రమల్లోనూ మహిళా సాధికారత అనివార్యమని ఆమె పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ మానవ జీవితాలకు కేంద్రంగా మారిందన్నారు. ప్రపంచ కమ్యూనికేషన్ రంగంలో మహిళలు ప్రధమపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ హెచ్‌ఆర్ మేనేజర్ జితెందర్‌సింగ్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నుండి బ్లాక్‌చైన్ టెక్నాలజీ వరకు పునరుత్పాదకశక్తి నుండి అంతరిక్ష అన్వేషణ వరకు అపార అవకాశాలు ఉన్నాయని వీటికి అనుగుణంగా విద్యార్ధులు తమ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ రత్నప్రసాద్ మాట్లాడుతూ విక్షిత్ భారత్ -2047 విజన్ యొక్క థీమ్‌తో దేశ ఆర్థికవృద్ధి, సాంకేతిక పురోగతి, సామాజిక పురోగతి, పర్యావరణ స్థిరత్వముతో సహా జాతీయ అభివృద్ధికి సంబందించిన వివిధ అంశాలతో 1500 మోడల్స్‌ను విద్యార్ధులు పోటీలో ఉంచారని తెలిపారు. దేశంలోని ప్రఖ్యాత ఇంజనీరింగ్ కళాశాలల నుండి 500 వేలమంది విద్యార్ధులు ఈపోటీలలో పాల్గొన్నారని వివరించారు. ఈకార్యక్రమంలో సిద్దార్ద అకాడమి కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, కన్వీనర్ మలినేని రాజయ్య, డీన్ పాండురంగారావు, కంప్యూటర్ సైన్స్ విబాగాధిపతి రాజేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## 'సూపర్-6' ప్రచారం ప్రతి గడపను తాకాలి

### - వైఎస్సార్సీ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి
### - ఇల్లులేని వారికి సొంతిల్లు నిర్మించే బాధ్యత నాది
### - టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



లోకేష్‌ను సత్కరించిన గుంటూరు పార్లమెంట్ నేత పెమ్మసాని చంద్రశేఖర్

**అమరావతి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా అధినేత చంద్రబాబునాయుడు సూపర్-6లో పొందుపరిచిన హామీలను ప్రతి గడపకు వెళ్లి తెలియజేయాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సూచించారు.. సూపర్-6 అనేది పేద, మధ్యతరగతి ప్రజల మేనిఫెస్టో అని అన్నారు.. తాడేపల్లి పట్టణ, తాడేపల్లి రూరల్, దుగ్గిరాల మండలాలకు చెందిన పార్టీ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలతో బుధవారం ఉండవల్లి ‌లో వేర్వేరుగా భేటీ అయ్యారు. ఈసందర్భంగా మంగళగిరి నియోజకవర్గంలో రైతులు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న అనేక సమస్యలను నేతలు లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు.. అనంతరం లోకేష్ మాట్లాడుతూ, 2019లో ఎన్నికల సమయంలో కేవలం 20 రోజులు ముందు మాత్రమే మంగళగిరి నియోజకవర్గానికి వచ్చానని, దీంతో నియోజకర్గ ప్రజలకు చేరువ కాలేకపోవటంతోనే ఓడిపోయామని అన్నారు.. అయినా ఐదేళ్లుగా మంగళగిరిలో తిరుగుతూ, సంక్షేమ కార్యక్రమాలను సొంత నిధులతో అమలుచేస్తున్నానని తెలిపారు. గెలిస్తే ఇంకెంత సంక్షేమాన్ని అమలు చేస్తానో ప్రజలకు వివరించండి అని అన్నారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి గతంలో వేరు, ఇపుడు వేరు అని అన్నారు.. బూత్, క్లస్టర్, యూనిట్ వారీగా ఎవరుపని చేస్తున్నారో పరిశీలిస్తున్నానని తెలిపారు.. 80ఏళ్లు పైబడిన వారు ఉన్నారో గుర్తించి వారితో ఓటు వేయించేలా ప్రయత్నించండి అని అన్నారు.. కొంతమంది ఓటర్లు ఉపాధి నిమిత్తం బయటకు వెళ్లి ఉంటారు..వారి ఓట్లు ఉన్నాయా? తొలగించారా? దొంగ ఓట్లు చేర్చారా? అన్నది పరిశీలన జరగాలన్నారు. మంగళగిరిలో తాను గెలిస్తే కాల్వకట్టల వెంబడి ఇళ్లు తొలగిస్తానని తప్పుడు ప్రచారం చేశారని, కానీ గెలిచాక వైకాపా నేతలే మంగళగిరి నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో పేదల ఇళ్లు కూలగొట్టారన్నారు. సిఎం జగన్ ఇంటి వద్ద పేదలు ఉండటమే నేరం అన్నట్టు అర్ధరాత్రి పేదలను బయటకు తరిమి ఇళ్లు కూల్చారన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ఇళ్ల తొలగింపు ఎట్టి పరిస్థితుల్లో జరగదని అన్నారు.. వారికి పట్టాలు అందిస్తామని, వసతులు కూడా కల్పిస్తామని చెప్పారు.

## మనరాష్ట్ర చేనేత వస్త్రాలకు సాటిలేదు :

### ఆర్థికమంత్రి బుగ్గన

**విజయవాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో తయారు చేసే చేనేత వస్త్రాలకు మరేది సాటిలేదని ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాధ్‌రెడ్డి కితాబిచ్చారు. న్యూఢిల్లీలో జరుగుతున్న అంతర్జాతీయ వస్త్రప్రదర్శన భారత్‌టెక్స్-24లో మన రాష్ట్ర ఫెవిలియన్‌ను బుధవారం ఉదయం మంత్రి సందర్శించారు. ఈసందర్భంగా మన రాష్ట్రం నుండి ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. లేపాక్షి, ఆప్కో, స్టాల్స్‌ను సందర్శించి బి2బి వ్యాపార సరళిని తెలుసుకున్నారు. వివిధ జిల్లాలనుండి వచ్చిన చేనేత ఉత్పత్తుల నాణ్యత, విశిష్టతల గురించి అడిగితెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులను ఆదుకునేందుకు తమ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు వివరించారు. చేనేత వృత్తిలో ఉన్న 71,783 కుటుంబాలకు నెలకు రూ.24వేల వంతున ఈఐదేళ్ళలో రూ. 969.77కోట్ల ఆర్థికసాయం అందించా మన్నారు. పెన్షన్ కానుక వయోపరిమితిని 60ఏళ్ళ నుంచి 50ఏళ్ళకు తగ్గించి నెలకు రూ.3వేలు చొప్పున రాష్ట్రవ్యాప్తంగా లక్షమందికి కార్మికులకు పెన్షన్ ఇస్తున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో చేనేత జౌళిశాఖ ముఖ్యకార్యదర్శి సునీత, కమీషనర్ యంయం. నాయక్ పాల్గొన్నారు.

## రహదారుల నిర్మాణంతోనే గ్రామీణప్రాంతాల్లో అభివృద్ధి

### : ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** మారుమూల గ్రామాలకు సైతం తారు, సిమెంట్ రోడ్లను ఏర్పాటుచేయటం ద్వారా ఆయా గ్రామసీమలు అభివృద్ధిబాట పడుతాయన్న ధృడ సంకల్పంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందని ప్రభుత్వవిప్, టిటిడి పాలకమండలి సభ్యులు, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని షేర్‌మహ్మద్‌పేట నుండి గండ్రాయికి రూ.2.50 కోట్లతో నిర్మించిన తారురోడ్డును బుధవారం ఉదయభాను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయనే భావించి కోట్లాది రూపాయల నిధులు ఇందుకు ప్రభుత్వం వెచ్చిస్తుందన్నారు. అలాగే షేర్‌మహ్మద్‌పేటలో కమ్యూనిటీ హాలు కూడా నిర్మిస్తామన్నారు. షేర్‌మహ్మద్‌పేట క్రాస్‌రోడ్డు నుండి జగ్గయ్యపేట పట్టణంలోని మార్కెట్ యార్డు వరకు డబుల్ లైన్ రహదారి విస్తరణ కూడా చేపడుతున్నామన్నారు. రాష్ట్రంలోన దర్జీలు (టైలర్స్) ఉన్నతంగా జీవించాలనే ఆకాంక్షతో సిఎం జగన్మోహనరెడ్డి వారికోసం ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నట్లు విప్ ఉదయభాను వెల్లడించారు. మంగళవారం దర్జీల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఏపిఎస్ ఆర్టీసి డిపో సెంటర్‌లో సామినేని విశ్వనాథం కార్మిక నగర్ నందు జగ్గయ్యపేట టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దర్జీలకు ప్రతి సంవత్సరం రూ.10 వేల ఆర్థికసాయం అందిస్తున్నట్లు చెప్పారు. చెరువు బాజర్‌లో ఊర చెరువులో రూ.5 కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. పట్టణాభివృద్ధిలో రాజీలేదన్నారు. కాగా 210 రోజులుగా కొనసాగుతున్న రాజన్న ఉచిత భోజన శిబిరంలో అన్నదాన కార్యక్రమాన్ని నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్ బుధవారం ప్రారంభించారు.

## సాహిత్య, సాంస్కృతిక రచనలు విస్తృతం కావాలి

### - గ్లోబల్ సదస్సు ముగింపు సభలో వక్తలు



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త :** ఆస్ట్రేలియా,భారత్ లలో స్థానిక,ఆదిమ తరగతులపై విస్తృత స్థాయిలో అధ్యయనాలు జరగాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు.వర్సిటీలోని ఆస్ట్రేలియన్ స్టడీస్ విభాగంలో యూజిసి సహకారంతో మూడు రోజులుగా జరుగుతున్న మార్జినాలిటి అండ్ మల్టి కల్చరల్ లిటరరీ నేటివ్స్‌ఫ్రం అస్ట్రేలియా అండ్ ఇండియా అనే అంతర్జాతీయ గ్లోబల్ సదస్సు బుధవారం ముగిసింది.ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ సిదియోల్ ఫ్రాంక్ హెచ్.దీన (అమెరికా),ప్రొఫెసర్ గిలియన్ డూలే(అస్ట్రేలియా) భారత్‌కు చెందిన ప్రొఫెసర్ ఆర్కే,ధావన్,ప్రొఫెసర్ అంగ్షుమన్ కర్,ప్రొఫెసర్ ఆర్మ్‌స్ట్రాంగ్ తదితరులు మాట్లాడారు.సదస్సులో భిన్న సంస్కృతులపై దళిత సాహిత్యంపై హిజ్రాల జీవన స్థితిగతులను ప్రదర్శించేలా వచ్చిన పరిశోదన పత్రాలు ఆలోచింపచేసేలా ఉన్నట్లు పేర్కొన్నారు.భారతదేశంలో పాటు ప్రపంచ దేశాల్లో ఆస్ట్రేలియా స్టడిస్ అభివృద్ధి చేసేందుకు ప్రత్యేకమైన అసోసియేషన్ ఏర్పాటు చేసి వివిధ దేశాల్లో కాన్ఫరెన్సులు నిర్వహిస్తున్నట్లు వివరించారు.అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ముఖ్యంగా భారతదేశ సంస్కృతిని నిలిపేలా ఫోక్ డ్యాన్స్ ప్రదర్శన అద్భుతంగా ఉందని కితాబిచ్చి,సదసు్స నిర్వాహకులు విసి ప్రొఫెసర్ రాజశేఖర్‌ను అభినందించారు.చివరి రోజు ప్లీనరీ సెషన్స్ లో డాక్టర్ రూత్ మోర్గాన్,లూయిస్ పౌలర్ స్మిత్‌లు మాట్లాడుతూ భారతదేశం వృక్షజాతికి ఇసు్తన్న ప్రాధాన్యత గొప్పదని,రెండు దేశాల మధ్య యూకలిప్టస్ చెట్ల మార్పిడి విస్తృతం కావాలన్నారు.సదస్సు డైరెక్టర్ ప్రొఫెసర్ రాజశేఖర్ మాట్లాడుతూ మూడు రోజుల ఈ గ్లోబల్ సదస్సులో ఎంతో విలువైన పరిశోధన పత్రాలు వచ్చాయన్నారు.2015లో నిర్వహించిన గ్లోబల్ సదస్సు 4వ ప్రపంచ దళిత సాహిత్యాన్ని మించిన సంతృప్తి నేటి సదస్సు ఇచ్చిందన్నారు.సదస్సు విజయవంతం కు తన పరిశోధకులు శక్తివంచనా లేకుండా కృషిచేశారన్నారు.అలాగే ఇంగ్లీష్ విభాగం అధ్యాపకులు ప్రొఫెసర్ కరుణ,ప్రొఫెసర్ చెన్నారెడ్డి,అధ్యాపకులు తమ వంతు ప్రోత్సాహం అందించినట్లు పేర్కొన్నారు.అనంతరం విదేశీయులను సన్మానించి,పరిశోధన పత్రాలు సమర్పించిన వారికి ధృవపత్రాలు అందజేశారు.

## వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేసిన జగన్

### -'రైతుభరోసా' పేరుతో నయవంచన

### మాజీ మంత్రి ఆలపాటి రాజా ధ్వజం

**అమరావతి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** నిత్యం ప్రజలను మోసాలకు గురిచేస్తున్న సిఎం జగన్‌రెడ్డి చివరకు రైతుభరోసా పేరుతో అన్నంపెట్టే అన్నదాతలను వంచించిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారని టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు.. 5ఖరీఫ్, 5 రబీల కాలాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి, వ్యవసాయరంగాన్ని సర్వనాశనం చేసిన ఘనుడిగా కూడ నిలుస్తారన్నారు.. బుధవారం తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. నాగలిపట్టిన అందరికీ ప్రభుత్వసాయం ఇవ్వకుండా, రైతుల్లో కూడ వివక్ష చూపిన రైతు వ్యతిరేకి జగన్ అని అన్నారు.. చంద్రబాబు ఒకేసారి రూ.50వేల రుణమాఫీ చేస్తే, జగన్‌రెడ్డి 5 ఏళ్లలో కొందరు రైతులకు రూ.37,500 ఇచ్చి చేతులు దులుపుకున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు జగన్‌రెడ్డి రైతులకు ఇచ్చిన హామీల్లో ఒక్కటీ నిలబెట్టుకోలేదన్నారు.. కేంద్ర ప్రభుత్వం అందించే ఆర్థికసాయంతో సంబంధం లేకుండా, ఏటా ప్రతి రైతుకీ తన ప్రభుత్వమే రూ,.13,500 ఇస్తుందని చెప్పిన జగన్ తీరా అధికారంలోకి వచ్చాక కేంద్రం ఇచ్చే సొమ్ముకు కేవలం 7,500 మాత్రమే కలిపి రైతులకు అందించారన్నారు. రాష్ట్రంలోని 82 లక్షల మంది రైతులుంటే, కేవలం 52 లక్షల మందికి రైతుభరోసా సాయం అందిస్తూ మిగిలిన వారిని గాలికి వదిలేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు.. ప్రభుత్వ సాయాన్ని కూడ నాగలిపట్టిన అందరికీ కాకుండా తన పార్టీ సానుభూతిపరులకు మాత్రమే అందించి, అన్నదాతల సాయంలో కూడ వివక్ష చూపించారన్నారు. రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వలేని జగన్ రైతుల్ని ఉద్ధరించానని చెప్పుకోవటం హాస్యాస్పదం అని అన్నారు. సాగునీటి రంగానికి, ప్రాజెక్టుల నిర్మాణానికి చేసింది శూన్యమని అన్నారు.. ధాన్యం కొనుగోళ్లలో అవినీతికి తెరతీసి, రైతుల కష్టానిన దోచుకున్న దోపిడీదారు జగన్‌రెడ్డి అని విమర్శించారు. యూనిట్ విద్యుత్ రూ.1.50 పైసలకు ఇస్తానని, సిఎం అయ్యాక రూ.5.85 పైసలకు పెంచి , అక్వా రంగాన్ని దెబ్బతీశారన్నారు. ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోకుండా, జగన్ రెడ్డి కేంద్రానికి తప్పుడు సమాచారమిచ్చి తప్పించుకున్నారని ధ్వజమెత్తారు.

## వేదోక్తంగా దేవతామూర్తులకు పూజాదికాలు

### - అవధాన ప్రక్రియను దేవాలయాలే ప్రోత్సహించాలి: బ్రహ్మశ్రీ డా మాడుగుల నాగఫణిశర్మ ఉవాచ



మాడుగుల వారికి అమ్మవారి ప్రసాదం అందచేస్తున్న ఆలయ ఈవో

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 27, ప్రభాత'వార్త' :** 2016 కృష్ణా పుష్కరాల సందర్భంగా తొలగించిన 7 ఆలయాలను పున:ప్రతిష్ట ఈనెల 29న జరపనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయ శాఖ జరపనుంది. ఈ సందర్భంగా కలశప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట పూజాదికాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర దేవదాయ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా బుధవారం నాడు క్షీరాభిషేకం, పుష్పాధివాసం, ధాన్యాధివాసం, జలాధివాసం, తదితర పూజాది క్రతువులను వేదోక్తంగా నిర్వహించారు. ఈఓ కెఎస్ రామారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పున:ప్రతిష్ట చేయబోయే ఆలయాల వివరాలు ఈ విధంగా వున్నాయి. సీతమ్మవారి పాదాల వద్ద దక్షిణముఖ ఆంజనేయస్వామి ఆలయం, సీతమ్మవారి పాదాలు, కృష్ణలంకలోని శ్రీ సీతారామలక్ష్మణ సమేత శ్రీ దాసాంజనేయ స్వామి వార్ల దేవస్థానం, తుమ్మలపల్లి కళాక్షేత్రం ప్రక్కన శ్రీ వీరబాబు దేవస్థానం, విజయవాడ గోసంరక్షణ సంఘంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం, రథం సెంటర్ వద్ద బొడ్డుబొమ్మ, ఇంద్రకీలాద్రి తొలిమెట్టు వద్ద శ్రీ ఆంజనేయస్వామి, వినాయకస్వామివార్ల దేవాలయం ప్రారంభమవబోతున్నాయని ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని శ్రీ స్వామి అమ్మవార్ల ఆశీస్సులు అందుకోవాలని పేర్కొన్నారు.

**- అవధాన ప్రక్రియను దేవాలయాలే ప్రోత్సహించాలి:** బ్రహ్మశ్రీ డా మాడుగుల నాగఫణిశర్మ ఉవాచ అవధానాల ప్రక్రియను దేవాలయవ్యవస్థలే పోషించాలని మహాకవి అవధాన సరస్వతి పీఠాధీశుడు, బృహత్ ద్విసహస్రావధాని డా మాడుగుల నాగఫణి శర్మ పేర్కొన్నారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, దేవదాయ శాఖ, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన నిర్వహణలో విజయవాడ శ్రీ తుమ్మలపల్లివారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో డా మాడుగుల నాగఫణి శర్మ నేతృత్వంలో శ్రీ దుర్గాసౌందర్య లహరి మహాశతావధానం మూడోరోజు వైభవంగా కొనసాగింది. ఈ సందర్భంగా నాగఫణిశర్మ మాట్లాడుతూ భవిష్యత్తరాలకు ఈ వారసత్వ సంపదను అందించే దిశగా దేవాలయ వ్యవస్థలు పోషించి కాపాడాలన్నారు. అష్టావధానంతో ప్రారంభమైన ఈ ప్రక్రియ పంచ సహస్రావధానం వరకు ఎదగటంతో అవధాన రంగానికి మళ్ళీ మంచి రోజులొచ్చాయని డా బేతవోలు రామబ్రహ్మం అన్నారు.

**- పద్య పరిమళాలు వెదజల్లిన అవధాన ప్రక్రియ:** శ్రీ దుర్గాసౌందర్య లహరి మహాశతావధానం కార్యక్రమంలో మూడో రోజు పద్యపరిమళాలను వెదజల్లింది. బుధవారం నాడు 30 దత్తపదులు, 30 సమస్యలు, 30 వర్ణనలు, ఆశువులు, అప్రస్తుత ప్రసంగాలను డా మాడుగుల నాగఫణి శర్మ తనదైన విద్వత్తుతో అలవోకగా పూరిస్తూంటే ఆహుతులు కరతాళధ్వనులతో హర్షామోదాలు వెల్లడించారు. ఉదయం 9 గంటలకు దేవస్థానం వారి నాదస్వర విద్వాంసులతో కచేరితో వేదపాఠశాల విద్యార్థుల మంత్రోచ్ఛారణలతో ప్రారంభమై సారస్వత సమారాధనగా కొనసాగింది. ఒక పృచ్ఛకుడు కకా, కికికీ, కుకుకూ, కెకెకే అనే పదాలనిచ్చి శిశిర వసంత రుతువులను వర్ణించగా అవధాని కదలే జంకక కాకులు కారడవిని, కరలి శిశిరాన కాకికి కీడదంచు, ఆకు నాకుకు కూడా మారాకు వలన కుకు వసంతము కొకో కోల కోయిలమ్మ అంటూ అద్భుతంగా పూరించి ప్రకందుల ప్రశంసలందుకున్నారు.

## పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలపై పట్టు కోసం యత్నం

### టిడిపి-జనసేన కూటమితో బిజెపి పొత్తు ఉన్నట్లే: ఇరువర్గాల నేతలు

**అనంతపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి, జనసేన కూటమితో పొత్తు దాదాపు ఖరారైనట్లేనని సీట్ల విషయంలో మాత్రమే బిజెపికి ఎన్ని సీట్లన్నది స్పష్టత రావడం లేదని బిజెపి వర్గాలు చెబుతున్నాయి. టిడిపి-జనసేన కూటమి బిజెపితో పొత్తు పెట్టుకునేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఢిల్లీలో బిజెపి ముఖ్యులను కలిసి వచ్చిన తర్వాత అధికారికంగా చర్చలు జరగనప్పటికీ అంతర్గతంగా ఇరు వర్గాల ప్రతినిధుల ద్వారా రాయభారం నడుస్తోందని, త్వరలో క్లారిటీ వస్తుందని బిజెపి-టిడిపి వర్గాలు చెబుతున్నాయి. ఈనేపథ్యంలో రాయలసీమ జిల్లాలపై బిజెపి ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. రాయలసీమలోని హిందూపురం, రాజంపేట లోక్‌సభ సీట్లను, ధర్మవరం, ప్రొద్దుటూరు శాసనసభ స్థానాల విషయంలో భారతీయ జనతాపార్టీ పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది. రాయలసీమలో మరో రెండు శాసనసభ స్థానాలు ప్రతిపాదించినప్పటికీ కడప జిల్లాలో పొద్దుటూరు, శ్రీ సత్యసాయి జిల్లాలో ధర్మవరం అసెంబ్లీ స్థానం కోసం టిడిపి-జనసేన కూటమిలో భాగంగా బిజెపి అభ్యర్థులకు కేటాయించాలని అడుగుతున్నట్లు తెలుస్తోంది. జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే దేవగుడి ఆదినారాయణరెడ్డి ప్రస్తుతం బిజెపిలో ఉన్నారు. దేవూరి ఆదినారాయణరెడ్డి బిజెపి ముఖ్యులతో మంచి సంబంధాలు ఉన్నాయి. దేవగుడి ఆదినారాయణరెడ్డి అన్నకుమారుడు నారాయణరెడ్డి కుమారుడు భూపేష్‌రెడ్డి జమ్మలమడుగు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. భూపేష్‌రెడ్డి టిడిపి తరుపున చురుగ్గా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జమ్మలమడుగు టిడిపి టికెట్టు భూపేష్‌రెడ్డికే వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో పొద్దుటూరు శాసనసభ స్థానం నుంచి బిజెపి తరుపున దేవగుడి ఆదినారాయణరెడ్డి పోటీ చేయాలని ఉవ్విళ్లూరుతున్నట్లు తెలియవచ్చింది. దేవగుడి ఆదినారాయణరెడ్డి కుటుంబంలో ఒకరు ఒక శాసనసభ స్థానం నుంచి పోటీ చేస్తే ఆ కుటుంబానికి చెందిన వ్యక్తి ఇతర పార్టీల తరుపున అదే నియోజకవర్గంలో పోటీ చేయకూడదని కండీషన్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో దేవగుడి ఆదినారాయణరెడ్డికి పొత్తులో భాగంగా పొద్దుటూరు టికెట్ ఇస్తారా.. జమ్మలమడుగు టికెట్ ఇస్తారా అన్నది ఆ ప్రాంతంలో ఉత్కంఠత ఉంది. ఇదే సమయంలో శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం స్థానం నుంచి బిజెపి తరుపునపోటీ చేయాలని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. గోనుగుట్ల సూర్య నారాయణకు కూడా బిజెపి రాష్ట్ర నాయకులతోపాటు కేంద్ర నాయకులతో కూడా మంచి సంబంధాలు ఉన్నాయి. టిడిపి అధినేత చంద్రబాబునాయుడుతో కూడా మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణకు మొదటి నుంచి మంచి సంబంధాలు ఉన్నాయని చెబుతుంటారు. ఈ పరిస్థితుల్లో ధర్మవరం శాసనసభ స్థానం టికెట్‌ను టిడిపి-జనసేన కూటమితో బిజెపి పొత్తులో భాగంగా తమకే సీటు వస్తుందని గోనుగుంట్ల సూర్యనారాయణ మద్దతు దారులు ధీమాతో ఉన్నారు. అలాగే రాయలసీమలోని రాజంపేట లోక్ సభ స్థానం నుంచి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, హిందూపురం లోక్ సభ స్థానం నుంచి బిజెపి ముఖ్యులు సత్యకుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, కాకినాడ శక్తిపీఠం వ్యవస్థాపకులు పరిపూర్ణానంద స్వామి బిజెపి తరుపున పోటీ చేయాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. టికెట్ తనకే వస్తుందని సత్య కుమార్ ఇటీవల కాలంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో వివిధ కార్యక్ర మాల్లో పాల్గొంటున్నారు. బిజెపి నేత విష్ణువర్ధన్‌రెడ్డి కూడా హిందూపురం లోక్ సభ నియోజకవర్గ పరిధిలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ లోక్ సభ టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. కాకినాడ శక్తి పీఠం పరిపూర్ణానంద స్వామి అయితే ఏకంగా పెను కొండ లో ఇల్లు తీసుకుని హిందూపురం లోక్ సభ టికెట్ తనకే నంటూ ప్రచా ర కార్యక్రమంలో నిమగ్నమయ్యారు.

## మార్చి 10న జరగబోయే సిద్ధం సభ ఏర్పాట్లు

### ఎంపి విజయసాయిరెడ్డి వెల్లడి

**అద్దంకి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త** బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం కొరిశపాడు మండలం పి.గుడిపాడు పరిధిలోని ఎన్‌హెచ్ - 16 జాతీయ రహదారి ప్రక్కన సిద్ధం మహాసభ మార్చి 10వ తేదిన నిర్వహించనున్నట్లు వైఎస్ఆర్ సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి వెల్లడించారు. బుధవారం సిద్ధం సభ ప్రాంగణాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి మార్చి 3వ తేదిన సిద్ధం సభను నిర్వహించాలని నిర్ణయించినప్పటికీ స్వల్ప మార్పులతో మార్చి 10న సిద్ధం సభను నిర్వహించాలని పార్టీ నిర్ణయించినట్లు విజయసాయి రెడ్డి వెల్లడించారు. ముందుగా బాపట్ల, ప్రకాశం జిల్లాల ముఖ్యనేతలతో కలిసి విజయసాయి రెడ్డి సభా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జాతీయ రహదారి సమీపంలో 98 ఎకరాలలో సభా ప్రాంగాణం సిద్ధం చేస్తున్నట్లు ఆయన వివరించారు. సిద్ధం సభకు గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి పార్లమెంటు నియోజకవర్గాలనుండి 15లక్షల మంది హాజరు అవుతారని ఇప్పటికే 7లక్షల మందికి పైగా తమ సంసిద్ధతను వ్యక్తం చేసారన్నారు. ఆయా ప్రాంతాలనుండి వచ్చే వారికి ఎటువంటి ఆసౌకర్యం కలగకుండా పార్టీ పటిష్టమైన ఏర్పాట్లును చేస్తుందని సభా ప్రాంగణం వద్ద అన్నీ సౌకర్యలను కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు. గతంలో నిర్వహించిన భీమిలి, ఏలూరు, రాప్తాడు, సిద్ధం సభలు పెద్ద ఎత్తున విజయవంతం అయ్యాయని అన్నారు. ప్రజలనుంచి ఆ సభలకు విశేషస్పందన లభించిందని, ఎన్నికల ముందు నిర్వహిస్తున్న చివరి సిద్ధం మహాసభ మరింత విజయవంతంగా నిర్వహించేందుకు అన్నీ ఏర్పాట్లను చేస్తున్నట్లు విజయసాయి రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అందిస్తున్న సంక్షేమ పాలనతో బి.సి. ఎస్.సి. ఎస్.టి. మైనార్టీ వర్గాలతోపాటు అగ్రవర్ణాలకు చెందిన పేదలు వైఎస్ఆర్‌సిపిని ఎంతగానో ఆదరిస్తున్నారని అన్నారు.

## పాఠశాల భవనం నుంచి పడి టెన్త్ విద్యార్థిని మృతి

**పిడుగురాళ్ల, (పల్నాడుజిల్లా), ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలో టెన్త్ విద్యార్థిని బుధవారం ఉదయం తను చదువుతున్న పాఠశాల భవనం నుంచి కిందపడి మృతిచెందింది.. వివరాలిలా ఉన్నాయి.. కొనకండ్ల రిషిత అనే బాలిక పదోతరగతి చదువుతోంది.. పాఠశాల భవనం 4వ అంతస్థులో టెన్త్ తరగతులు నిర్వహిస్తున్నారు. భవనం 4వ అంతస్థు నుంచి కిందపడ్డ రిషితను హుటాహుటిన పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.. అప్పటికే విద్యార్థిని మృతిచెందిందని తెలిపారు. ఈ సంఘటన పట్టణంలో తీవ్ర విషాదం నింపింది.

## వైభవంగా ముగిసిన సుదర్శన యాగం



సుదర్శన హోమగుండంలో మహాపూర్ణాహుతి సమర్పిస్తున్న యార్లగడ్డ దంపతులు

**గన్నవరం(కృష్ణా), ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** రాష్ట్రప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ, నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలన్న సంకల్పంతో గన్నవరం నియోజకవర్గ టిడిపి అభ్యర్ధి యార్లగడ్డ వెంకట్రావ్ చేపట్టిన మహాసుదర్శన యాగం బుధవారం మహాపూర్ణాహుతితో ముగిసింది. నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలన్న ప్రజల ఆకాంక్షలకు దైవబలం తోడు కావాలని కోరుతూ విజయవాడరూరల్ మండలం ప్రసాదంపాడులోని టిడిపి కార్యాలయ ఆవరణలో యార్లగడ్డ అష్టద్రవ్య మహాగణపతి, రాజ్యలక్ష్మి, సుదర్శన లక్ష్మీనారసింహ యాగం చేపట్టారు. మూడురోజులుగా జరుగుతున్న యాగం చివరిరోజైన బుధవారం ఉదయం యాజ్ఞికస్వామి వేదాంత ప్రవీణ డాక్టర్ బాలకృష్ణగురూజీ ఆధ్వర్యంలో 75 మంది ఋత్విక్కుల యాగమంత్రోఛ్చారణల మధ్య యార్లగడ్డ వెంకట్రావ్, జ్ఞానేశ్వరీ దంపతులు యాజ్ఞికులుగా స్వస్తివచనం, గణపతిపూజ, పుణ్యాహవచనం నిర్వహించారు. తదుపరి ప్రపంచంలోనే తొలిసారిగా ఎక్కడా చేయని విధంగా కేరళ తంత్రశాస్త్ర ప్రకారం కుండామండల బింబ పూజ చేసారు. యాగశాల ఆరాధన చేసిన అనంతరం విజయవల్లీ సమేత సుదర్శన లక్ష్మీనారసింహ యాగం నిర్వహించారు. ఈసందర్భంగా 3500 రకాల వనమూలికలు, సుంగంధద్రవ్యాలను సుదర్శన శతకంతో ఆవనంచేసి హోమగుండానికి అర్పించి మహాపూర్ణాహుతి నిర్వ హించారు. అనంతరం యాజ్ఞికస్వామి, ఋత్విక్కులు యార్లగడ్డ దంపతులకు ఆశీర్వచనం అంద చేసారు. ఈకార్యక్రమానికి హాజరైన మహిళా భక్తులకు పసుపు, కుంకుమలు తీర్థప్రసాదాలు అంద చేసారు. భక్తులకు హోమకంకణాలు అందించి అన్నప్రసాద, మహాప్రసాద వితరణ చేసారు. ఈసందర్భంగా యార్లగడ్డ వెంకట్రావ్ మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నది రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అని వీరి ఆకాంక్షలకు దైవబలంతోడుండాలనే కోరికతో యాగం నిర్వహించామన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త







గొలుగొండ మండలం సి హెచ్ నాగాపురం గ్రామానికి చెందిన 10కుటుంబాలు వైఎస్సార్సీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన కునిశెట్టి వరహాలు (మాజీ పార్టీ ప్రెసిడెంట్) యర్రా వరహాలు (సిపీఐ పార్టీకి చెందిన మాజీ వార్డు మెంబర్) ఉప్పలూరు పాండురంగ, మర్రి చిన వెంకటరమణ (చంటిబాబు) కుంకుపూడి మంగరాజు, గంటల శ్రీనివాస్ గంటల కృష్ణలకు అయ్యన్నపాత్రుడు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. -విశాఖపట్నం, ప్రభాతవార్త

# అరాచక ప్రభుత్వాన్ని సాగనంపాలి

వైసిపి ప్రభుత్వం తీసేసిన గిరిజన పథకాలన్నీ చంద్రబాబు మళ్లీ కొనసాగిస్తారు -గిరిజనులతో ముఖాముఖి కార్యక్రమంలో నారా భువనేశ్వరి





11లో

# అవును... వీళ్ళు టిక్కెట్ కోసం ఏడ్చారు..!

భావోద్వేగమా? లేక... రాజకీయ భవితవ్యం మసకబారుతుందనా? అమర్, పీల, పరుచూరి కన్నీటి కథలు





10లో

# ప్రధాని వయోశ్రీ యోజన పేద వృద్ధులకు ఆసరా




**ఎంపీ జీవీఎల్ నరసింహారావు సహకారంతో**

విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

రెండోవ రోజు కార్యక్రమం సైలడ పైడితల్లి నాయుడు కళ్యాణమండపం 35వ వార్డు విశాఖ దక్షిణ నియోజకవర్గంలో జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు కార్యక్రమంలో వయోశ్రీ (వళ్ళుద్ధులను) పేరుపేరునా కలిసి వారి ఆరోగ్య సమస్యలపై ఆరా తీశారు. 100సంవత్సరాలు 96సంవత్సరాలు 80సంవత్సరాలు పైబడిన అనేకమంది వయో శ్రీలు (వృద్ధులు) ముఖ్యంగడా వినికిడి లోపంతో బాధపడుతున్నారని తెలియజేశారు. దానికి స్పందించిన జీవీఎల్ ఈ పథకంలో వినికిడి యంత్రాలు కళ్ళజోళ్ళు కృత్రిమయ మిగతా 8లో

## కాపు సామాజిక భవనం నిర్మాణంకై భూమి పూజ కార్యక్రమానికి ఆహ్వానం



8లో

## డి అండ్ ట్రేడ్ లైసెన్స్ గడువు నేటీతో పూర్తి

**జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ**



విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

విశాఖపట్నం, నగర పాలక సంస్థ పరిధిలో వ్యాపార నిర్వహించిన వారు డి ఓ ట్రేడ్ లైసెన్స్ గడువు నేటితో ముగుస్తుందని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ బుధవారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. జీవీఎంసీ పరిధిలో ఉన్న వ్యాపారలు వారి వ్యాపారానికి సంబందించిన ట్రేడ్ లైసెన్స్‌లను ఫిబ్రవరి 29 సాయంత్రం 4గంటలకులోగా పునరుద్ధరణ చేయించుకోగలరని తెలిపారు. నిర్ణీత కాలపరిమితి దాటిన తదుపరి 25శాతం అదనపు పెనాల్టీ చెల్లించుకోవలసి వుంటుందని తెలిపారు.కావున గడువు తేదీ లోగా డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజులను చెల్లించి లైసెన్సును పునరుద్ధరణ చేసుకోవాలసినదిగా కమిషనర్ తెలిపారు. ట్రేడ్ లైసెన్సు లు జీవిఎంసీ నుంచి పొందకుండా వ్యాపారాలు నడుపడం చట్టరీత్య నేరమని తెలిపారు.

## తూర్పు నియోజకవర్గం అభివృద్ధి నా ధ్యేయం

12వ వార్డులో 51వ రోజు నిర్విరామంగా కొనసాగింపు -ఎంపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి



8లో

## ఎన్నికల ప్రవర్తన నియమావళిపై శిక్షణ



8లో

## జీవీఎంసీ అనుమతి లేకుండా బిల్డింగ్ నిర్మాణం

8లో

## ఎన్నికల విధుల నిర్వహణలో నిబద్ధత,సమన్వయం వుండాలి

**జిల్లా ఎన్నికల శిక్షకులు డి.యం.పి.జయంతి**



8లో

## త్రిపుర గవర్నర్ ఎన్ ఇంద్రసేనారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రొంగలి



8లో

## విశాఖ భీమిలి సిఆర్‌జెడ్ పరిధిలో కాంక్రీట్ నిర్మాణలపై ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు

8లో

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కన్నబాబురాజు



8లో

## ప్రభుత్వ అంధ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన సీపీ రవిశంకర్

**విద్యార్థులకు దిశా దివ్యాంగ సురక్షపై అవగాహన**



12లో

## 2,65,886 మందికి రూ.53.32 కోట్ల రైతు భరోసా

36.643 మందికి 690.36 లక్షలు సున్నావడ్డీ జిల్లా కలెక్టరు రవి పట్టాన్ శెట్టి



12లో

## వేంపాడు హైస్కూలును రోల్ మోడల్‌గా తీసుకోవాలి.. ఉపాధ్యాయులకు అభినందనలు

**ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు**



10లో

## కాపు సామాజిక భవనం నిర్మాణం కై భూమి పూజ కార్యక్రమంకి ఆహ్వానం

విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

విశాఖ జిల్లా లోకాపు సామాజిక వర్గానికి సామజిక భవనం నిర్మాణం కై స్థలం కావాలని కోరడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చొరవతో విశాఖ జిల్లా పరిధిలో గల భీమిలి నియోజకవర్గం (ఎండాడలా కాలేజ్) నందు స్థలం కేటాయించడం జరిగింది. ఈనెల 29 గురువారం మధ్యాహ్నం 1గంటకు విందు ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం 3.30నిమిషాలకు రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పారిశ్రామిక మంత్రి గుడివాడ అమర్నాథ్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని, శాసనసభ్యులు పార్లమెంట్ సభ్యులు సామాజిక భవనం నిర్మాణం కై శంకుస్థాపన కార్యక్రమంకి విచ్చేస్తున్నారు. కావున విశాఖ జిల్లాలో గల కాపు సామాజిక వర్గానికి చెందిన ప్రతీ ఒక్కరు తప్పకుండా హాజరుకావాలని తెలియజేయడం జరిగిందని భీమిలి నియోజకవర్గం మాజీ మంత్రి, భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు.

## ప్రధాని వయోశ్రీ యోజన పేద వృద్ధులకు ఆసరా

7వ పేజీ తరువాయి..

దంతాలు వీల్చైర్లు నడుము బెల్టులు ఊత కర్రలు మొదలగునవి వారి అవసరం నిమిత్తం పేరు నమోదు చేసకొని అతి తొందరలో ఇంకోక కార్యక్రమం ద్వారా అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన ఈ పథకం గురించి ప్రజలందరికీ తెలయజేయవలసిన అవసరము ఉన్నది కాబట్టి మీడియా మిత్రులు, జిల్లా అధికారుల సహకారం కావాలని ఈ పథకం గురించి వివరంగా తెలయజేయాలని కోరారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో వయోశ్రీలు పాల్గొన్నారు. ఫిబ్రవరి 27వ తేదీ నుంచి మార్చే 5వ వరకు వయోశ్రీ యోజన పథకంను నగరంలో ప్రతి నియోజకవర్గంలో నిర్వహిస్తామని వయో శ్రీలు వినియోగించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ వయోవృద్ధుల దివ్యంగుల అధికారి జే మాధవి, కార్యక్రమం కోఆర్డినేటర్ రూపకుల రవికుమార్ ఆలిమ్‌లో సంస్థ ప్రతినిధులు సోమనాథ్, శ్రీరామ్ సోనాలి, జయచంద్ర అంకిత్ బిజెపీసీ నేతలు అత్తిలి శంకర్రావు, బొందతల చిన్నారావు, రామ్ కుమార్, పల్లి శ్రీనివాసు నాయుడు పావని జీవీఎంసీ సిబ్బంది ఇతర ఉన్నతాధికారులు అధిక సంఖ్యలో నాయకులు లబ్దిదారులు పాల్గొన్నారు అని కార్యక్రమం కోఆర్డినేటర్ రూపాకుల రవికుమార్ తెలియజేశారు.

## త్రిపుర గవర్నర్ ఎన్ ఇంద్రసేనారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రొంగలి

విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

త్రిపుర గవర్నర్ ఎన్ ఇంద్రసేనా రెడ్డిని విజయవాడలో గల వివాంట్ బై తాజ్ హోటల్‌లో మర్యాదపూర్వకంగా వైయస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి యలమంచిలి నియోజకవర్గం పరిశీలకులు రొంగలి జగన్నాధం కలిసారు. ఈ సందర్భంగా ఇరువురు ఆత్మీయంగా పలకరించుకొని, గత స్మృతులు గుర్తుచేసుకుంటూ ఇరువురి కుటుంబ యోగక్షేమాలు తెలుసుకుని మాట్లాడు కున్నారు. అనంతరం త్రిపుర గవర్నర్ ఎన్ ఇంద్రసేనారెడ్డిని రొంగలి జగన్నాధం ఘనంగా సత్కరించడం జరిగింది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కన్నబాబురాజు

విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం ఎలమంచిలి నియోజకవర్గం శాసనసభ్యులు యు వి రమణమూర్తిరాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్‌వర్మ (తేజ) చేతుల మీదుగా చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పక్కుర్తి నరసింహనాయుడు అచ్యుతాపురం 25వేల రూపాయలు పైలా రాజేశ్వరి ఎస్ సి జెడ్ కాలనీ 55వేల రూపాయలు కొండ్రపు గోపి భోగాపురం మల్ల మణికుమారి, 1,60,00వేలు హరిపాలెం, కొండ్రపు గోపి 2,20,000 వెలు భోగాపురం వారికి ఎక్కులు పంపణీ చేయడమైనది ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిదులు మండల నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## తూర్పు నియోజకవర్గం అభివృద్ధి నా ధ్యేయం

విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గంలో ఇప్పటివరకు 51రోజుల నుండి చేస్తున్న పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతూ దారిపొడుగున మహిళలు హారతులు పడుతున్నారు. ఈ మేరకు బుధవారం ఉదయం సాలిపేట, పెదగదిలి ప్రాంతాలలో ఎంవివి సత్యనారాయణ వార్డు కార్పొరేటర్ అక్రమాని రోహిణి రామన్‌తో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ సారధిగా గడపగడపకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని రానున్న ఎన్నికల్లో మరల ఏపీ సీఎం గా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా స్థానికులను ఎంవివి సత్యనారాయణ కోరారు. ఈకార్యక్రమంలో మహిళలు పార్టీ శ్రేణులు, అభిమానులు పలు కార్పొరేటషన్ డైరెక్టర్లు చైర్మన్లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళిపై శిక్షణ



విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

ఎన్నికల ప్రవర్తన నియమావళిపై సంబంధిత అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున ప్రారంభి ంచారు అనంతరం జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మతో కలిసి ఉడా చిల్డ్రన్స్ ఏరినాలో జ్యోతి ప్రజ్వలనతో శిక్షణను ప్రారంభించారు. కార్యక్రమానికి ఎంసీసీ బృందాలు ఏఈఆర్‌ఓలు, వ్యయ పరిశీలకులు ఫ్లయింగ్ స్క్వాడ్ సిట్టింగ్ స్క్వాడ్, పోలీసు అధికారులు ఇతర సిబ్బంది హాజరయ్యారు.

## జీవీఎంసీ అనుమతి లేకుండా బిల్డింగ్ నిర్మాణం

### అవినీతి వత్తాసు పలుకుతున్న టిపిఓ నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ కనెక్షన్-ఈపీడీసీఎల్ అధికారులు

అనకాపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

సమాన్యుడు చిన్న ఇల్లు కట్టుకుంటూ కూల్చేసే టౌన్ ప్లానింగ్ అధికారులు బడబాబులకు దాసోహం అయిపోతున్నారు. అనకాపల్లి సత్యనారాయణ థియేటర్ ఎదురుగా నిబంధనకు విరుద్ధంగా షాపింగ్ మాల్ నిర్మించారు మొదటి అంతస్తు ఎటువంటి అనుమతులు లేవు గతంలో నిర్మాణానికి టౌన్ ప్లానింగ్ అధికారులు అక్కడక్కడ హోల్లు పెట్టే వదిలేసారు. గుట్టు చప్పుడు కాకుండా నిర్మాణం పూర్తి చేసి షాప్ ప్రారంబించారు. ఈవీఎంసీలు అనుమతులు లేకుండానే కమర్షియల్ భవనం నిర్మించారంటే అధికారులకు ఎంత అవినీతి ముట్ట చెప్పారో ఇట్లే అర్ధమవుతుంది జీవీఎంసీ ఉన్నత అధికారులు కానీ ఏసిబీ అధికారులు కానీ అనకాపల్లి జిల్లాలో ఉన్న జీవీఎంసీ ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపం ఎక్కడ పనిచేస్తున్న అధికారులకు అవినీతి రాజ్యమేలుతున్నారు. అనకాపల్లి ఇప్పటికే అనేక అవినీతి రాజమేలుతుందని ప్రజా సంఘాలు ప్రజలు గోగ్గులు పెడుతున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ దృష్టి సారిస్తే అవినీతి బాగోతం బయటకు వస్తుందని పలువురు కోరుతున్నారు. నిబందనకు విధంగా ఈపీడీసీఎల్ విద్యుత్ కనెక్షన్...సమాన్యుడు విద్యుత్ అడిగితే జీవీఎంసీ ప్లాన్ ఉండాలంటరు బడా బాబులు అవినీతి అంతస్తు మాత్రం ఈపీడీసీ అధికారులు విద్యుత్ కనెక్షన్ సామాన్యుడు విద్యుత్ అడిగితే జీవీఎంసీ ప్లాన్ ఉండాలంటారు బడా బాబులు అవినీతి అందస్థులు వాడరాదు. అయినా అనకాపల్లి అక్రమంగా అంతస్తులకి విద్యుత్ వాడుతున్న విజిలెన్స్ అధికారులు పట్టించుకోవడం లేదంటే అక్కడ పనిచేస్తున్న ఉన్నాతాధికారులు అనకాపల్లి జోన్ పై పర్యవేక్షణ చేస్తే ఇక్కడ అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుందని ప్రజలు ప్రజాసంఘాలు కొరుచున్నాము ఇప్పటికైనా అన్ని శాఖల సమన్వయంతో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అంతస్తులకు విద్యుత్ సరఫరా నిలిపివేసి అక్రమ అంతస్తుల తొలగించాలని ప్రజా సంఘాలు కోరుచున్నాయి.

## విశాఖ భీమిలి సిఆర్‌జెడ్ పరిధిలో కాంక్రీట్ నిర్మాణలపై ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

విశాఖ భీమునిపట్నం టౌన్ సర్వే వద్ద నెంబర్ 1516, 1517, 1519, 1523 బీచ్ వద్ద సిఆర్‌జెడ్ నిబంధనలకు విరుద్ధంగా శాశ్వత కాంక్రీట్ నిర్మాణాలు జరుగుతున్నాయి అని హైకోర్టుని ఆశ్రయించిన పిటీషనర్ బుధవారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి బెంచ్ వద్ద విచారణ జరిగింది. విశాఖ భీమిలి సిఆర్‌జెడ్ పరిధిలో కాంక్రీట్ నిర్మాణాలపై ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలపై వెంటనే చర్యలు చేపట్టాలని హైకోర్టు ఆదేశాలు జారిచేసింది. నిర్మాణ స్థలంలో వినియోగిస్తున్న యాంత్రాలు వెంటనే సీజ్ చేయాలని ఆదేశం, తీసుకున్న చర్యలపై రిపోర్టు ఫైల్ చేయాలని ఆదేశాలు నిబంధనాలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నట్టు ఫోటో గ్రాఫ్స్ కోర్టుకు అందజేసిన పిటిషనర్ హైకోర్టులో ప్రజా ప్రయోజన వాజ్యం (పిల్) దాఖలు చేసిన జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్.

## గిరిజనులతో ముఖాముఖి సభలో చంద్రబాబు సందేశాన్ని చదివి వినిపించిన నారా భువనేశ్వరి

పాడేరు,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:

నిజంగెలవాలి కార్యక్రమంలో భాగంగా పాడేరు మండలం అడారిమెట్టలో గిరిజనులతో ముఖా ముఖి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి గిరిజనులను ఉద్దేశించి ప్రసంగిస్తూ..చంద్రబాబునాయుడు సెల్ ఫోన్‌లో పంపిన సందేశాన్ని భువనేశ్వరి సభలో చదివి గిరిజనులకు వినిపించారు.చంద్రబాబు సందేశం సారాంశం ఈ విధంగా ఉంది.. .. పిల్లలు పెద్దయ్యే సరికి నేను ఉంటానో ఉండనో నాకు తెలియదు..కానీ ఈతరం చల్లగా ఉండాలని,,ఉండబోయే తరం బాగుండాలని,అనేదే నా అలోచన..రాష్ట్ర ప్రజలకు కుటుంబం పెద్దగా బావిస్తున్నాను..అది నా బాధ్యతగా బావిస్తున్నాను.నేను శాశ్వతం కాదు ఈ రాష్ట్రం శాశ్వతం..పూర్తవుతున పోలవరం శాశ్వతం..నిర్మిస్తున్న అమరావతి శాశ్వతం..రాయలసీమలో పారే నీరు శాశ్వతం,మాతృభాష శాశ్వతం..తెలుగుతల్లి శాశ్వతం..తెలుగునేల శాశ్వతం..తెలుగు తల్లి శాశ్వతం..మీరందరూ మనస్సులో పెట్టుకుని దీవిస్తారని చంద్రబాబు సందేశాన్ని పంపారంటూ..మన ం ఈరోజు ఉంటాము.చేసే పనులు పనులు శాశ్వతం..అభివృద్ధి చేయడం శాశ్వతం..హైటెక్ సిటీ..ఇన్నర్ రింగ్‌రోడ్డు శాశ్వతం..ఐటి,పరిశ్రమలు శాశ్వతం..లక్ష మంది ఉన్న తెలుగుదేశం పార్టీ శాశ్వతం..చంద్రబాబు సెల్ ఫోన్‌లో పంపిన సందేశాన్ని తన భార్య చదివి వినిపించారు.రెండు మూడు నెలల్లో యుద్ధం వస్తుంది..సైకిల్‌కు ఎవరు అడ్డువచ్చినా తొక్కుకుంటూ పోవాలి..ప్రతీ ఒక్కరూ ఓటుతో బెదరగొట్టండి..వార్ని ఇంటికి పంపండి ప్రతీ ఒక్కరి ఓటు టిడిపికి చాలా అవసరం..చంద్రబాబు హృధయాల్లో గిరిజనులు ఎప్పుడూ ఉంటారని మీకు ఏం చేస్తే అభివృద్ధి చెందుతాతో ఆలో చిస్తూ ఉంటారని టిడిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గిరిజనుల కోసం మళ్లీ తీసేసిన పధకాలు ఒనసాగిస్తారంటూ మాజీ సిఎం భార్య నారా భవనేశ్వరి ముగించారు.

## ఎన్‌ఎస్‌టీఎల్ లో జాతీయ సైన్స్ దినోత్సవం



విశాఖసిటీ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

నేవల్ సైన్స్ అండ్ టెక్నికల్ లాబోరేటరీ (ఎన్ఎస్‌టీఎల్) డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ లాబొరేటరీ (డీఆర్‌డీఓ) విశాఖపట్నం యొక్క ప్రీమియర్ నేవల్ రీసెర్చ్ లాబొరేటరీ బుధవారం సైన్స్ దినోత్సవాన్ని మోహపాత్ర మానసి ఆడిటోరియంలో నిర్వహించారు. ప్రతీ ఏడాది ఈ సైన్స్ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించారు. 1928 ఫిబ్రవరి 28 న రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరించారు. 1930 లో ఆయనకు నోబెల్ బహుమతిని అందుకున్న భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ గౌరవార్థం ఈ దినోత్సవం నిర్వహిస్తున్నారు. ముఖ్య అతిధిగా తూర్పు నౌకాదళం కమాండ్(ఈఎన్‌సీ) ఎన్ఎమ్, సీఎస్ఓ(టెక్) రియల్ అడ్మినెల్సన్ డిసౌజా ,డాక్టర్ అబ్రహం వర్గీస్, అత్యుత్తమ శాస్త్రవేత్త అండ్ డైరెక్టర్ ఎన్ఎస్‌టీఎల్ సివిల్ ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులతో కలిసి సర్ సివి రామన్‌కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ అబ్రహం వర్గీస్ మాట్లాడుతూ సైన్స్ భారతీయులలో విడదీయరాని భాగమని ఆర్యభట్ట నుండి ప్రసిద్ధ భారతీయ శాస్త్రవేత్తల ఉదాహరణలతో అన్నారు. వివిధ ఆధునాతన శాస్త్రీయ అనువర్తనాలను ఆయన వివరించారు. 2024 జాతీయ సైన్స్ దినోత్సవం యొక్క థీమ్ విక్షిత్ భారత్‌కోసం స్వదేశీ సాంకేతికతలు ఎన్ఎస్‌టీఎల్‌కి చాలా సముచితమని అయన భావించారు. ఎందుకంటే ఎన్ఎస్‌టీఎల్ బృందం భారతదేశాన్ని ముఖ్యంగా భారతనౌకాదళాన్ని అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంలో కీలక పాత్ర పోషించడం ద్వారా స్వావలంబన దిశగా కృషి చేస్తూందని తెలిపారు. ఆఫ్ ది ఆర్ట్ స్వదేశీ నీటి అడుగున ఆయుధాలు అని అన్నారు. ముఖ్యఅతిధి రియల్ అడ్మినెల్సన్ డిసౌజా మాట్లాడుతూ సముద్ర కీలక పాత్ర పోషిస్తున్న ప్రస్తుత అత్యాధునిక సాంకేతికతల ఆవిష్కరణలకు సైన్స్ వెన్నెముక అని అన్నారు. ఈ సందర్భంగా ఆఎన్‌డీ లో అత్యుత్తమ కృషి చేసిన శాస్త్రవేత్తలకు సిలికాన్ పతకాన్ని ప్రదానం చేశారు. నబ్జ్యోతి శర్మ, సైంటిస్ట్ ఈ పతకం మెషిన్ ఫాల్ట్‌లను తిప్పడానికి ఏ-1 ఆధారిత పాల్ట్ దయాగ్నస్టిక సిస్టమ్ పై చేసిన కృషికి చైర్మన్ డీఆర్‌డీఓ సంతకం చేసిన ప్రశంసా పత్రాన్ని అందించారు.

## ఎఎన్ బీచ్ ఆసుపత్రిలో వివేకానంద ఆశ్రమవాసులకు వైద్యపరీక్షలు

జగదాంబ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



శ్రీస్వామి వివేకానంద వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు బుధవారం ఎఎన్ బీచ్ హాస్పిటల్ అధినేత డాక్టర్ జహీర్‌అహ్మద్ ఉచితవైద్య పరీక్షలు నిర్వహించారు. ఆశ్రమ వాసులకు ఎంతో ఆత్మీయంగా వారి ఆరోగ్యభద్రత రీత్యా ఎఎన్ బీచ్ హాస్పిటల్‌లో వృద్ధులకు బిపి, షుగర్ చెకప్‌లు, ఇసిజి హెల్త్ చెకప్‌లుచేసి ఉచితంగా మందులు అందచేసారు. డాక్టర్ ముస్తాఫా ఈ వైద్యసేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జహీర్ అహ ఎండలు మ్రద మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉనా న్నయని, అందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. తగిన శారీరక వ్యాయామం చేయాలని, ఆహార నియమాలను పాటించాలని, మందులు జాగ్రత్తగా వైద్యులు చెప్పినట్టు వాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివేకానంద సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, సంస్థలోని వృద్ధులు, సభ్యులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే క్యాన్సర్‌కు అడ్డుకట్ట:



### క్యాన్సర్ వైద్యురాలు విజయలక్ష్మి

జగదాంబ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

అవగాహనతోనే క్యాన్సర్ పూర్తిగా అరికట్టవచ్చని డాక్టర్ విజయలక్ష్మి స్పష్టంచేసారు. జూనియర్ చాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ విశాఖవ్యాలీ ఆధ్వర్యంలో నగరంలోని మద్రిపాలెం ఎఫ్‌సిఐ పార్క్‌వద్ద క్యాన్సర్‌పై అవగాహన కోసం 'నారి ఇన్ పింక్ సారి' పేరిట అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డాక్టర్ విజయలక్ష్మి, జెసిఐ విశాఖ వ్యాలీ అధ్యక్షురాలు ఇంద్రజ శంకులు మాట్లాడుతూ ఆహార అలవాట్లు,జీవనశైలి కారణంగా ప్రతీ 50 మందిలో ఒకరికిక్యాన్సర్ లక్షణాలు కనిపిస్తున్నాయన్నారు. మహిళల్లో స్వీయ పరీక్ష ద్వారాక్యాన్సర్‌ప్రాథమిక దశలోగుర్తించి తగినచికిత్స ద్వారా నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మందికి పైగా మహిళలకు అవగాహనకల్పించారు.ఈ కార్యక్రమంలో జెసిఐ లేడీజోన్ ఆఫీసర్ జ్యోతిరాణీ, భవ్య, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస కళ్యాణోత్సవ సేవకులకు సత్కారం

జగదాంబ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



శృతిలయ సాంస్కృతిక భక్తి సంకీర్తనా సేవా సంస్థ వ్యవస్థాపకులు వి.ప్రభాకర్ ఆధ ర్వ్యంలో ఇటీవల లోకకళ్యాణార్థం నిర్వహించిన శ్రీనివాస కళ్యాణోత్సవంలో పాల్గొని సేవలందించిన వారందరిని ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో ఘనంగా సత్కరించారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులు విచ్చేసి కళ్యాణోత్సవంలో వారు పొందిన ఆధ్యాత్మిక అనుభూతిని వ్యక్తపరిచి ధన్యవాదాలు తెలిపారు.కళ్యాణోత్సవానికి సహకరించిన దాతలకు, సేవకులకు ప్రశంసాపత్రాలు జ్ఞాపికలు అందచేసి ఘనంగా సత్కరించారు. క్యాక్రమంలో శృతిలయ గౌరవ అధ్యక్షులు కెఎరాజు,శ్రీశ్రీనివాస కళ్యాణోత్సవ కమిటి సభ్యులు కొణతాలరాజు ,సిహెచ్‌వి .సత్యనారాయణ, ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్,మస్తాన్‌రెడ్డి, వి.శారద, వనజ, ఎమ్మెస్‌మాధవ్ ,ఫణిస్వామి,దాతలు శ్రీహరిసేవఅధ్యక్షులు ఎన్.అప్పారావు,శ్రీసాయికళానికేతన్ కూచిపూడి నాట్యమండలి వ్యవస్థాపకురాలు ఎం.పద్మరాగిణి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## అధికార 'మోసం'..వినియోగదారునికి 'భారం'

### సచివాలయఉద్యోగుల నిర్వాకంపై ఓ బాధితుడి ఆవేదన



కొయ్యూరు, ఫిబ్రవరి28, ప్రభాతవార్త

సచివాలయసిబ్బంది చేసినమోసంతో నిరాక్ష్యరాస్యుడైన ఓ అమాయకుడి నెత్తిన అదనపువిద్యుత్ భారం పడ్డ అరుదైన సంఘటనిది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని ఆడాకుల పంచాయితీ, ఆడాకుల గ్రామానికి చెందిన ముసరపు వీర్రాజు అనే కిరాణావ్యాపారి ఏడాది క్రితం తనకు కేటగిరి2 విద్యుత్‌మీటరు కావాలని కోరుతూ, రూ.4,500లు సచివాలయ అధికారులకు ముట్టజెప్పడం జరిగింది. అయితే కొన్నాళ్లతరువాత విద్యుత్‌లైన్‌మెన్, సచివాలయ డిజిటల్‌అసిస్టెంటు కలిసి బాధితుడు వీర్రాజు కిరాణాషాపుకు విద్యుత్‌మీటరు అమర్చారు. అయితే రెండురోజుల క్రితం తనిఖీలకు వెళ్లిన విద్యుత్‌శాఖాధికారులు, నిబంధనలకు విరుద్ధంగా వీర్రాజు తన షాపుకు కేటగిరి2కు బదులుగా కేటగిరి1 విద్యుత్‌మీటరు కలిగిఉన్నాడంటూ రూ.3,500లు జరిమానా విధించారు. దీనితో సచివాలయ అధికారులు చేసిన మోసంతో తాను ఆర్థికంగా భారం మోయాల్సి రావడంతోపాటు, నిందమోయాల్సి వచ్చిందని బాధితుడు వీర్రాజు వాపోతున్నాడు. ఇలాంటి అన్యాయం మరొకరికి జరక్కుండా అధికారులు చర్యలుచేపట్టాలని బాధితుడు వీర్రాజు కోరుతున్నాడు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన నారా భువనేశ్వరి

పాడేరు,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:

చంద్రబాబునాయుడు అరెస్టును తట్టుకోలేక గుండె ఆగి మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాడేరు,జి.మాడుగుల మండలాల్లో ముగ్గురు మృతి చెందారు.దీంతో మాజీ సిఎం చంద్రబాబునాయుడు సతీమణి నారాభువనేశ్వరి,ఎమ్మెల్సీ అనురాధతో కలిసి నిజం గెలవాలి అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయా కుటుంబాలను స్వయంగా వెళ్లి పరామర్శించారు.ఆయా కుటుంబాలతో మాట్లాడుతూ పార్టీ అండగా ఉంటుందని అధైర్యపడవద్దని వారిని ఓదార్చుతూ మనోధైర్యం కల్పించారు .బాదితకుటుం బాలకు ఆర్థిక సహాయాన్ని భువనేశ్వరి అందజేసారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మె ల్యేగిడ్డి ఈశ్వరి,మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి,టిడిపి రాష్ట్ర కార్యదర్శులు బొర్రా నాగరాజు,ఎంవివి ప్రసాద్,విశాఖ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు,మాజీ చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ,మాజీ ఎంపిపి బొర్రా విజయరాణి,వర్తన ముత్యాలమ్మ,మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్యదొర తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల నిర్వహణలో నిబద్ధత, సమన్వయం వుండాలి

### జిల్లా ఎన్నికల శిక్షకులు డి.ఎం. పి.జయంతి

అనకాపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

అధికారులు ఎన్నికల విధుల నిర్వహణలో నిబద్ధత, సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎన్నికల శిక్షకులు పౌర సరఫరాల జిల్లా మేనేజర్ పి.జయంతి చెప్పారు. బుధవారం కలెక్టరు కార్యాలయంలో జిల్లాలోని అధికారులకు నిర్వహిం చిన శిక్షణా తరగతులలో ఆమె మాట్లాడుతూ చిన్న పొరపాటుకు కూడా అవకాశమీయకుండా పూర్తి పార దర్శకంగా పని చేయాలన్నారు. వారికి కేటాయించిన విధులు గూర్చి క్షుణ్ణమైన అవగాహన కలిగి వుండా లన్నారు. అసెంబ్లీ స్థాయి మోనటరింగ్ టీమ్, వీడియో వీవింగ్, వీడియో సర్వేలెన్స్, స్టేటస్ సర్వెలెన్స్, అసిస్టెంట్ ఎక్సిపెండీచర్ అబ్జర్వర్, ఫ్లయింగ్ స్క్వాడ్, ఎమ్.సి.సి. టీమ్స్, సెక్టార్ అధికారులు, రూట్ అధికారులు, పోలీసు అధికారులు తమకు అప్పగించిన విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలన్నారు. నియమ నిబంధనలను పూర్తిగా ఆకళింపు చేసుకోవాలన్నారు. సందేహాలుంటే వెంటనే నివృత్తి చేసుకోవాలన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో కీలకమైన ఎన్నికల నిర్వహణను చేపట్టడం గర్వంగా భావించాలన్నారు. అనంతరం డి.పి.ఆర్.సి. జిల్లా కో-ఆర్డినేటర్ నాగలక్ష్మి ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి వివిధ విభాగాలలో నియమింప బడిన అధికారులకు విధి నిర్వహణపై వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కాలనీలోచోరీ



యలమంచిలి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో మంగళవారం అర్ధరాత్రి ఒక ఇంట్లోకి చోరీ పాల్పడినట్లు ఇంటి యజమాని బుధవారం ఫిర్యాదు చేసినట్లు టౌన్ ఎస్ఐ పాపి నాయుడు తెలిపారు. పాపి నాయుడు తెలియజేసిన వివరాలు ప్రకారం ఎన్టీఆర్ కాలనీలో ఎన్టీఆర్ కాలనీ చెందిన ఎస్. రంగనాయకులు వారి ఇంట్లో రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి వారి ఇంట్లో గల సుమారు నాలుగు తరాల బంగారం వస్తువులు, 1/2 కేజీ బరువు గల వెండి కంచాలు చోరీ జరిగినట్లు ఫిర్యాదు చేశారని, సంఘటన స్థలాన్ని పరిశీలించి క్లూస్ టీమ్‌తో వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తెలుగుదేశం జనసేన పార్టీల నుంచి వైఎస్ఆర్సిపిలోకి చేరికలు

చోడవరం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



చోడవరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ధర్మశ్రీ ఆధ్వర్యంలో టిడిపి జనసేన పార్టీల నుండి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. బుచ్చయ్యపేట మండలం మల్లం గ్రామం నుండి మువ్వల దేవుడు, బొట్ట చిన్నతల్లి, మరో 10 కుటుంబాలు కలిపి ధర్మశ్రీ వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మల్లం సర్పంచ్ శివ, గొలగాల లోవరాజు, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## సీతంలో ఘనంగా జరిగిన జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



మాధవధార, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలకు సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, కెమిస్ట్రీ ప్రొఫెసర్ డా.ఎం.శరత్ చంద్రబాబు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 జాతీయ సైన్స్ దినోత్సవ నేపథ్యమైన ఇండిజినెస్ టెక్నాలజీ ఫర్ వీక్షిత్ భారత్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథి చేతులు మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. తదనంతరం కాలేజీలోని సైన్స్ అధ్యాపకులకు జ్ఞాపికలు అందజేశారు. కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ్ రావు ముఖ్య అతిథిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మొదటి సంవత్సరం విభాగాధిపతి డా.కె.శ్రీలత, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టి.డి.వి.ఏ.నాయుడు, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేషనల్ సైన్స్ డే

నర్సీపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని సైన్స్ డిపార్టుమెంట్స్ ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జ్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్.కృష్ణ, ఐఈఏసి కో-ఆర్డినేటర్ ఆర్.రవీంద్రప్రసాద్, ఫిజిక్స్ లెక్చరర్, మిగిలిన అధ్యాపక బృందం కార్యక్రమం పాల్గొన్నారు. విద్యార్థులు తమ సృతనాత్మకను కొత్త స్వదేశి ఆవిష్కరణలకు పునాది వేయాలని అధ్యాపకులు వివరించారు. కళాశాల విద్యార్థులు చంద్రయాన్ యాత్రలు 1,2,3 పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మిగిలిన విద్యార్థులకు చక్కని ప్రదర్శన ఇవ్వడం ఈ కార్యక్రమానికి ప్రత్యేకతగా పేర్కొనవచ్చును.

## శ్రీ దుర్గ శాంతినికేన్ కిడ్స్ క్యాంపస్ నేషనల్ సైన్స్ డే ఎగ్జిబిషన్



నర్సీపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

నర్సీపట్నం శారదానగర్‌లోని శ్రీదుర్గ శాంతినికేతన్ కిడ్స్ క్యాంపస్లో బుధవారం నేషనల్ సైన్స్ డే సందర్భంగా ఎగ్జిబి షన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంనకు ముఖ్యఅతిథిగా ఆర్డీవో హెచ్ వి.జయరాం హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ పెద్ద పెద్ద నగరాలు, కళాశాలల్లో జరగాల్సిన ఇటువంటి కార్యక్రమం ఈ రోజు చిన్నారులతో ఏర్పాటు చేయడం మంచి విషయమన్నారు. చిన్ననాటి నుండే సృజనాత్మక, పర్యావరణ పరిరక్షణ, మానవ శరీరంలో ఉన్న అవయవాల ఎంతో నిర్భయంగా పిల్లలు ఎంత బాగా మాట్లాడారని, పిల్లల్లో ఇంత విజ్ఞానాన్ని నింపిన స్కూలు యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఆక్టియు జిల్లా కార్యదర్శి డి.గోపినాథ్ మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ ఇంత ఆహ్లాదకరంగా మనం చూస్తున్నామంటే ఇంత విజ్ఞానాన్ని పిల్లల్లో నింపిన స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలియజేస్తూ తక్కువ వనరులతో వనరులతో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసిన చాలా శ్రమ పడవలసి వస్తుందని, ఇవి సేకరించడానికి చాలా సమయం తీసుకుని ఇంతమందికి ఈ ఎగ్జిబిషన్‌ను సందర్శించి చిన్నారుల ఉన్న ప్రతిభను పైకి తీసుకొచ్చిన స్కూల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. 16వ వార్డు కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి మాట్లా డుతూ పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులను భాగస్వాములను చేసి కార్యక్రమాన్ని చక్కగా చేయించిన స్కూల్ యాజమాన్యాన్ని, స్కూల్ కరస్పాండెంట్ జె.శిరీషరాణి, టీచర్స్‌ను అభినం దించారు. అనంతరం స్కూల్ యాజమాన్యం ఆర్డీవో జయరాం, గోపీనాథ్, జగదీశ్వరిలకు శాలువాతో సన్మానించి మెమొంటోలు బహుకరించడం జరిగింది. స్కూల్ యాజమాన్యం పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేషనల్ సైన్స్ డే సందర్భంగా వినూత్న ప్రయోగాలు

రంపచోడవరం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



రంపచోడవరం ప్రభుత్వ శిక్షణా కళాశాలలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా సైన్స్ ఫెయిర్ నిర్వ హించడం జరిగిందని వినూత్నమయిన ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శించడం జరిగిందని కళాశాల ఛాత్రోపా ధ్యాయులు తెలిపారు. అనంతరం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల ముసురుమిల్లి, మేరీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల చినబారంగి, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల బొర్నగూడెం విద్యార్థులు కళాశాలకు ప్రాజెక్టులను వీక్షించేందుకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.చినబాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల సిబ్బంది డా.జి.భాస్కర్‌రావు, జె.వెంకటలక్ష్మి, ఏం.సామ్రాజ్యం, కారం బాపిరాజు దొర, కె.సోమశేకర్, డి.అపర్ణ, వి.సిద్ధార్థ, కె.శ్రీనుబాబు, గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల ముసురుమిల్లి ప్రధానోపాధ్యాయులు కె.ఆర్.పి.కుమార్, సిబ్బంది, మేరీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల చినబారంగి సిబ్బంది త్రిమూర్తులు పాల్గొన్నారు.

## త్వరలో జరగబోయే ఎన్నికలకు ప్రత్యేక ఏర్పాట్లు..

రంపచోడవరం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



త్వరలో జరగబోయే సర్వత్రిక ఎన్నికల కు సంబంధించిన సెక్టార్ల అధికారులు రూట్లు, పోలింగ్ బూతులలో మౌళిక సదుపాయాలు పక్కాగా ఉండాలని రంపచోడవరం సబ్‌కలెక్టర్ ఎస్. ప్రశాంత్‌కుమార్ పేర్కొన్నారు. బుధ వారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాల్లో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన రూట్లు ఎప్పటికప్పుడు పరివేక్షించే విధంగా సబ్ కలెక్టర్ సెక్టార్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ 53 రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 399 బౌలింగ్ బూతులలో 59 మంది సెక్టార్ల అధికారులను నియ మించడం జరిగిందని ఆయన తెలిపారు. సెక్టార్ అధికారులు మీకు కేటాయించిన రూట్లలో ఎప్పటిక ప్పుడు పర్యటించి రూట్ మ్యాప్‌లు అందుబాటులో పెట్టుకోవాలని ఆయన అన్నారు, సెక్టార్ అధికారులకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉన్నాయెడల మా దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్లు ఎన్‌వివి సత్యనారాయణ, శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్లు లక్ష్మణ్, ఇందిరా బాయ్, సెక్టార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

అరకులోయ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో బుధవారం జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా జరి గింది. దీనిలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌లు డా.కే.భరత్ కుమార్ నాయక్, సిహెచ్ రామ కృష్ణలు మాట్లాడుతూ సీవి రామన్ ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని నూతన ఆవిష్కరణలు దిశగా ముందుకు వెళ్లాలన్నారు. కళా శాలల వైస్ ప్రిన్సిపాల్‌లు డా.కె.పుష్పరాజు, పట్టాసి చలపతిరావులు మాట్లాడుతూ జాతీయ విజ్ఞాన దినో త్సవం ప్రాధాన్యతను, థీమ్ గురించి వివరించారు. భౌతిక శాస్త్ర అధ్యాపకులు ఎల్ఎంఎస్ గణేష్ మాట్లా డుతూ రామన్ ఫలితం గురించి సివి రామన్ ప్రతిష్టాత్మక భారతరత్న అందుకున్న తొలి విజ్ఞాన కెరటం అని కొనియాడారు. అదేవిధంగా కళాశాలలో నిర్వహించిన ఆటలు పోటీల్లో గెలుపొందని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీ కో-ఆర్డినేటర్ డా.కొండబాబు, కళాశా లల అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్ ఏజెంట్లతో సమావేశం నిర్వహించిన కెకె రాజు



విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు 48, 53 వార్డులకు సంబందించిన పోలింగ్ బూత్ ఏజెంట్లుతో సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పార్టీ మండల అధ్యక్షులు అల్లు శంకరరావు 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలి, 48వ వార్డు ఇంచార్జి నీలి రవి, జెసిఎస్ నియోజకవర్గం కన్వనర్ వసంతల అప్పారావు 48,53 వార్డు బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ టైలర్స్ డే



అగనంపూడి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

అగనంపూడిలో మోడరన్ టైలర్స్ షాప్ దగ్గర ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా కట్టుమిషన్ సృష్టికర్త విలియాస్ హో చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో న్యూ నవ్యంధ్ర టైలర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అతికినశెట్టి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ గతంలో ఎంతో వైభవముగా వున్న టైలర్ వృత్తి రేడిమెడ్ అందుబాటులో కి వచ్చిన తరువాత ఈ వృత్తికి ఆదరణ తగ్గిపోయిందని ఈ వృత్తి ద్వారా ఆదాయం చాలక టైలర్స కూడా వేరే పనులు చూసుకుంటున్నారని ప్రభుత్వాలు టైలర్స్ ను ఆదుకోవాలన్నారు. ప్రభుత్వాలు టైలర్స్ ను ఆదుకోవాలన్నారు. అగనంపూడి అభివృద్ధి కమిటీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ టైలర్స్ అందరూ ఐక్యంగా ఉండాలని అంటూ శుభాకాంక్షలు తెలియజేసి కేకు కటింగ్ చేశారు. అధ్యక్షులు తలారి శ్రీనివాస్ అధ్యక్షతన వహించి మాట్లాడుతూ టైలర్స కే ఏ అవసరం వున్న వారికి అందుబాటులో వుంటానన్నారు. రాష్ట్ర న్యా సలహా కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ సలహా దారులు తెలగారెడ్డి పుల్లయ్యనాయుడు, సీనియర్ టైలర్స్ దాసరి భాస్కరరావు, కె పోలేశరరావు,కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అప్పికొండ గంగాధర్ డి ఎం నాయుడు చెల్లరావ్ ఏ సత్యనారాయణ రాజలక్ష్మి, వరలక్ష్మిదేవి నీలిమ భవాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం

అనకాపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



ఇటీవల విధి నిర్వహణలో ప్రమాదవశాత్తూ వెన్నుముక మోకాలు విరిగి మంచానికే పరిమితమై అనారోగ్యం తో బాధపడుతూ అర్థికంగా ఇబ్బందులు పడుతున్నా సంఘం సభ్యులు గుదే అప ్పలరాజు, పద్మమార్కండేయ సేవా సంఘం సభ్యులు 20వేలు నగదు ఒక నెల రోజులకు నిత్యావసర వస్తువులను సంగ గౌరవాధ్యాక్షులు కొలిపాక అప్పారావు చేతుల మీదుగా అందించడం జరిగింది కార్యక్రమంలో శ్రీ పద్మ మార్కండేయ సేవా సంఘం ప్రతినిధులు గందొలి నిరసింహారావు వరలక్ష్మి, బేతా హానుమంత్‌రావు, దొడ్డి దేముడు, గందొలి వెంకరమణ గుదే సుశీల గజేంద్ర రావు గందోలి పైడి కొండ పచాౖ రామలక్ష్మిణ పాల్గొన్నారు.

## జిఒ నెంబర్ 16ను తక్షణమే అమలు చేయాలి

### కృతజ్ఞతలు తెలిపిన ఎయిడెడ్ స్కూల్ కరస్పాండెంట్స్

జగదాంబ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

సుదీర్ఘంగా పోరాటాలు చేస్తున్న తమకు జిఒ నెంబర్ 16 ప్రభుత్వం విడుదల చేయడం ఆనందకరమని ఎయిడెడ్ స్కూల్ కరస్పాండెంట్స్ రపతినిధులు తెలియచేసారు. ప్రైవేట్ ఎయిడెడ్ సంస్థల్లో పనిచేస్తూ ప్రభుత్వంలో గుర్తింపు పొందేందుకు ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులకు గొప అవకాశాన్ని ఇచ్చిన ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు.మంగళవారం జిఒ నెంబర్ 16ను విడుదల చేయడం ద్వారా తమ నిరీక్షణకు ఫలితం దక్కిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సమానంగా అన్ని రకాల సదుపాయాలు ద్విభాషా పాఠ్య పుస్తకాలు భోధనతో ప్రభుత్వ పాఠశాలలకు ధీటుగా అన్ని అవకాశాలు కలిగి ఉండి ఇంత వరకుప ప్రభుత్వం గుర్తించిన పాపాన పోలేదన్నారు.గడచిన 20 సంవత్సరాల నుంచి ఎదురుచూస్తు ప్రభుత్వ గుర్తింపునకు నోచుకోక ఉన్నట్టు ఉపాధ్యాయులకు ఈ జిఒ ఒక గొప్ప వరమన్నారు. ముఖ్యంగా ఎయిడెడ్ స్కూల్స్‌లో ఉండేటటువంటి ఈ పరిస్థితులకు అవగాహన చేసుకున్నటువంటి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు, ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కాగా తక్షణమే ఈ జిఒను అమలు పరిచేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

## బంధం, సహవాసంతోనే సేవాకార్యక్రమాలు సాధ్యం



జగదాంబ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



రోటరీక్లబ్ ఆఫ్ వైజాగ్ డైమండ్స్ మరో 4గురు కొత్త సభ్యులను చేర్చుకుంది. బంధం, సహవాసం ద్వారానే సేవా కార్యక్రమాల్లో మరింతగా పాల్గొనడం సాధ్యమవుతుందని అధ్యక్షుడు శశిజైస్వాల్ అన్నారు. కెజిహెచ్‌లోని అంకాలజీ విభాగం హెచ్ఒడి డాక్టర్ శిల్పా కందిపల్లి, గిగ్లెస్ ఓమ్నీ హాస్పిటల్ లోని డాక్టర్ రాజారమేష్,చిన్నపిల్లల వైద్యులు 2023-24 సంవత్సరానికి రోటరీ వొకేషనల్ ఎక్సెలెన్స్ అవార్డులతో సత్కరించారు. ఈకార్యక్రమానికి 45 మందికి పైగా సభ్యులు హాజరై పెందుర్తిలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో నీటి ప్రాజెక్టును రూ.50,000లు ప్రకటించింది. రూ.సభ్యుల నుండి పోలియో నిర్మూలనకు 1,00,000లు సేకరించారు.

## ప్రాణం పోయేంతవరకు తెలుగుదేశంలోనే ఉంటా

### మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

అనకాపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



తన ప్రాణంపోయేంతవరకు తెలుగుదేశంపార్టీలోనే ఉంటానని మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ స్పష్టంచేసారు. బుధవారం గవర పాలెంలోని పీలా క్యాంపుకార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనకాపల్లి టిడిపి కార్యకర్తలతోనే ఉంటానని, పార్టీ, చంద్రబాబు ఆదేశాలు శిరసావహించడమే తన కర్తవ్యం అన్నారు. టిడిపి కార్యకర్తలందరూ సంయమనం పాటించాలని, అపోహాలకు పోవద్దన్నారు. వైసిపి ప్రభుత్వంలో సైకో జగన్ అధికారంలోకి వచ్చిన ఐదేళ్ళ ప్రభుత్వ వైఫల్యాలపై అలుపెరుగని పోరాటంచేసి పలు కేసులను నమోదు చేసుకున్నానన్నారు. ల్యాండ్ పూలింగ్ పేరుతో సైకో జగన్ ఎమ్మెల్యే మంత్రులు పేదల భూములను లాక్కున్నారని ఆరోపించారు. ఈ ప్రభుత్వాన్ని సాగనంపడమే ధ్యేయంగా సమిష్టికృషితో టిడిపి అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు పనిచేయాలని కోరారు. మరో రెండు రోజుల్లో తమకు మంచి శుభవార్త వస్తుందని,అప్పటి వరకు తొందరపడి ఏ నిర్ణయం తీసుకోవద్దని, పార్టీ కార్యాలయం నుంచి ఆదేశాలు వచ్చాయని పీలా గోవింద అన్నారు. సమావేశంలో టిడిపినాయకులు బిఎస్ఎంకె జోగినాయు, కాయల మురళీ, సిరపల్లి సన్యాసిరావు, పచ్చికోరు రాము, షేర్ బాబిర్, మేడిశెట్టి నూకరాజు, ఉగ్గిన రమణమూర్తి, కాయల ప్రసన్న, కొణతాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## 29 నుంచి రఘు కాలేజీలో వైర్‌లెస్ యాంటినా, మైక్రోవేవ్‌లపై అంతర్జాతీయ సదస్సు

### 28న ప్రి కాన్ఫరెన్స్ వర్క్‌షాప్ భాగస్వాములవుతున్న అమెరికా సాంకేతిక నిపుణులు



విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

రఘు విద్య సంస్థల ఆధ్వర్యంలో ఈనెల 29నుంచి మార్చి 3వ తేదీ వరకు 3వ వైర్‌లెస్ యాంటినా మైక్రోవేవ్ సింపోజియం నిర్వహిస్తున్నట్లు సదస్సులో జనరల్ చైర్ డాక్టర్ పి ఎస్ ఆర్ చౌదరి తెలిపారు. రామ్‌నగర్‌లో ని సంస్థ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సదస్సు వివరాలను ఆయన వెల్లడించారు. జెఎన్‌టియూ విజయనగరం ఉపకులపతి ఆచార్య వెంకటసుబ్బయ్య ముఖ్య అతిధిగా హాజరవుతారన్నారు. ఐఈఈఈ సౌజన్యంతో ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తూమన్నారు. విమెన్ ఇన్ ఇంజనీరింగ్ ఐఈఈఈ స్టూడెంట్ యాక్టివిటీ వంటివి నిర్వహిస్తామన్నారు.రావ్ ఎస్ కన్సల్టెంట్స్ నిర్వాహకులు డాక్టర్ సుధాకర్ రావు మాట్లాడుతూ సదస్సులో 200 పరిశోధన పత్రాలను 300మంది ప్రతినిదులు సమర్పిస్తారన్నారు. నాసా జెట్ ప్రోపల్షన్ లాబరేటరీ నిపుణుడు డా. నాసిర్ చాహత్ మాట్లాడుతూ విదా ్యర్థులను భాగసా ్వములను చేస్తూ సదస్సు జరుగుతుందన్నారు.టెక్నాలజీ రంగంలో వారిని ముందుంచే దిశగా నిపుణులు స్ఫూర్తిదాయ ప్రసంగాలు ఉంటాయన్నారు.వర్క్‌సాప్ లో రావూస్ కన్సల్టెంట్స్ ఎల్ఎల్‌సి సీఈఓ డా. సుధాకరరావు కస్టమ్ మైక్రోవేవ్స్ సిటీఓ డాక్టర్ స్పిన్సి లీయో, నాసా మైక్రోవేవ్ ఇంజనీర్ డాక్టర్ పావ్‌లో ఫోకార్డీ నాసా నుంచి డాక్టర్ నాసీర్ చాహుత్, డా గుప్త, డాక్టర జొనాధన్ సాడిర్ ఆర్ఎఫ్ ఏంటినా ప్రాడక్ట్ మేనేజర్ అభిషేక్ తివారి,డాక్టర్ శివ్‌నారాయణ, ఎన్ఎస్‌టిఎల్ శాస్త్రవేత్త డా. సిహెచ్ అనీల్‌కు మార్ తదితరులు పాల్గొంటారు. ప్రత్యేక ప్రసంగాలు నైపుణ్య శిక్షణ అందిస్తారు. ప్రాథమిక విశ్లేషణ డిజైన్ సాఫ్ట్‌వేర్ హార్డ్‌వేర్‌ల తయారీ పరీక్షకు ప్రామాణిక అర్హతలు అంతరిక్ష భౌగోళిక అనువర్తనాల కోసం యాంటెన్నాల ఉపయోగించడం తదితర అంశాలను వర్క్‌షాప్‌లో నిపుణులు వివరిస్తారని తెలిపారు.

## ప్రపంచ టైలర్స్‌డే



విశాఖసిటీ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

ప్రపంచ టైలర్స్‌డే ను మునగపాక మండలం టీ.సిరసపల్లి లో టైలర్స్ అందూ కలసి బుధవారం తోటి టైలర్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా టి.సిరసపల్లి గ్రామ సర్పంచ్ మద్దాల నాగఅప్పారావు పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ముందుగా టైలర్స్‌అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఆధునిక ప్రపంచంలో సాంప్రదాయ దర్జీలకు బ్రతుకుభారం అవుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరికి ఆధుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టైలర్స్ పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఆళ్ల వెంకటరావు, కార్యదర్శి పి.శివాజీ, కోశాధికారి ఏ.శివ, కె.వెంకటలక్ష్మి,ఎం.మల్లేశమ్వరరావు తదితరులు పాల్గోన్నారు.


ఇండియన్ బ్యాంక్ ఇండియన్ బ్యాంక్
విశాఖపట్నం శాఖ
30-9-3, శారదా వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం, ఫోన్.0891-2568910

స్వాధీనత ప్రకటన

రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు / హామీదారులు: 1. శ్రీ కానుమిల్లి రామినీడు,** తండ్రి : వెంకటరావు, ఎమ్ఐజి-106, సుజాత నగర్, చిన్న ముషిడివాడ, పెందుర్తి, విశాఖపట్నం - 530051 **(ఋణగ్రహీత & తనఖాదారు). 2. శ్రీమతి కానుమిల్లి త్రిష,** భర్త : రామినీడు, ఎమ్ఐజి-106, సుజాత నగర్, చిన్న ముషిడివాడ, పెందుర్తి, విశాఖపట్నం - 530051 **(హామీదారు). 3. శ్రీమతి కానుమిల్లి వీర వెంకట లక్ష్మి,** భర్త : వెంకటరావు, ఎమ్ఐజి-106, సుజాత నగర్, చిన్న ముషిడివాడ, పెందుర్తి, విశాఖపట్నం - 530051 **(హామీదారు & తనఖాదారు)** వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.23,79,146/-** (అక్షరాల ఇరవై మూడు లక్షల డెబ్బై తొమ్మిది వేల నూట నలభై ఆరు రూపాయలు మాత్రమే) మరియు అంగీకరించిన రేటు ప్రకారం వడ్డీ మరియు డిమాండ్ నోటీసు తేదీ నుండి ఈ తేదీ వరకు ఛార్జీలు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.06-12-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.23-02-2024న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.21.02.2024** నాటికి **రూ.23,44,179/-** (అక్షరాల ఇరవై మూడు లక్షల నలభై నాలుగు వేల నూట డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా ఆస్తులు - షెడ్యూలు

**ఐటమ్ నెం.1:** పశ్చిమ గోదావరి జిల్లా, తణుకు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ ఆఫ్ జాయింట్ రిజిస్ట్రార్, తణుకు మండలం, కె. సావరం గ్రామం, ది టీచర్స్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ, ప్లాట్ నెం.45 వద్ద ఆర్.ఎస్.నెం.13/10 లోని 288.00 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు:** ప్లాట్ నెం.46, **పడమర :** ప్లాట్ నెం.44, **దక్షిణం :** ప్లాట్ నెం.56, **ఉత్తరం :** 18 అ॥ల సొసైటీ రోడ్డు.

**శ్రీమతి కె. వీర వెంకట సుబ్బలక్ష్మి గారికి చెందిన ఆస్తి.**

**ఐటమ్ నెం.2:** విశాఖపట్నం, పెందుర్తి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, జివిఎమ్‌సి పరిధిలో, పెందుర్తి గ్రామం, సాధు మఠం, లయోలా కాలేజ్ దగ్గర, వుడా ఆమోదం పొందిన ఎల్‌పి. నెం. 17/2006 ప్రకారం గల ప్లాట్ నెం.45 వద్ద ఆర్.ఎస్.నెం.77/1బి, 2బి & 3బి లోని 206.00 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు:** లే అవుట్ ప్రహరీ గోడ, **పడమర :** ప్లాట్ నెం.46, **దక్షిణం :** ప్లాట్ నెం.44, **ఉత్తరం :** 40 అ॥ల వెడల్పు రోడ్డు.

**శ్రీ కానుమిల్లి రామినీడు గారికి చెందిన ఆస్తి.**

తేది : 23-02-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖ


## గీతంలో జాతీయ సైన్స్ దినోత్సవం

విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



విజ్ఞాన శాస్త్ర పరిశోధనలు దేశ ఆర్థిక ప్రగతికి కీలకమైనవని సైన్స్ అభ్యసించే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని బాబా అణుశక్తి పరిశోధన కేంద్రం విశ్రాంత శాస్త్ర వేత్త గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశిష్ట ప్రొఫెసర్ బి వి ఆర్ టాటా పేర్కొన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అధ్వర్యంలో బుధవారం ఏర్పాటైన కార ్యక్రమంలో సర్ సివిరామన్ విగ్రహం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి ఆయన ప్రసంగించారు. ప్రభుత్వం నూతన విజ్ఞాన శాస్త్రాలైన బయెటెక్నాలజీ నానోటెక్నాలజీ వంటివి ప్రొత్సాహించడానికి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసిందన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె వేదవతి మాట్లాడుతూ సైన్స్ విజ్ఞాన వ్యాప్తికి గీతం విశేష కృషి చేస్తోందని తెలిపారు. ఆధునాతన కోర్సులతో పాటు వివిధ విజ్ఞాన శాస్త్రాలలో పరిశోధనలు చేపడుతున్నామని వెల్లడించారు. బాబా అణుశక్తి పరిశోధన కేంద్రం (బార్క్) విశ్రాంత శాస్త్రవేత్త గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశిష్ట ప్రొఫెసర్ రవికుమార్ మాట్లాడుతూ శాస్త్రవిజ్ఞాన రంగంలో దేశం క్రమేపి బలోపేతం అవుతోందని కృత్రిమ మేధ వంటి నూతన అంశాలలో సహితం భారత శాస్త్రవేత్తలు స్వదేశీ పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయాలని నూతన ఆవిష్కరణలను ప్రపంచానికి పరిచయం చేయడంలో వెనుకడుగు వేయరాదన్నారు. పరిశోధన అభివృద్ధి ఫలితాలను సమాజానికి బదలాయించడంలో మరింత శక్తి వంతంగా కృషి చేయాలని సూచించారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఇండియన్ ఫిజిక్స్ అసోసియేషన్ (ఐపిఎ) విశాఖ శాఖ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో క్యాంటమ్ ఇన్ఫర్మెషన్ సైన్స్ అండ్ టెక్నాలజీ అనే అంశంపై నిపుణులతో ప్రసంగాలను ఏర్పాటు చేసింది నేషనల్ ఫిజికల్ లేబోరేటరి (న్యూఢిల్లీ) డైరెక్టర్ ప్రొఫెసర్ అచెంట వేణుగోపాల్ కలకత్తలోని క్వాంటమ్ ఎకోసిస్టమ్స్ అండ్ టెక్నాలజీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా డైరక్టర్ ప్రొఫెసర్ అరుణ్ కె పతి హాజరై కీలకోపన్యాసాలు చేశారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో వికసిత భారత్ కోసం దేశీయ సాంకేతిక పరిజ్ఞానం అనే అంశంపై అధ్యాపకులకు నిర్వహిస్తున్న రెండు రోజుల ఫ్యాకల్టీ దవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డిపి) కు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ, ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన డిగ్రీ కళాశాలల నుంచి అధ్యాపకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. బయోటెక్నాలజీ విభాగం అధిపతి డాక్టర్ పి కిరణ్మయి. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అవిజిత్ భౌమిక్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్ కుమార్ లు బయోటెక్నాలజీ రంగంలో నూతన ఆవిష్కరణలపై అవగాహన కల్పించారు శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె వేదవతి సర్టిఫికెట్‌లను అందజేశారు. కార్యక్రమంలో వివిధ విభాగా అధిపతులు శాస్త్రవేత్తలు సీనియర్ ప్రొఫెసర్ లు అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన వేలాది జంతువులకు 'వంతారా' పునరావసం

జగదాంబ, ఫిబ్రవరి 28, ప్రభాతవాం

రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ తనయుడు అనంత్ చిన్న కుఆరుడు అనంత్ అంబానీ ప్రీ-వెడ్డింగ్ వేడుకలు మార్చి 1 నుండి జామ్‌నగర్‌లో ప్రారంభం కానున్నాయి. ఈ వేడుకల మధ్య జంతువుల పునరావాసానికి అంకితమైన 'వంతారా' ప్రాజెక్ట్‌ను అనంత్ అంబానీప్రారంభించారని ఆ సంస్థ విశాఖ ప్రాంతీయ ప్రతినిధి తెలిపారు. కాంప్లెక్స్ లోనిగ్రీన్‌బెల్ట్‌లో వంతా రాకోసం మూడు వేల ఎకరాల భూమిని కేటాయించారన్నారు.ఈ ప్రాంతం పచ్చని అడవిలా అభివృద్ధి చెందిందన్నారు. దేశంలోనే జంతువులకోసం ప్రత మొట్టమొదటి కార్యక్రమంగా అంకితం చేసిన మొట్ట మొదటి కార్యక్రమం 'వంతారా' అ ని,ఈ ప్రాజెక్ట్‌లో ఇప్పటివరకు 200 ఏనుగులతో సహా వేలాది జంతువులను రక్షించారన్నారు. వీటిలో అన్ని రకాల జంతువులు, పక్షులు, సరీసృపలు ఉన్నాయి. ఖడ్గమృగం, చిరుతపులుల, మొసళ్ళతో సహా అనేక జాతులు కూడా పునరావాసం పొందాయి.భారత్ నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా గాయపడిన లేదా నిర్లక్ష్యానికి గురైన జంతువులను ఇక్కడికి తీసుకొచ్చి వాటి ని పూర్తిగా సంరక్షిస్తున్నారని చె ప్పారు.


ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
డి.నెం.50-40-1/1, పి & టి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం - 530013.
ఫోన్ నెం. 0891-2573432, E-mail: acub.sdbr@gmail.com

రూల్ 8(1) ప్రకారం **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్థుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద **ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, సీతమ్మధార బ్రాంచ్, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు,సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుకోవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసులు జారీ చేసిన తేది నుండి 60 రోజులలోపు ఆ నోటీసులలో పేర్కొనబడిన మొత్తములను మరియు వాటిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా క్రింద పేర్కొనబడిన ఋణగ్రహీతలను కోరుతూ దిగువ ఉదహరించిన తేదీలలో డిమాండ్ నోటీసులను జారీచేశారు.

ఋణగ్రహీతలు సొమ్మును సదరు సమయములోపుగా తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానికానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు నిబంధనలోని నిబంధనలు 8 చదువుకోవల్సిన సదరు చట్టం సెక్షన్13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు క్రింద సూచించిన తేదీలలో దిగువ వివరించిన **ఆస్తులను నిర్మాణాత్మక స్వాధీనత తీసుకున్నారు.**

ముఖ్యంగా ఋణగ్రహీతలు/ తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తులకు సంబంధించిన ఏవిధమైన లావాదేవీలైనా వారి పేర్ల ఎదురుగా పేర్కొనబడిన బాకీల మొత్తములకు మరియు వానిపై వడ్డీకి మరియు ఇతర ఖర్చులు **ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, సీతమ్మధార బ్రాంచ్, విశాఖపట్నం** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీతల పేర్లు మరియు చిరునామా

1 ఎ) ఋణగ్రహీత పేరు చిరునామా: **1. శ్రీ సమ్మెట్ల వెంకటేష్,** తండ్రి : సమ్మెట్ల సన్యాసిరావు (లేటు), డి.నెం.50-90-22/2, శాంతిపురం, సీతంపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530016. **2. మజ్జి వనిత,** భర్త : మజ్జి సమ్మెట్ల వెంకటేష్, డి.నెం.50-90-22/2, శాంతిపురం, సీతంపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530016. **(సీతమ్మధార బ్రాంచ్ - MORTPUR ఖాతా నెం.39)**
బి) బకాయిపడిన సొమ్ము : **తేది.13-11-2023** నాటికి **రూ.25,04,480/-**(అక్షరాల ఇరవై ఐదు లక్షల నాలుగు వేల నాలుగు వందల ఎనభై రూపాయలు మాత్రమే) + **తేది.14.11.2023** నుండి తదుపరి వడ్డీ, సంభవనీయ ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఏవైనా చెల్లింపులు ఉన్నచో తీసివేయబడును)
సి) డిమాండ్ నోటీసు తేది : 21-11-2023 స్వాధీనత నోటీసు తేది : 23-02-2024.
డి) స్థిరాస్తి వివరములు : పార్ట్-1: హైపోథికేషన్‌లో ఉన్న చరాస్తులు.
**పార్ట్-2 : ఐటమ్ నెం.1:** విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం ఎస్ఆర్‌ఓ, జివిఎమ్‌సి పరిధిలో, రేసువానిపాలెం గ్రామం, పట్టా నెం.1363, ఎస్.నెం.32/3, మధురానగర్ ఏరియా లోని 168 చ॥గ॥లు లేదా 140.46 చ॥మీ॥ల ఇంటి స్థలంలో డోర్ నెం.50-85-13, అసెస్మెంట్ నెం.1086111268, ఎలక్ట్రిక్ సర్వీస్ నెం. 112311D032 130075 మరియు 112311D032 036626 మరియు క్రింది అంతస్తు నందు 1000 చ॥అ॥లు మరియు మొదటి అంతస్తు నందు 1000 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియాతో గల ఇంటి యావత్తు ఆస్తి. **హద్దులు : ఉత్తరం :** 10 అ॥ల రోడ్డు - 30.9" లేదా 09.37 మీ॥లు, **దక్షిణం :** 30 అ॥ల రోడ్డు - 32.9' లేదా 09.98 మీ॥లు, **తూర్పు :** చొప్పా వెంకయ్య గారి ఇల్లు - 52.0" లేదా 15.84 మీ॥లు, **పడమర :** కర్రి రమాదేవి గారి ఇల్లు - 44.6" లేదా 13.56 మీ॥లు.,
ఈ షెడ్యూలు ఆస్తిలో 56 చ॥గ॥లు లేదా 46.82 చ॥మీ॥ల విస్తీర్ణం గల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంలో మొత్తం క్రింది అంతస్తు ఆర్‌సిసి స్లాబ్‌డ్ ఇల్లు 1000 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా మరియు ఎలక్ట్రిక్ సర్వీస్ నెం.112311D032 036626 తో కలదు. **హద్దులు: ఉత్తరం :** 10 అ॥ల రోడ్డు, **దక్షిణం :** 30 అ॥ల రోడ్డు, **తూర్పు :** చొప్పా వెంకయ్య గారి ఇల్లు, **పడమర :** కర్రి రమాదేవి గారి ఇల్లు.

2 ఎ) ఋణగ్రహీత పేరు చిరునామా: **1. శ్రీమతి తాసుబిల్లి పద్మావతి,** భర్త : తాసుబిల్లి రవి కుమార్, డి.నెం.57-25-8/1, తుమ్మాడపాలెం, కంచరపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530008. **2. శ్రీ తాసుబిల్లి రవి కుమార్,** తండ్రి : తాసుబిల్లి కనకరాజు, డి.నెం.57-25-8/1, తుమ్మాడపాలెం, కంచరపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530008. **3. శ్రీ తాసుబిల్లి సాగర్ కుమార్,** తండ్రి : తాసుబిల్లి కనకరాజు, డి.నెం.57-25-8/1, తుమ్మాడపాలెం, కంచరపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530008. **4. శ్రీనివాసరావు,** తండ్రి : టి. ముత్యాలు, డి.నెం.40-1-24/186, కైలాష్‌పురం, మధుసూదన్ నగర్, బస్టాప్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530008. **(సీతమ్మధార బ్రాంచ్ - MORTLN ఖాతా నెం.58)**
బి) బకాయిపడిన సొమ్ము : **తేది.13-11-2023** నాటికి **రూ.8,69,148/-**(అక్షరాల ఎనిమిది లక్షల అరవై తొమ్మిది వేల నూట నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + **తేది.14.11.2023** నుండి తదుపరి వడ్డీ, సంభవనీయ ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఏవైనా చెల్లింపులు ఉన్నచో తీసివేయబడును)
సి) డిమాండ్ నోటీసు తేది : 21-11-2023 స్వాధీనత నోటీసు తేది : 23-02-2024.
డి) స్థిరాస్తి వివరములు : పార్ట్-1: హైపోథికేషన్‌లో ఉన్న చరాస్తులు.
**పార్ట్-2 :** విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం ఎస్ఆర్‌ఓ, జివిఎమ్‌సి పరిధిలో, కాపరాద గ్రామం, పట్టా నెం.3, ఎస్.నెం.60/15, తుమ్మాడపాలెం లోని 122 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో తూర్పు వైపునన 40.44 చ॥గ॥లు లేదా 33.813 చ॥మీ॥ల భూమి అందు డోర్ నెం.57-25-8/1, అసెస్మెంట్ నెం.1086251 మరియు ఎలక్ట్రిసిటీ సర్వీస్ నెం.53864 మరియు 364 చ॥అ॥లతో గల ఆర్‌సిసి భవనం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** 3 అ॥ల ఉమ్మడి దారి, ఆ తరువాత స్వర్ణలత గారి ఇల్లు, **దక్షిణం :** 9 అ॥ల ఉమ్మడి దారి, ఆ తరువాత గోవిందమ్మ గారి ఇల్లు, **పడమర :** ఈ ఆస్తికి మరియు హక్కుదారుల ఆస్తికి మధ్య గల ఉమ్మడి గోడ, **ఉత్తరం :** జామి జగ్గారావు గారి ఇల్లు.**కొలతలు : తూర్పు నుండి పడమర :** 14" లేదా 4.26 మీ॥లు, **ఉత్తరం నుండి దక్షిణం :** 26" లేదా 7.92 మీ॥లు.,

3 ఎ) ఋణగ్రహీత పేరు చిరునామా: **1. శ్రీమతి చింతకాయల శివ కుమారి,** భర్త : చింతకాయల ఆనందరావు, డి.నెం.22-24-10, బుక్కా వీధి, కనకమహాలక్ష్మి గుడి, చెంగల రావు పేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530001. **2. శ్రీ చింతకాయల ఆనందరావు,** తండ్రి : సిహెచ్. చిన్నారావు, డి.నెం.22-24-10, బుక్కా వీధి, కనకమహాలక్ష్మి గుడి, చెంగల రావు పేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530001. **(సీతమ్మధార బ్రాంచ్ - MORTPUR ఖాతా నెం.2)**
బి) బకాయిపడిన సొమ్ము : **తేది.13-11-2023** నాటికి **రూ.50,72,932/-**(అక్షరాల యాభై లక్షల డెబ్బై రెండు వేల తొమ్మిది వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) + **తేది.14.11.2023** నుండి తదుపరి వడ్డీ, సంభవనీయ ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఏవైనా చెల్లింపులు ఉన్నచో తీసివేయబడును)
సి) డిమాండ్ నోటీసు తేది : 21-11-2023 స్వాధీనత నోటీసు తేది : 23-02-2024.
డి) స్థిరాస్తి వివరములు : పార్ట్-1: హైపోథికేషన్‌లో ఉన్న చరాస్తులు.
**పార్ట్-2 :** విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, విశాఖపట్నం, మార్కెట్ యార్డ్ టౌన్ సర్వే నెం.528, బ్లాక్ నెం.17, వార్డు నెం.26, వుడ్ యార్డ్ వీధి వద్ద 700 చ॥గ॥లు లేదా 585.29 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 35 చ॥గ॥లు లేదా 29.264 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంలోని "నీలా కృష్ణ ప్లాజా" స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో మరియు మొదటి అంతస్తు నందు ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం.112101 B200 315454, మున్సిపల్ ప్రాపర్టీ ట్యాక్స్ అసెస్మెంట్ నెం. 100000/40169, సమీప డోర్ నెం.26-14-297/2, 1025 చ॥అ॥ల బిల్టప్ ఏరియాతో గల ఫ్లాట్ నెం.202 యావత్తు ఆస్తి. **మొత్తం 700 చ॥గ॥ల స్థలమునకు హద్దులు : తూర్పు :** కన్సర్వెన్సీ లేన్, **దక్షిణం :** ఈ ఆస్తికి మరియు శ్రీ గరుడ విశ్వేశ్వరరావు గారి ఆస్తికి మధ్య గల ఉమ్మడి గోడ, **పడమర :** వుడ్ యార్డ్ వీధి, **ఉత్తరం :** శ్రీమతి చక్కా దమయంతి మరియు శ్రీ వంకాయల ఆంజనేయులు గారి ఆస్తి. **మొదటి అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.202 హద్దులు: తూర్పు :** లిఫ్ట్ కొంత భాగం మరియు ఓపెన్ స్పేస్ కొంత భాగం, **దక్షిణం :** ఓపెన్ స్పేస్, **పడమర :** ఓపెన్ స్పేస్, **ఉత్తరం :** కామన్ కారిడార్.

తేది:23-02-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి.,



बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
బ్యాంక్ ఆఫ్ బరోడా
ఎం.వి.పి.కాలనీ బ్రాంచ్, విశాఖపట్నం-530017

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

ఋణగ్రహీత: (1) శ్రీ రామకృష్ణ గండి, తండ్రి : లేటు జి. రామచంద్రుడు, సమీప డి. నెం.1-1-49/2, ఎస్.నెం.165, ప్లాట్ నెం.10 భాగం, చిన్నముషిడివాడ గ్రామం, ప్రశాంతి నగర్ ఏరియా, డివిజన్ నెం.70, జోన్-6, పెందుర్తి మండలం, జివిఎమ్‌సి, విశాఖపట్నం - 530047. **(2) శ్రీమతి గండి లక్ష్మి (సహ-ఋణగ్రహీత),** భర్త : లేటు జి. రామచంద్రుడు, సమీప డి. నెం.1-1-49/2, ఎస్.నెం.165, ప్లాట్ నెం.10 భాగం, చిన్నముషిడివాడ గ్రామం, ప్రశాంతి నగర్ ఏరియా, డివిజన్ నెం.70, జోన్-6, పెందుర్తి మండలం, జివిఎమ్‌సి, విశాఖపట్నం - 530047.
**విషయము: బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎమ్‌విపి కాలనీ బ్రాంచి, మీకు మంజూరు చేసిన క్రెడిట్ సహాయం - హౌసింగ్ లోన్ - 26170600023019 & కోవిడ్ పర్సనల్ లోన్ - 26170600022870 ఫెసిలిటీ యొక్క అసలు మరియు వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా **తేది.07-02-2024న** మీకు తిరుగురసీదులతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు నోటీసు మీరు సదరు చిరునామాలో లేనందున / తీసుకోనందున మరియు తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు రసీదులు వచ్చినందున ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది : మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.29-01-2024** నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్‌పిఎ) పరిగణింపబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తం **రూ.21,60,362.96 పై** (అక్షరాల ఇరవై ఒక్క లక్షల అరవై వేల మూడు వందల అరవై రెండు రూపాయల తొంభై ఆరు పైసలు మాత్రమే) + **అన్‌సర్వీస్డ్ వడ్డీ రూ.42,449.44/- + తేది.29-01-2024 నుండి వర్తించని వడ్డీ** మరియు లీగల్ ఛార్జీలు, ఇతర ఛార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.

స్థిరాస్తి వివరములు:

విశాఖపట్నం - 530047, జివిఎమ్‌సి, పెందుర్తి మండలం, జోన్-6, డివిజన్ నెం.70, ప్రశాంతి నగర్ ఏరియా, చినముషిడివాడ గ్రామం, ప్లాట్ నెం.10, ఎస్.నెం.165, నెం.1-1-49/2 వద్ద 144.44 చ॥గ॥ల పడమర భాగంలో 288.88 చ॥గ॥ల విస్తీర్ణం గల ఇంటి యావత్తు ఆస్తి శ్రీ గండి రామకృష్ణ, తండ్రి : లేటు జి.రామచంద్రుడు & శ్రీమతి గండి లక్ష్మి, భర్త : లేటు జి.రామచంద్రుడు గార్ల పేరున కలదు. **హద్దులు: ఉత్తరం :** 20 అ॥ల రోడ్డు, **దక్షిణం :** 40 అ॥ల రోడ్డు, **తూర్పు :** ఇతరులకు అమ్మిన ఆస్తి, **పడమర :** ప్లాట్ నెం.9.

తేది : 28-02-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా


## గీతం బెంగళూరు ప్రాంగణంలో మూర్తి ల్యాబ్స్ ప్రారంభం



విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బెంగళూరు ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మల్టీడిసిప్లినరీ యూనిట్ ఆఫ్ రీసెర్చి ఆన్ ట్రాన్‌సలేషనల్ ఇనిషియేటివ్స్ (మూర్తి) పరిశోధన కేంద్రాన్ని ప్రముఖ వైమానికి రంగ నిపుణుడు పద్మశ్రీ అవార్డు గ్రహీతీ డాక్టర్ కోటా హరినారాయణ, చెన్నైలోని అమెరికన్‌కాన్సులేట్ జనరల్ క్రిస్టోఫర్ డబ్ల్యు హోడ్జస్ లతో కలిసి వైస్ ఛాన్సలర్ దయానంద సిద్దపట్టం బుధవారం ప్రారంభించారు. వివిధ పరిశ్రమలు గీతం బెంగళూరు ప్రాంగణం చుట్టూ తమ కార్యకలాపాలను విస్తరిస్తున్నాయని ఈ నేపధ్యంలో గీతం మూర్తి పరిశోధన కేంద్రం పరిశ్రమలతో కలిసి వారిఅవసరాలకు తగిన విధంగా 13అంశాలపై పెద్దఎత్తున పరిశోధన ప్రయోగ శాలలు నెలకొల్పుతోందని వైస్ ఛాన్సలర్ తెలిపారు. బెంగళూరు ప్రాంగణంలోని మూర్తి పరిశోధన కేంద్రం డ్రోన్ టెక్నాలజీ సాయిల్ రీసెర్చి జియో స్పేషియల్ రీసెర్చి స్మార్ట్ ఎగ్రికల్చర్ రీసెర్చి నానో సెన్సార్ ఫోటోనిక్స్ బయోసెన్సార్ రీసెర్చి సాఫ్ట్ వేర్ డిఫైన్ వెహికల్ రీసెర్చి ఆప్లైడ్ ఎలక్ట్రోమాగ్నటిక్ రీసెర్చి 3డి ప్రింటింగ్ డిజైన్ రీసెర్చి అల్జీబ్రా జియోమెట్రీ రీసెర్చి క్వాంటమ్ ఇన్ఫోకామ్ రీసెర్చి నెక్స్ట్ జనరేషన్ కనెక్టివిటీ రీసెర్చిలకు సంబందించి పరిశోధనలు చేపట్టనున్నట్లు వైస్ ఛాన్సలర్ తెలిపారు. గీతంలో పరిశోధకులుగా (పిహెచ్‌డి ప్రవేశం పొందే వారిలో ప్రతిభ గలవారిని గుర్తించి మూర్తి ఫెలోషిప్ ను సహితం అందజేస్తున్నామని ఆయన తెలిపారు గీతం పరిశోధనలకు ఇస్తు న్న ప్రాధాన్యతను డాక్టర్ కోటా హరినారాయణ అమెరికన్ కాన్సులేట్ జనరల్ క్రిష్టోఫర్ డబ్ల్యు హోడ్జస్ అభినం దించారు.కార్యక్రమంలో గీతం బెంగళూరు ప్రాంగణం ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె ఎన్ ఎస్ ఆచార్య పాల్గొన్నారు.

## ప్రముఖ ఉర్థూకవి గుల్జార్‌కు అభినందనలు

జగదాంబ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

ప్రముఖ ఉర్థూకవి హిందీ సినిమా సీనియర్ దర్శకుడు 90ఏళ్ళ గుల్జార్‌కు 2023 జ్ఞానపీఠ్ అవార్డుప్రకటించిన సదర్భాన్ని పురస్కరించుకుని ఆయన గౌరవార్థం అభినందనలు తెలపడానికి వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం విశాఖ పౌరగ్రంధాలయం హాల్లో సమావేశాన్ని నిర్వహించారు. తొలుత అభినందనలు తెలుపుతూ కేక్‌కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. కార్యదర్శి నరవప్రకాశరావు మాట్లాడుతూ గుల్జార్ హిందీ సినిమాలో ప్రముఖ స్థానం దక్కిందన్నారు. హిందీ సినిమా పరిశ్రమలో స్వయంకృషితో ఎలాంటి అండా లేకుండా ఇంతటి ఉన్నత శిఖరాలకు అధిరోహించిన వ్యక్తి అని కొనియాడారు. ఆయనరాసిన పాటలు,మాటలు దర్శకత్వంవహించిన హిందీ సినిమాలు ఆణిముత్యాలు అని సామాజిక భాధ్యతగా సినిమాలో విలువలు నెలకొల్పి చేసిన కృషి మరువలేని దన్నారు.ఈ సమావేశంలో బి.చిన్నారావు,హుస్సేన్,చట్టాబాబురావురెడ్డి,డాక్టర్ గునేశ్వరబాబ్జీ,మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## అవును... వీళ్లు టిక్కెట్ కోసం ఏడ్చారు...

అనకాపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

అనకాపల్లి చరిత్రలో టిక్కెట్ కోసం నాయకులు కన్నీళ్లు పెట్టుకున్న దాఖలాలు లేవు. ఇపుడు జరగనున్న కీలకమైన ఈ ఎన్నికల్లో అనూహ్యమైన సంఘటనలు జరుగుతున్నాయి. ఒకరూ, ఇద్దరు కాదు ఏకంగా ముగ్గురు పెద్ద నాయకులు కన్నీళ్లు పెట్టుకుని కలకలం సృష్టించారు. గుడివాడ అమర్ (వైసీపీ), పీలా గోవింద సత్యనారాయణ (తెలుగుదేశం), పరుచూరి భాస్కరరావు (జనసేన) ఆ ఎన్నికల్లో టిక్కెట్ ఆశించడమే కాదు ఖచ్చితంగా తమదే అనే ఆత్మ విశ్వాసంతో ఉన్నారు. ఎవరికి వారే తమ ప్రచారాలను కూడా చేసుకున్నారు. మూడూ కీలకమైన పార్టీలే. ఆయా పార్టీల్లో వీరే కీలక వ్యక్తులు కనుక వీరికే టిక్కెట్లని అంతా భావించారు. అయితే ఆయా పార్టీల అధినేతలు వీళ్లకి అనూహ్యంగా రూలక్ ఇచ్చిన విషయం తెలిసిందే. పార్టీలో సభ్యత్వం కూడా లేని వ్యక్తులకు పిలిచి మరీ టిక్కెట్లు ఇచ్చి సీనియర్లు అయిన వీరికి మొండిచేయి చూపించి. దీంతో వీళ్లు భావోద్వేగానికి గురై కన్నీళ్లు పెట్టుకున్నారు. వీరి కన్నీటి కథలు ఏంటో చూద్దాం...

### అమర్ కొంపముంచిన భూ కుంభకోణాలు...

గుడివాడ మంత్రి అయ్యాక నియోజకవర్గంలో భూ దందాలు పెరిగాయి. కశింకోట మండలం, విస్సన్న పేట భూముల వ్యవహారం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. అధికారం చేపట్టగానే అనకాపల్లి మండలం, బీఆర్టీ కాలనీ వద్ద సుమారు 60ఎకరాల భూమిని చదును చేసి కబ్జాకు ప్రయత్నించారనే ఆరోపణలు ఉన్నాయి. అమర్ మంత్రి అయ్యాక తుమ్మపాల సహకార చక్కెర కర్మాగారం మూతపడింది. ఫ్యాక్టరీకి చెందిన విలువైన ఆస్తులను అమర్ అనుచరులు కబ్జాలు చేసారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో అమర్ పట్ల నియోజకవర్గంలోని ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయిన నేపధ్యంలో జగన్ టిక్కెట్ ఇవ్వలేదు. రాజకీయాలకు పూర్తిగా కొత్త అయిన కశింకోట మండలంకు చెందిన మలసాల భరత్‌ను అభ్యర్థిగా ప్రకటించారు. ముఖ్యమంత్రికి కీలకమైన అనుచరుడిగా ఉన్నందున ఆయన ఈ భూ దందా లను చూసీ చూడనట్లు పోతారని అమర్ అనుకున్నారు. అక్కడే కాదు ఎక్కడా టిక్కెట్ కేటాయించక పోవడంతో అమర్‌కు భావోద్వేగంతో కన్నీళ్లు వచ్చాయి.

### పీలా కొంపముంచిన వర్గ విభేదాలు?

మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద తెలుగు దేశం పార్టీలో అడుగు పెట్టిన వరకూ ఆ పార్టీలో గ్రూపులు, వర్గాలు లేవు. ఎమ్మెల్యేగా గెలిచాక సొంత అనుచరవర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం, సీనియర్లను విస్మరించడంతో గ్రూపులకు తెరలేచింది. జిల్లా పార్టీ అధ్యక్షుడు బుద్ద నాగజగదీష్, పీలా గోవింద వర్గపోరు చంద్రబాబు వరకూ వెళ్లడం, ఆయన పలుమార్లు మందలించడం జరిగింది. అయినా పరిస్థితిలో మార్పు రాలేదు. పార్టీ కార్యక్రమాలు విడివిడిగా చేయడం మొదలుపెట్టారు. పీలాకు టిక్కెట్ ఇస్తే జగదీష్ వర్గీయులు పని చేసే పరిస్థితి కనిపించలేదు. ఇదిలా ఉండగా మాజీమంత్రి దాడి వీరభద్రరావు తిరిగి సొంత గూటికి చేరుకోవడంతో పార్టీలో మూడు గ్రూపులు తయారయ్యాయి. పార్టీలోకి తిరిగి వచ్చిన దాడికి టిక్కెట్ ఇస్తే పీలా గోవింద అలక పాన్పు ఎక్కుతారు. ఈ తలనొప్పి అంతా ఎందుకని పొత్తులో భాగంగా అనకాపల్లిని జనసేనకు కట్టబెట్టేశారు. జనసేన మాజీమంత్రి కొణతాల రామకృష్ణకు టిక్కెట్ ఖరారు చేయడంతో పీలా భావోద్వేగంతో కన్నీరు కార్చారు.

### బలి పశువుగా మారిన పరుచూరి...

సామాజిక సమీకరణల లెక్కలకు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పరుచూరి భాస్కరరావు బలి అయ్యారు. కమ్మ సామాజిక వర్గంలో నేను పుట్టడమే నేరమా అంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి పరుచూరి తన సొంత నిధులతో కార్యక్రమాలు చేస్తూ వచ్చారు. గత ఎన్నికల్లో బరి లోకి దిగి ఓడిపోయారు. అప్పటితో పోల్చుకుంటే ఇపుడు నియోజకవర్గంలో పార్టీ బలోపేతమైంది. పైగా తెలుగు దేశంతో పొత్తు కుదరడంతో పరుచూరి ఆనందానికి అవధులు లేకపోయాయి. జనవరి 18న అధికారికంగా ప్రకటిస్తానని పరుచూరికి పవన్ కళ్యాణ్ మాట కూడా ఇచ్చారు. ఇన్నాళ్ల సేవలకు ఫలితం దక్కిందని పరుచూరి అనుచరులు సంబరాలు కూడా చేసుకున్నారు. కొణతాల జనసేన పార్టీలో చేరడం తో అంతా తల్లక్రిందులైంది. ఆయన పేరును పవన్ కళ్యాణ్ ప్రకటించడంతో ఆవేదనతో భావోద్వేగంతో పరుచూరి కన్నీళ్లు పెట్టారు. సామాజిక సమీకరణల నేపధ్యంలో అభ్యర్థిని మార్చుతున్నట్లు కనీసం మాట మాత్రంగా పవన్ కళ్యాణ్ చెప్పకపోవడం బాధ కలిగించిందని, తనను బలి పశువును చేశారని ఆయన వాపోయారు.

## విద్యార్థులకు పచ్చదనం పరిశుభ్రతపై అవగాహన..

రంపచోడవరం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



గోకవరం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పల్లా సత్యనారాయణ రెడ్డి ఆదేశాల ప్రకారం రంపచోడవరం కృషి విజ్ఞాన కేంద్రంలో కృషి విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ లలిత కామేశ్వరి సహకారంతో అగ్రికల్చర్ ఒకేషనల్ ఫీల్డ్ విజిట్‌లో భాగంగా జెడ్.పి.హెచ్.ఎస్ గోకవరం 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు బుధవారం కృషి విజ్ఞాన కేంద్రం పందిరి మామిడి సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవికె కో-ఆర్డినేటర్ లలిత కామేశ్వరి ఉపాధ్యాయులు కృష్ణవేణి, ప్రదీప్ విద్యార్థులకు పచ్చదనం, పరిశుభ్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హిందీ స్కూల్ అసిస్టెంట్, సీనియర్ ఉపాధ్యాయులు రోష్ని కృష్ణవేణి, ఫిజికల్ డైరెక్టర్ చుక్కా ప్రదీప్, ఆనంద్, రెడ్డి బాబూరావు పాల్గొన్నారు.

## వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు

మునగపాక, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



మండలంలో మూలపేట గ్రామం శివారు గంగాదేవి పేట గ్రామంలో చేతి బోరు మరమ్మతు పనులు చేపడుతున్నారు. గ్రామ ఉప సర్పంచ్ దేవి చంద్ర తెలిపారు. మూడవ వీధిలో వున్న చేతి బోరు పని చేయడం లేదని ఆ విషయాన్ని వీధిలో ఉన్న ప్రజలు ఉప సర్పంచ్ దేవి చంద్ర దృష్టికి తీసుకొచ్చారు. తక్షణమే ఎంపీడీఓ దృష్టికి తీసుకువెళ్లి బోరు మరమ్మతుకు అవసరమైన పైపులను రప్పించి దేవి చంద్ర రిపేర్ చేయించారు.

## సత్య కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం

మాధవధార, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళా శాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రౌండ్ వాటర్, వాటర్ ఆడిట్ డిపార్ట్ మెంట్, విజయనగరంలో జిల్లా గ్రౌండ్ వాటర్ అధికారిగా పని చేస్తున్న ఎన్.వి.కె.దుర్గా ప్రసాద్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో మొదటిగా సర్ చంద్రశేఖర వేంకట రామన్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. కళాశాల సంచాలకులు డా.ఎం.శశి భూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులు సి.వి.రామన్ వంటి శాస్త్రవేత్తలు ఎంత అంకిత భావంతో ఉండేవారో అటువంటి వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు తమ దిశను నిర్దేశించుకోవాలని కోరారు. దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని సాధించడానికి ఏ విధంగా కాలాన్ని సక్రమంగా వినియోగించుకోవాలి, ప్రయత్నం ఎలా చేయాలి, ఆ లక్ష్యాన్ని ఎలా చేరాలి, పోటీ ఎలా పెరుగుతోంది దానికి అనుగుణంగా ఎలా నాలెడ్జ్ ని పెంపొందించుకోవాలి, వున్న నాలెడ్జ్ నీ తరువాత ఉద్యోగంలో కూడా ఎలా ఉపయోగించుకోవాలనే వివిధ అంశాల పైన మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ గురించి కూలంకషంగా విద్యార్థులకు వివరించారు. తరువాత వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. విద్యార్థులు సి.వి.రామన్ గురించి మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి.రమణ, సైన్స్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం శ్రీ చైతన్య స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

నర్సీపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



నర్సీపట్నం శ్రీ చైతన్య ఆంగ్లమాధ్యమ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. సర్ సివి.రామన్, రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుతారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశాఖపట్నం డిస్ట్రిక్ట్ లైన్స్ క్లబ్ గవర్నర్ డాక్టర్ అధికారి గోపాలరావు, రిటైర్డ్ సైన్స్ ఉపాధ్యాయులు ఆనందరావు మాస్టర్ జ్యోతి ప్రజ్వలనం చేసి సివి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం సభలో మాట్లాడుతూ భారతీయ శాస్త్రజ్ఞుల గొప్పతనాన్ని కొనియాడారు. పాఠశాల ప్రిన్సిపాల్ చిటికెల శ్రీను కాంతి పాఠ్యాంశానికి సంబంధించిన రామన్ ఫలితం గురించి వివరించారు. విద్యార్థులచే ఏర్పరిచిన సైన్స్ ఎక్స్‌పో-2024ను ముఖ్యఅతిథి ప్రారంభించి స్టాల్స్‌ను సందర్శించారు. విద్యార్థులు తయారు చేసిన శాస్త్రీయ వ్యవసాయం, పేదవాని ఫ్రిజ్, పర్యావరణ కాలుష్య నిర్మూలన, ఒజోన్ ఫలితం వివిధ జ్యామితీయ ఆకఅతులు ముఖ్యంగా సోలార్ సిస్టం మొదలగు ప్రాజెక్టులను ప్రదర్శించారు. ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు సంస్థ ఏజిఎం సురేష్, ప్రాంతీయ సంచాలకులు ఎం.రమణ, మెయిన్ జెడ్.ఎ.సి.ఓ లెంక రాజేష్, ఎన్.వి.రమణ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఉత్తమ ప్రతిభ చూపిన ప్రదర్శనలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ వానపల్లి నాగేశ్వరరావు, ఇన్‌చార్జులు గోవిందరావు, మైథిలి, ప్రమీల, సైన్సు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు బక్కవానిపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

29న గురువారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు కొమ్మాది సబ్ స్టేషన్ నందు గల 11కేవి ఎన్టీఆర్ ఫీడర్, బక్కవానిపాలెం, సబ్ స్టేషన్ నందు గల 11కేవి శంభువానిపాలెం ఫీడర్లపై మరమ్మత్తుల నిమిత్తం కొమ్మాది, కె2 కాలనీ, కె1 కాలనీ, కె3 కాలనీ, నవోదయ స్కూల్, బక్కన్నపాలెం, ఎన్టీఆర్ కాలనీ, లచ్చిరాజు లేఅవుట్, రైల్వే లేఅవుట్, పోలీస్ బెటాలియన్ సీఆర్పీఎఫ్ మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3 విశాఖపట్నం తెలిపారు.

## నేషనల్ హెల్త్ అథారిటీ వారి ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ రీజినల్ వర్క్ షాప్

పీఎం పాలెం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లాలో ఋషికొండలో గల ఓ హెూటల్ నందు నేషనల్ హెల్త్ అథారిటీ వారి ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ రీజినల్ వర్క్‌షాప్ జరిగింది. ఈ వర్క్‌షాప్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల అధికారులు పాల్గొన్నారు. ఈ వర్క్ షాప్ ఉద్దేశ్యం ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ బెస్ట్ ప్రాక్టీసెస్, కీ ఛాలెంజ్స్, ఇతర రాష్ట్రాల సలహాలు స్వీకరించుట ఈ వర్క్ షాప్‌లో దీప్తి గౌర్ ముఖర్జీ సీఈఓ, ఎబిడిఎం బసంత్ గార్గ్, అడిషనల్ సీఈఓ, ఎండి ఎడిఎంగా కిరణ్ గోపాల్ వాస్క, డైరెక్టర్, ఐటి లత గణపతి, డైరెక్టర్, కెపాసిటీ బిల్డింగ్ అండ్ స్టేట్ కో-ఆర్డినేషన్, జె.నివాస్, ఐఏఎస్, ఎండి ఎన్‌హెచ్ఎం, ఏపిగా బాలాజీ, ఐఏఎస్, ఆరోగ్యశ్రీ సీఈఓ, ఆంధ్రప్రదేశ్, పలువురు ఐఏఎస్ అధికారులు, 180 మంది జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు, సిఎంఓహెచ్‌లు ఈ వర్క్ షాప్‌లో పాల్గొని వారి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ వర్క్ షాప్ ఉదయం 10గం.ల నుండి సాయంత్రం 6:30గం. వరకు జరిగింది. అభా ఐడి జనరేషన్, ఎన్‌సిడి -సిడి సర్వే, హెచ్ఎంఐఎస్ హెల్త్ ఫెసిలిటీ రిజిస్ట్రేషన్స్, ఐఈసి యాక్టివిటీస్, పిఎం జై మొదలగు వాటి మీద సమీక్ష జరిగింది. ఈ వర్క్‌షాప్ నందు డా.బి.వి.రావు, ఎబిడిఎం అధికారి, డా.పి.జగదీశ్వరరావు, డిఎంహెచ్ఓ విశాఖపట్నం, డా.మురళి కృష్ణ, ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్, పలువురు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరిని కలిసి ముంచంగిపుట్టు మండల సమస్యలు వివరించిన మండల టిడిపి నేతలు

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



బుధవారం అరకు పాడేరు నియోజకవర్గం నిజం గెలవాలి కార్యక్రమానికి హాజరైన టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిని ముంచంగిపుట్టు మండల టిడిపి నేతలు కలసి స్వాగతం పలికారు. అనంతరం ముంచంగిపుట్టు మండలంలో పలు సమస్యలను ఆమెకు వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేసే పార్టీ అభివృద్ధితో పాటు అరకు పాడేరు నియోజకవర్గంలో టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకుంటామని ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకునేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని నేతలు హామీ ఇచ్చారు. తమకు ఎటువంటి వర్గ బేధాలు లేవని అధినేత ఆదేశాలే తమకు శిరోధార్యం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో ముంచంగిపుట్టు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కిల్లో బలరాం, అరకు పార్లమెంట్ మహిళా ఉపాధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, అరకు పార్లమెంట్ కార్యనిర్వహణ కార్యదర్శి పాంగి కామేశ్వరరావు, మండల టిడిపి యువ నాయకులు మజ్జి చిన్నితో పాటు పలువురు మండల టిడిపి నేతలు పాల్గొన్నారు.

## నేషనల్ సైన్స్ డేను ఘనంగా నిర్వహించిన హెూసన్నా హైస్కూల్

అడ్డతీగల, ఫిబ్రవరి28, ప్రభాతవార్త



జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా వేటమామిడి గ్రామంలో ఉన్న హెూసన్నా హైస్కూల్‌లో సైన్స్ ఫెయిర్‌ను స్కూల్ ప్రిన్సిపాల్ ధన సందీప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెూసన్నా హైస్కూల్ ఆవరణలో విద్యార్థులు వారి పాఠ్యాంశాలలోని సైన్స్ మోడల్స్, ఆధునిక కాలంలో మన పర్యావరణమును సంరక్షించుకొనుటకు తీసుకోవలసిన చర్యలను ప్రాజెక్టు మోడల్స్‌గా తయారుచేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ధన సందీప్, సైన్స్ టీచర్స్ ప్రవల్లిక, రమ్య కీర్తి, ప్రతిభ, కీర్తన, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు. మండలంలో గల వివిధ పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.

## అరకులో భువనేశ్వరి నిజం గెలవాలి యాత్ర

### బస్సు కుటుంబానికి పరామర్శ- టిడిపి అండగా ఉంటుందని హామీ

అరకులోయ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి యాత్ర బుధవారం అరకులోయ మండలంలో జరిగింది. దీనిలో భాగంగా మండలంలోని మాదల పంచాయితీ ముసిరిగూడ గ్రామంకు నారా భువనేశ్వరి చేరుకొని, అక్కడ చంద్రబాబు అరెస్టుతో మనస్థాపం చెంది మృతి చెందిన సొన్నాయి బసు కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే బస్సు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని హామీ ఇస్తూ, బస్సు భార్య కాసులమ్మకు భరోసా లేఖ అందించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆ పార్టీ అరకు అసెంబ్లీ అభ్యర్థి సివేరి దొన్ను దొర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో భువనేశ్వరి పాల్గొని మాట్లాడారు. ముందుగా గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించి, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ కోసం కార్యకర్తలు తమ జీవితాలను సైతం లెక్కచేయకుండా పోరాడుతున్నారని, ముఖ్యంగా మహిళలు కూడా పోరాటానికి ముందుకు వస్తున్నారన్నారు. టిడిపి కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అందరి ఆదరణతో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అఖండ విజయం సాధిస్తుందని అన్నారు. అంతకుముందు ముసిరిగూడ గ్రామంలో నారా భువనేశ్వర్‌కి సివేరి దొన్ను దొర ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. నారా భువనేశ్వర్‌కి సివేరి దొన్ను దొర, ఆ పార్టీ పార్లమెంటు అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్‌లు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. భువనేశ్వరి రాకతో ముసిరిగూడ గ్రామం జై చంద్రబాబు, జై లోకేష్, జై భువనేశ్వరి అనే నినాదాలతో హెూరెత్తిపోయింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, బూర్జ లక్ష్మి, పొద్దు అమ్మన్న, కిల్లో సాయిరాం, రాజ్ కుమార్, చందు పాడి, టిడిపి మహిళా నాయకురాలు కళావతి, వంతల ద్రౌపది, నూక రత్నం, మాదల పంచాయతీ సర్పంచ్ శ్రీనివాస రావు, ఇచ్చావతి, నూకరత్నం, తులావతి, మాజీ ఎంపీటీసీ కుమార్, వార్డు సభ్యులు గంగ, రాధిక, సౌజన్య, దామోదర్, ఎంపీటీసీ భీమరాజు, పద్మాపురం పంచాయితీ మాజీ సర్పంచ్ మహదేవ్, నియోజకవర్గంకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వర్‌కి ఘన స్వాగతం పలికిన కిడారి శ్రావణ్ కుమార్

అరకులోయ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా బుధవారం అరకు లోయకు విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, నారా భువనేశ్వరికి ఆ పార్టీ అరకు పార్లమెంటు అధ్యక్షులు, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టును తట్టుకోలేక మనస్థాపనికి గురై మరణించిన మండలంలోని మాదల పంచాయితీ ముసిరిగూడ గ్రామానికి చెందిన సొన్నాయి బస్సు కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యం నింపడానికి ఆమె విచ్చేశారు. ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ తమ బృందంతో కలిసి నారా భువనేశ్వరి కి పూల బొకే ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు మనస్థాపానికి గురై అనేక మంది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరణించారని, వారి కుటుంబాలను పరామర్శించి, ధైర్యం నింపడానికి తమ నాయకురాలు నారా భువనేశ్వరి నిజం గెలిచింది కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సర్పంచ్ పాండురంగస్వామి, కూన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్స్‌కు వందనం కార్యక్రమం

హుకుంపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల సచివాలయంలో సర్పంచ్ పూర్ణిమ ఆధ్వర్యంలో పంచాయతీ పరిధిలో వాలంటీర్స్‌కు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుకుంపేట పంచాయితీ పరిధిలో ఉన్న 16 మంది వాలంటీర్స్ కు సర్పంచ్ చేతులు మీదుగా సేవ మిత్ర ప్రశంసపత్రాలతో పాటు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాలంటీర్స్ సేవ గొప్పదని మునపాటి కంటే ఈ సంవత్సరం వాలంటీర్స్ సేవలను గుర్తించి నగదు బహుమతి సేవమిత్రకి రూ.10 వేలు నుండి 15 వేలకు పెంచడం ఆనందంగా ఉందని ఆమె అన్నారు. వాలంటీర్స్ వాళ్ళ క్లస్టర్‌లో ఉన్న లబ్ధిదారులకు మరింత సేవలు అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూర్ణిమ, వైస్ సర్పంచ్ గోవిందా రావ్, వార్డ్ మెంబెర్ వెంకటేష్, సచివాలయం కన్వీనర్ అనిల్, వాలంటీర్స్ పాల్గొన్నారు.



## కళాశాల అభివృద్ధికి సహకరిస్తా : ఎమ్మెల్సీ

### అనంతబాబు దృష్టికి కళాశాల సమస్యలు

ఎటపాక, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

డా.పాల్‌రాజ్ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ వి.వరలక్ష్మి బుధవారం ఎటపాక మండలం తోటపల్లిలో ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఇంజినీరింగ్ కలశాలలో ఉన్న సమస్యలను ఎమ్మెల్సీ అనంతబాబు దృష్టికి తీసుకెళ్లగా కళాశాల అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. దివంగత మాజీ ఎమ్మెల్యే, కళాశాల ఫౌండర్ డా.పాల్‌రాజ్ ఏజెన్సీలో ఇంజనీరింగ్ కళాశాల నిర్మించి ఎంతోమంది పేద విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించిన ఘనత డా.పాల్‌రాజ్‌కే దక్కుతుందని ఎమ్మెల్సీ అనంతబాబు పేర్కొన్నారు. కళాశాల సెక్రెటరీ జక్కరయ్య, కరస్పాండెంట్ రాజశేఖర్, జి.త్రినాధ్‌రావు కలిశారు.

## జిల్లాలో 1.73 లక్షల మంది రైతులకు రూ.35.27 కోట్ల లబ్ధి

### 1,71,215 మంది రైతులకు రైతు భరోసా రూ. 34,83,29.500లు

### -2,133 మంది రైతులకు సున్నా వడ్డీ రూ.43,78,366లు

పాడేరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



రైతు భరోసా, సున్నా వడ్డీ రాయితీ కింద జిల్లాలో 1.73 లక్షల మంది రైతులకు రూ.35.27 కోట్లు లబ్ధి చేకూరిందని జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ట పేర్కొన్నారు. వరుసగా ఐదో ఏడాది వైఎస్ ఆర్ రైతు భరోసా పెట్టుబడి సాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి సి.ఎం.క్యాంపు కార్యాలయం నుండి బటన్ నొక్కి రైతుల ఖాతాలకు బుధవారం జమ చేశారు. రైతు భరోసా జమ కార్యక్రమం ప్రత్యక్ష ప్రచారాన్ని కలెక్టరేట్ నుండి వీక్షించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ రబీ 2021-22 ఆర్థిక సంవత్సరానికి 1119 మంది రైతులకు రూ.22.97లక్షలు, ఖరీఫ్ 2022 సం.కి సంబంధించిన 2133 మంది రైతులకు రూ.43.78 లక్షలను సున్నా వడ్డీని ప్రభుత్వం జమ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్.సంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, సహాయ సంచాలకులు శ్రీనివాస్ వ్యవసాయాధికారులు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ చేతి వృత్తుల వారు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

### చేతివృత్తుల సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించుకుందాం : ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అభిషేక్

పాడేరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



సాంప్రదాయ చేతివృత్తులకు ఆదరణ తగ్గుతున్న నేపధ్యంలో వారి సాంస్కృతిక వారసత్వాని సంరక్షించుకోవలసిన అవసరం ఉందని పాడేరు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ కోరారు. అందులో భాగంగా సాంప్రదాయ చేతి వృత్తులవారు పారిశ్రామికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. బుధవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో సూక్ష్మ, చిన్న మధ్యతరగతి ఎంటర్ ప్రైజెస్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న పిఒ మాట్లాడుతూ, సరైన శిక్షణలేని కారణంగా కళాకారులు వారి వారి వృత్తులలో వెనుకబడి పోతున్నారని, వీరికి సరైన శిక్షణ ఇచ్చి, ప్రస్తుత అవసరాలకు తగినట్లు వస్తువులు తయారు చేయటం, తయారీ వస్తువులకు మరింత వాల్యూ పెంచి, మార్కెట్ సౌకర్యం కల్పించడం ద్వారా వారిని ఆర్థికంగా ఎదిగే విధంగా తీర్చి దిద్దడమే పిఎం విశ్వకర్మ పథకం ప్రదాన ఉద్దేశ్యం అన్నారు. గుర్తించబడిన వడ్రంగి, కమ్మరి, కుమ్మరి, స్వర్ణకారులు, తాపీ పనివారు, మంగలి, చాకలి, టైలరింగ్ తదితర 18 సాంప్రదాయ వృత్తులలో నిమగ్నమైనవారికి పిఎం విశ్వకర్మ పథకం ద్వారా లబ్ది చేకూర్చటం జరుగుతుందన్నారు. ఆయా చేతివృత్తుల వారికి సరైన శిక్షణ ఇచ్చి మొదటి దశలో లక్ష రూపాయలు, రెండవ దశలో రెండు లక్షల రూపాయలు స్వల్ప వడ్డీకి రుణాలు అందించడం జరుగుతుందన్నారు. శిక్షణా కాలంలో స్టైపెండ్ తో పాటు టూల్ కిట్ అందించడం జరుగుతుందని, 18సం.ల వయసు నిండి ఆసక్తి గల 18 రంగాల సాంప్రదాయ చేతివృత్తుల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిఒ కోరారు. జిల్లాలో ఇప్పటివరకు కేవలం 9,300 మంది మాత్రమే ఈ పథక కింద నమోదు చేసుకున్నారని, పాడేరు డివిజన్ ఫరిధిలో 5,500 మంది నమోదు చేసుకున్నారని వివరించిన పిఒ గ్రామ సచివాలయాల ద్వారా అత్యధిక మంది నమోదు చేసుకొనే విధంగా చైతన్య పరచాలని సూచించారు. ఐతే ఈ పథకం కింద తీసుకున్న ఋణం అదే పనికి వినియోగించి ఆర్థికంగా ఎదగాలని, వేరే పనులకు వినియోగించరాదని సూచించారు. ఈ పథకం కింద నమోదు చేసుకున్న వారికి వారి పంచాయతీల ఫరిదిలోనే శిక్షన్ ఇవ్వటం జరుగుతుందన్నారు. విశాఖపట్నం ఎంఎస్ఎంఇ సహాయ సంచాలకులు డివిఎస్ఆర్ మూర్తి మాట్లాడుతూ పిఎం విశ్వకర్మ పథకం గూర్చి అవగాహన కల్పించారు. ఈ పథకం ద్వారా లబ్ధి పోనే విధానం, తదితర అంశాలపై ఆయన విశిదీకరించారు. ఎంఎస్ఎంఇ ప్రతినిధి పి.నాగకుమార్, జిల్లా పరిశ్రమ కేంద్రం జిఎం శ్రీవాణిధర్ రామన్, ఏడి ఎం.నవీన్ కుమార్, డిఆర్డిఎ ప్రాజెక్ట్ అధికారి వి.మురళి, డివిజినల్ పంచాయితీ అధికారి పిఎస్ కుమార్, పలువురు ఔత్సాహిక ఎంటర్ప్రెన్యూయర్స్, తదితరులు పాల్గొన్నారు.

## అనితను కలిసిన టిడిపి నాయకులు..

నక్కపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



నియోజకవర్గానికి టిడిపి అభ్యర్థిగా అనితకు ఎంపిక చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ మండలంలోని పెద్ద తీన్మార్లకు చెందిన టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసికట్టుగా విజయా నికి పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీటీసీ సభ్యులు మెరుగు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పి.దేవుడు, కే.వెంకటరమణ, ఏ.చిట్టిబాబు, బి.రమణ, ఎం.నల్లోడు, జీ.మంగ, బి.చిట్టిబాబు, జి.నూక రాజు, దేవుడు, జిల్లా పార్టీ నాయకులు గోసాల చిన్న తాతారావులు ఉన్నారు.

## చిన్నదొడ్డి గళ్ళ హైస్కూల్లో సైన్స్ డే..

నక్కపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



మండలంలోని చిన్న దొడ్డిగళ్ళు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహిస్తారు. అందులో భాగంగా పాఠశాలలో విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు బి.కవిత ఆధ్వర్యంలో వివిధ ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. మంకీస్ గన్, రైన్ హార్వెస్టింగ్, ఎయిర్ పొల్యూషన్, వాటర్ ప్యూరిఫైర్, మైక్రో స్కోప్ వంటివి విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ టీచర్స్ శ్రీనివాస్, ప్రసాద్ కళ్యాణి, మణికుమార్ పాల్గొన్నారు.

## వేంపాడు హైస్కూలును రోల్ మోడల్‌గా తీసుకోవాలి..

### ఉపాధ్యాయులకు అభినందనలు : ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు

నక్కపలి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



జగనన్న ఆశయానికి అనుగుణంగా నాడు- నేడు ద్వారా పాఠశాల ఆహ్లాదకరమైన భవనాలు నిర్మించి విద్యార్థులకు సౌకర్యాలు కలగజేయడం ఆయన ఆశయానికి అద్దంపట్టిందని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. బుధవారం ఒక వివాహ వేడుకకు హాజరవుతూ మార్గమద్యంలో వేంపాడు హైస్కూలును ఆయన సందర్శించారు. ఆయనకు పాఠశాల హెచ్.ఎం.నరశింగరావుతో పాటు ఉపాధ్యాయులు ఘనస్వాగతం పలికారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండడంతో పాటు పచ్చదనం పరిఢవిల్లేలా తీర్చిదిద్దిన సిబ్బందిని అభినందించారు. నాడు నేడు ద్వారా పాఠశాలలు అభివృద్ధికి నోచుకోవడం ఒక చారిత్రాత్మక ఘట్టంగా ఆయన అభివర్ణించారు. పాఠశాల విద్యార్థులకు, జగనన్న గోరుముద్ద ద్వారా విలువైన పోషకపదార్థాలను అందించడం దేశంలోనే ఎక్కడాలేదన్నారు. విద్యార్థుల ఉన్నతికి, సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పాఠశాలలో సైన్స్ డే సంధర్భంగా ప్రదర్శించిన వివిధ సైన్స్ ప్రయోగ పరికరాలను చూసి ఆయన మురిసిపోయారు. జగనన్న విద్యార్థుల సంక్షేమంకోసం అహర్నిశలు కృషిచేస్తున్నారని ఆయన కలలు సాకారమయ్యేలా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఉపాధ్యాయులతో బోధన విషయాలపై చర్చించారు. వేంపాడు పాఠశాలను జిల్లాలోనే ఒక మోడల్ పాఠశాలగా ఆదర్శంగా తీసుకోవాలని పాఠశాలలను చూసినా ఆయన అన్నారు పాఠశాల రికార్డులను పరిశీలించి విజిట్ బుక్‌లో సంతకం చేశారు. పాఠశాలకు ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు రావడం మాకు ఎంతో సంతోషంగా ఉందని ప్రధానోపాధ్యాయులు నరసింగరావు అన్నారు.

## వేంపాడులో ఉప ముఖ్యమంత్రికి ఘన స్వాగతం..

నక్కపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మాత్యులు ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు బుధవారం మధ్యాహ్నం మండలంలోని వేంపాడు గ్రామానికి వచ్చిన ఆయనకు పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగార్రాజు (మణిరాజు) ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ మేరకు పార్టీ నాయకులను కలిసి పలు విషయాలు మాట్లాడారు. ముత్యాల నాయుడును కలిసిన వారిలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, వైకాపా యువ నాయకులు అయినంపూడి సురేష్ వర్మ, జగనన్నకు చెబుదాం జిల్లా కన్వీనర్ సురకాసుల గోవిందుతోపాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

## ప్యాకేజీలు ఇచ్చే వరకు పనులు చేపట్టవద్దు

నక్కపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



వైజాగ్ చెన్నై ఇండస్ట్రీల్ కారిడార్ ఏర్పాటుకు సేకరిస్తున్న భూములలో ప్రతీ సెంటుకు, ప్రతీ చెట్టుకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం, ప్రతీ నిర్వాశితుడుకు ప్యాకేజీ ఇచ్చే వరకు ఏవిధమైన పనులు చేపట్టవద్దని బుచ్చిరాజు పేట కొత్తూరు నిర్వాసితులు ఏపిఐఐసి అధికారులకు స్పష్టం చేశారు. బుధవారం ఏపిఐఐసి అధికారులు బుచ్చిరాజు పేట పరిధిలో జేసిబితో భూములలో జంగిల్ క్లియరెన్స్ చేస్తుంటే విషయం తెలుసుకున్న బుచ్చిరాజు పేట, బుచ్చి రాజు పేట కొత్తూరు గ్రామాలు నిర్వాసితులు, బుచ్చిరాజు పేట గ్రామ సర్పంచ్ కాళ్ళ శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజులు కలిసి పనులు చేస్తున్న అధికారులను నిలదీయడం జరిగింది. భూ సేకరణ సందర్భంగా అధికారులు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, 18సం.లు నిండిన ప్రతి నిర్వాసితులకు 15లక్షలు, ఇళ్ళు కోల్పోతున్న వారుకి 25 లక్షలు ప్యాకేజీ చెల్లించాలని కోరారు. ప్రతీ సెంటు భూమికి, ప్రతీ చెట్టుకు నష్టపరిహారం చెల్లించాలని అప్పుడు వరకు ఈ భూములలో ఏ విధమైన పనులు చేపట్టవద్దని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బాబ్జీ, ప్రసాద్, అప్పారావు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాల విద్యార్థుల అవసరాలను గుర్తించాలి

**జిల్లా సహిత విద్య సమన్వయకర్త శకుంతల**

కశింకోట,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



ప్రత్యేక అవసరాల విద్యార్థుల యొక్క అవసరాలను టీచర్లు గుర్తించాలని జిల్లా సహిత విద్య సమన్వయ కర్త శకుంతల అన్నారు .బుధవారం కశింకోటలోని నెంబరు2 పాఠశాలలో గల భవితా కేంద్రాన్ని సందర్శించారు.ఈ సంధర్భంగా కేంద్రంలోని గల రికార్డులను సంధర్శించారు.పిల్లల యొక్క అవసరాలను గురించి పిల్లల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు.భవితా కేంద్రంలోని ట్యాబ ్‌లను ఉపయోగించమన్నారు.ఉపాధ్యాయులకు పలు చూచనలు చేసారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణమ్మ,దీపా పాల్గొన్నారు.

# విసన్నపేట భూములను పరిశీలించిన అధికారులు

కశింకోట,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



మండలంలోని విసన్నపేట భూములు 609 ఎకరాలులో49 ఎకరాలు భూములను రంగబోలు గెడ్డకు అనుసందానం చేసారని ,మిగిటిన భూములలో వాగులు ,గెడ్డలు ,కొండలు ఆక్రమణకు గరయ్యాయని ప్రతిపక్ష నేతల గతంలో ఆరోపణలు చేయడం,జనసేన అధినేత పవన్‌కల్యాణ్, అనకాపల్లి టీడీపి మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ తదితరులు విసన్నపేట భూములును పరిశీలించి పెద్ద ఎత్తున ఆందోళన చేసిన విషయం తెలిసిందే.బుధవారం స్పెషల్ డిప్యూటీ కలక్టరు కె.రమామణి,మైన్స్ ఏడి ఎ.రాజబాబు,ఏడి సర్వేయర్ గోపాల్‌రాజు,జిల్లా రిజిస్ట్రారు,కశింకోట తహశీల్దారు ఎల్.మధుసూధన్‌రావు,మండల సర్వేయర్ దినేష్ తదితరులు విసన్నపేట భూములు పరిశీలించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ త్వరలోనే సిబ్బందితో సర్వే నిర్వహిస్తామని తెలిపారు.కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

కశింకోట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



మండల కేంద్రమైన కశింకోటలో డిపిఎన్ హైస్కూల్లో బుధవారం ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం జరిపారు.ముందుగా నోబెల్ అవార్డు గ్రహీత సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎంవిఆర్ అప్పారావు జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సైన్స్ యొక్క ఉపయోగాలను గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# మార్చి 3న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

కశింకోట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



మార్చి 3న జరిగే పల్స్ పోలియో కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కశింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎస్. తిరుపతిరావు తెలిపారు .బుధవారం ప్రాథమిక కేంద్రంలో వైద్య సిబ్బం ది,ఆశ కార్యకర్త లు,అంగ న్వాడీ కార్యకర్తలతో సమావేశం జరిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కశింకోట ఆరోగ్య కేంద్రం పరిధిలో 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలు 3916 మంది ఉన్నారని తిరుపతిరావు తెలిపారు.మార్చి 3న జరుగు పల్స్ పోలియో కార్యక్రమంలో 41 టీములు ద్వారా 5 సంవత్సరాల లోపు పిల్లలు 3916 మందికి చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు.ఏకారణం చేతనైనా చుక్కలు వేయించు కోలేని పిల్లలు మార్చి 4,5 తారీఖులలో ఇంటింటికి వచ్చి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు.ఈ టీములు ఇటుక బట్టీలలో కూడా తిరిగి పోలియో చుక్కలు వేస్తారని తిరుపతిరావు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

కశింకోట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



రాయల్ ఎన్‌ఫీల్డ్ ద్విచక్రవాహనం ఢీకొట్టిన ప్రమాదంలో తాళ్ళపాలెం గ్రామానికి చెందిన మహిళ మృతి చెందినట్లు కశింకోట సిఐ వినోద్ బాబు తెలిపారు.ఆయన తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి.మంగళవారం సాయంత్రం కర్రి నూక రత్నం(41) తాళ్లపాలెం జంక్షన్‌లో రోడ్డు దాటుతుండగా యలమంచిలి నుండి అనకాపల్లి వెళ్తు రాయల్ ఎన్‌ఫీల్డ్ వాహనదారుడు బలంగా ఢీకొట్టడంతో తలకు, కాళ్ళకు బలమైన గాయాలు కావడంతో ఆమెను అంబులెన్స్‌లో అనకాపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు చనిపోయినట్లు నిర్ధారించారు.మృతురాలు భర్త నూకినాయుడు ఫిర్యాదు మేరకు సిఐ వినోద్‌బాబు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మృతురాలికి ముగ్గురు పిల్లలు ఉన్నారు.

# 'దర్జీ'లు దర్జాగా బతికేలా ప్రభుత్వం ప్రోత్సహించాలి..

**టైలర్స్‌డే వేడుకలు -సీనియర్ దర్జీలకు సన్మానం, నగదు ప్రోత్సాహం**

కొయ్యూరు, ఫిబ్రవరి28, ప్రభాతవార్త



తరతరాలుగా దర్జీవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న దర్జీలలో చాలామంది పూటగడవని స్థితిలో ఉన్నారని, వారంతా దర్జాగా బతికేలా ప్రభుత్వం ప్రోత్సహించాలని మండలటైలర్స్ సంఘం ప్రతినిధులు కోరారు. టైలర్స్‌డే సందర్భంగా బుధవారం మండలకేంద్రమైన రాజేంద్రపాలెంలోని రామకోవెలవద్ద టైలర్లంతా సమావేశమై టైలర్స్‌డేను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్‌దర్జీలు పాటిసత్యనారాయణ, దుర్గాప్రసాద్‌లను దుశ్శాలువాకప్పి సన్మానించి నగదుప్రోత్సాహమందించారు. ఈ సందర్భంగా టైలర్లు మాట్లాడుతూ-టైలర్లకు తగిన పనిలేక ప్రస్తుతం తమ ఆర్థికపరిస్థితి బాగోలేదని, ప్రభుత్వం ముందుకొచ్చి ప్రత్యేకంగా టైలర్లకోసం సంక్షేమపథకాలు అమలుచేసి ఆర్థికంగా చేయూతనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టైలర్లు దెయ్యాలఅన్నపూరం సత్యనారాయణ, వంకలలక్ష్మణరావు, చింతలవరహాలబాబు, కాకరవిన్నారావు, కాకరలేను, కొర్రుఅమ్మన్న, చింతలచినబాబు, పాటిశెట్టిమహేశ్వర, నీలిప్రసాద్, కురందాసు వరలక్ష్మి, ఆవాల అరుణ, చింతలావర్మ, చింతాశ్రావణి, పసగడుగులనూకరాజు, పిట్టలరాజు, పప్పాశ్రీను, బూసరవెంకటలక్ష్మి, అనిశెట్టిపద్మ తదితరులు పాల్గొని, టైలర్స్‌డే సందర్భంగా నినాదాలు చేసారు.

# ఆరోగ్యరక్షణపై విద్యార్థులకు అవగాహన అవసరం

**గురుకుల పాఠశాలను సందర్శించిన ఎంపిపి బడుగు రమేష్**

కొయ్యూరు, ఫిబ్రవరి28, ప్రభాతవార్త



ఆరోగ్యరక్షణపై విద్యార్థులంతా అవగాహన కలిగియుండాలని ఎంపిపి బడుగురమేష్ అభిప్రాయపడ్డారు. మండలంలోని కొయ్యూరు గిరిజనసంక్షేమ గురుకులపాఠశాల పదోతరగతి విద్యార్థి గోర్లాప్రవీణ్ జీవితల అనారోగ్యంతో మృతి చెందడంతోపాటు, పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు, అలాగే కొయ్యూరు సిహెచ్‌స్కూలుకు చెందిన ఒకవిద్యార్థి అనారోగ్యంతో విశాఖపట్నం కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న నేపధ్యంలో మంగళవారం ఎంపిపిరమేష్ కొయ్యూరు గురుకులపాఠశాలను సందర్శించి విద్యార్థుల ఆరోగ్యపరిస్థితిపై ఆరా తీసారు. విద్యార్థులు చక్కని ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని, చిరుతిండ్లు తినరాదని, పరిసరాలను, తినేకంచాలను, మంచినీరుతాగే గ్లాసులను, వేసుకునే దుస్తులను, దుప్పట్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జ్వరలక్షణాలు ఉంటే ఉపాధ్యాయులకు తెలియజేయాలని, అనుమతిలేకుండా పాఠశాల విడిచివెళ్లరాదన్నారు. పాఠశాలలో నిర్వహిస్తున్న వైద్యశిబిరాన్ని, వంటశాల పరిసరాలను పరిశీలించారు. డార్మెంటరీలో దోమతెరల ఏర్పాటు అవసరమని ఎంపిపి రమేష్ గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో 'రాజులబాబు పండుగ' సందడి

కొయ్యూరు, ఫిబ్రవరి28, ప్రభాతవార్త



మండలంలోని పలుగ్రామాల్లో రాజులబాబు పండగల సందడి కనిపిస్తోంది. సాంప్రదాయంగా, ఆచారంగా వస్తున్న ఈ రాజులబాబు పండగను రైతులు ఆర్భాటంగా చేసుకుంటున్నారు. తమ చేనుమకాల్లో, పొలాల్లో రైతులు ఈ రాజులబాబు పండగను నిర్వహిస్తూ తమ బంధువులను,ఆత్మీయులను,గ్రామపెద్దలను విందుకు ఆహ్వానిస్తుండటంతో ప్రస్తుతం గ్రామా ల్లో రాజులబాబుపండగ విందు సందడి కనబడుతోంది. ఆచారం ప్రకారం శుక్ర,మంగళవారాల్లో నిర్వహించుకునే ఈ రాజులబాబుపండగ చేసుకుంటే తమయొక్క పాడి,పంటలు అంతకంతగా వర్ధిల్లుతాయనేది రైతుల విశ్వాసం. మంగళవారం మండలంలో గణనీయస్థాయిలో ఎక్కువ గ్రామాల్లో రాజులబబుపండగ సందడి కనిపించింది. మండలకేంద్రమైన కొయ్యూరు, రాజేంద్రపాలెం,, గంగవరం,మంపరేవళ్లు,శరభన్నపాలెం,డౌనూరు,కొమ్మిక,చింతలపూడి,యు.చీడిపాలెం,ఎం.భీమవరం,ఆడాకుల,బాలారం,మర్రివాడ తదితర ప్రాంతాల్లో రైతులు రాజులబాబుపండగను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు.

# రోడ్డు ప్రమాదంలో పాస్టర్‌కు గాయాలు

కొయ్యూరు, ఫిబ్రవరి28, ప్రభాతవార్త



బుధవారం మండలంలోని మునగలమెట్ట, భీమవరం గ్రామాలమధ్య జరిగిన ఓ రోడ్డుప్రమా దంలో పనసలపాడుకు చర్చిపాస్టర్ గాయాల పాలయ్యారు. పెదమాకరం గ్రామానికి చెందిన సాగిన సన్యాసిరావు పనసలపాడు గ్రామంలోని చర్చిపాస్టర్‌గా ఉన్నారు.ఇతను బుధవారం స్వగ్రా మమైన పెదమాకవరం నుండి ద్విచక్రవా హనంపై కృష్ణదేవిపేట వైపు వస్తుండగా మునగ లమెట్ట గ్రామం దాటాక మలుపువద్ద అకస్మాత్తుగా గేదె అడ్డురావడంతో బైక్‌ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించినట్టు ప్రాధమిక సమాచారం బట్టి తెలిసింది.గాయపడిన పాస్టర్ సన్యాసిరావును కేడిపేట పిహెచ్‌సికి తరలించి ప్రధమచికిత్స అనంతరం నర్సీపట్నం ఏరియాఆసుపత్రికి తీసుకెళ్లినట్టు తెలిపారు.

# ప్రారంభోత్సవానికి సిద్ధమైన 'గిరిజన్ భవన్'

కొయ్యూరు, ఫిబ్రవరి28, ప్రభాతవార్త



మండలకేంద్రంలోని రాజేంద్రపాలెంలో నిర్మించిన గిరిజన్‌భవన్ ప్రారంభోత్స వానికి సిద్ధమైంది. రూ.25.5లక్షల అరకుపార్లమెంటు సభ్యురాలు గొడ్డేటిమాధవి నిధులతో నిర్మించిన ఈ గిరిజన్‌భవన్ నిర్మాణానికి కేవలం నాగులునెలల క్రితమే శంఖుస్థాపన జరిగింది. అరకుఎంపి గొడ్డేటిమాధవి, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి, ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసివారానూకరాజు, సర్పంచ్ పీటాసింహాచలం, వైస్‌ఎంపిపిలు, అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ, తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు సమక్షంలో శంఖుస్థాపన కార్యక్రమం వేడుకలా నిర్వహించారు. అయితే అనతికాలంలోనే గిరిజన ఉద్యోగసంఘనేతలైన నర్సిక్రిష్ణ, సురబోయినసత్యారావు తదితరులు ప్రత్యేకశ్రద్ధకనబర్చి నిర్మాణాన్ని వేగవంతంగా, నాణ్యతగా, ఆకర్షణీయంగానూ పూర్తిచేసారు. ఇక రేపో,మాపో ఈ భవనప్రారంభోత్స వానికి ఏర్పాట్లుచేస్తున్నారు. కాగా ఈ గిరిజన్‌భవన్ ప్రారంభంతో చుట్టుప్రక్కల గ్రామాలనుండి మండలకేంద్రానికి వచ్చే గిరిజనులకు సౌకర్యవంతంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# అటవీ ఫలసాయం రూ.173 లక్షలు కొనుగోలు : జిసిసి డిఎం పార్వతీశం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం జిసిసి డివిజనల్ కార్యాలయం పరిధిలో గల ఐదు సొసైటీలు ద్వారా ఈఏడాది 283 లక్షలు అటవీఫలసాయం కొనుగోలులక్ష్యం కాగా డిసెంబరు నాటికి రూ.173 లక్షలు అటవీ ఫలసాయం కొనుగోలు చేయడం జరిగిందని రంపచోడవరం జిసిసి డివిజనల్ మేనేజర్ పార్వతీశం



తెలిపారు. బుధవారం రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో ఉన్న మండల స్థాయి సివిల్ సప్లయిస్ గోడౌన:ను ఆయన తనిఖీ చేసారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం ప్రభాత వార్తతో మాట్లాడుతూ అటవీ ఫలసాయం కొనుగోలు లక్ష్యం మార్చి నాటికి పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. కాకినాడ జిల్లా ఏలేశ్వరం జిసిసి గోడౌన్లలో 2టన్నులు శీకాయి ఉందని అన్నారు.ఈగోడౌను వద్ద జిసిసి సూ పర్‌బజార్ పెట్టడానికి ఏర్పాటు చేస్తున్నా మన్నారు. జెడ్డంగి గ్రామ 516 ఈ జాతీయ రహదారి ప్రక్కన జిసిసి పెట్రోల్ బంకు ఏర్పాటుకు ఐఓసి వారు టెండరుప్రకటన మాత్రమే చేయాల్సి ఉందన్నారు. సుమారు రూ.2.50కోట్లు వ్యయంతో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయవచ్చునని అన్నారు. బంక్ ఏర్పాటుకు అగ్రిమెంట్, హైవే వారు అనుమతులు కూడా పూర్తి అయినట్లు డియం వెల్లడించారు. అటవీ ఫలసాయంలో ముసిడిపిక్కలు ధర కిలో రూ.90లకు ధరపెరిగిందన్నారు. రాజవొమ్మంగి సూపర్‌బజార్‌ను పరిశీలించారు. రాజవొమ్మంగి బ్రాంచ్ కార్యాలయానికి వెళ్ళారు.ఈకార్యక్రమంలో జిసిసి డియం పార్వతీశం, మేనేజర్ విజయలక్ష్మి, గోడౌన్ సూపరిండెంట్ రౌతు శ్రీనివాసరావు, అక్కౌండెంట్ గౌరమ్మ, జూనియర్ అసిస్టెంట్ దళే మాతయ్యమ్మ, వీరభద్రరావు పాల్గొన్నారు.

# బడదనాంపల్లిలో 256 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లి గ్రామంలో పశువైద్యాధికారి డా.తరుణ్‌కుమార్ పర్యవేక్షణలో సచివాలయపశువైద్య సహాయకులు నిమ్మల ఏసుబాబు నోటిపూత,గాళ్ళు వ్యాధుల బారిన పడకుండా 256 పశువులకు పుట్ అండ్‌మౌత్ వ్యాక్సిన్‌వేయడం జరిగింది. ప్రతీ ఒక్కరూ పశువులు వ్యాధులకు గురికాకుండా పశువైద్యశాఖ ముందస్తుగా చేస్తున్న కార్యక్రమాలను రైతులు వినియోగించు కోవాలని డా.చెరుకూరి తరుణ్‌కుమార్ అన్నారు.ఈకార్యక్రమంలో బడదనాంపల్లి సర్పంచ్ గొల్లపూడి లక్ష్మీదుర్గ,ఉపసర్పంచ్ వై.సుబ్రమణ్యం,సచివాలయ పశువైద్య సహాయకులు చిన్నయ్య పాల్గొన్నారు.

# కొండపోడు రైతులు పిఎం కిసాన్‌కు ఇకెవైసి తప్పనిసరి

**మండల వ్యవసాయాధికారి పెరవలి రమేష్ నాయుడు**

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల 19 పంచాయితీల పరిధిలో గల 1,300 మంది కొండపోడు సాగు రైతుల్లో 800 మంది మాత్రమేఇకెవైసి వేయడం జరిగిందని, మిగతా రైతులు కూడా పియం కిసాన్ లబ్ధికి ఇకెవైసి వేయాలని మండల వ్యవసాయాధికారి రమేష్‌నాయుడు బుధవారం అన్నారు. వ్యవసాయ సాగుకు ముందు భూమిలో ధాతు లోపాలు గుర్తించడానికి మట్టి నమూనా సేకరణ కార్యక్రమాలను చేయడం జరుగుతుందని ఏఓ అన్నారు. మండలంలో 5,500 ఎకరాలులో వరిసాగు చేస్తున్నారన్నారు. 600 మట్టినమూనాలకు సేకరణ చేయనున్నట్లు వెల్లడించారు. 15సెం.మీ లోతులో సేకరించిన మట్టిని నాలుగు భాగాలుల్లో ఒక భాగం పరీక్షలకు తీసుకోవడం జరుగు తుందన్నారు.రైతులు కూడా పొలంలో స్థితిగతులను సంబందిత సచివాలయ సహాయకులకు తెలుపాలన్నారు.

# రాజవొమ్మంగి ఉన్నతపాఠశాలలో విజ్ఞాన దినోత్సవం



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయులు డి.వి. గోపాల కృష్ణ ఆద్వర్యంలోవిద్యార్థులు నమూనా శాటిలైట్, బయోగ్యాస్,మూత్రపిండాల పనితీరు,రాకెట్ ప్రయోగం, భూమి ఆకర్షణ శక్తి, వాటర్‌పౌంటేన్, చంద్రయాన్ నమూనాలు, వివిద రకాల ఇల్లు నిర్మాణం, ఎయిర్ కూలర్, నీటిని శుద్ధిపరికరాలను తయారు చేసి ప్రదర్శించారు.ఈకార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు సిహెచ్.వి.వి.ఎస్.ఎన్ మూర్తి.యం. శాంతి ప్రియ,ఇ.ఏసుకుమారి నేతృత్వంలో విద్యార్థినీ,విద్యార్థులు ప్రదర్శనలు పట్ల పలువురు అభినందించారు. ఈకార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ చింతలపూడి వీరబాబు,ఉపాధ్యాయులు సిహెచ్.శివకృష్ణ, ,యం.కొండబాబు ,డి.ఆశాప్రిస్కిల్లా, ఉదయ్‌కుమార్,ఎల్.గంగాభవాని,ప్రసాద్‌రెడ్డిఎల్.అప్పారావు .రాజవొమ్మంగి ఎపి గిరిజనసంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ వి.సుబ్రమ ణ్యం అద్యక్షతన జాతీయ విజ్ఞాన దినోత్స వ కార్యక్రమం జరిగింది. చంద్రయాన్.3,గ్రీన్‌పీల్డ్,కెమికల్ రియాక్షన్,వివిధ అంశాలను ప్రదర్శించారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.సుబ్రమణ్యం,వైస్ ప్రిన్సిపాల్ పి.రాజేష్‌బాబు, పి.రవికుమార్ ,పి.లోవకుమారి,యం.సింహాచలం ,కె.రమణ,డి.సురేష్‌కుమారి ,యం.బాపన్న దొర,ఆర్.గ్రేస్ ,కె.రహీలారాణి ,అచ్చియమ్మ,సింహాచలం,శివరామలక్ష్మి, రాజేష్ బాబు,వీరబాబు,దత్తు, దుర్గాప్రసాద్ ,విద్యార్థినులు పాల్గొన్నారు.

# జెడ్డంగిలో పారిశుధ్య నిర్మూలన కార్యక్రమం



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో వీధి రోడ్లుకు ఇరుప్రక్కల డ్రైనేజీలో ఉన్న తొలగింపు పనులు బుధవారం నుండిప్రారంభమైనాయి. ప్రజారోగ్య పరిరక్షణకు ఈపనులు చేపట్టినట్లు సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అన్నారు. జెడ్డంగి నుండి రేవటిపాలెం గ్రామం వైపు రోడ్డుకు ఇరుప్రక్కల డ్రైనేజీల్లో చెత్త, వ్యర్థ్యాలను తొలగింపు జరిగింది. మూడు గ్రామాల్లో ఈ పనులు చేయడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి పావని అన్నారు.

# పల్స్‌పోలియో కార్యక్రమానికి ఏర్పాట్లు సిద్ధం : వైద్యాధికారులు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల రాజవొమ్మంగి, జెడ్డంగి, లాగరాయి పిహెచ్‌సిలు పరిధిలో వచ్చే నెల మూడో తేదీననిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని వైద్యాధికారులు డా.సుష్మ, డా.యామినిప్రియ, డా.ఉషశ్రీలు తెలిపారు. మూడు పిహెచ్‌సిలు లోగల గ్రామాల్లో 3,126 మంది చిన్నారులకు పోలియోచుక్కలు వేయడం జరుగుతుందన్నారు. రాజవొమ్మంగి పిహెచ్‌సి పరిధిలో 26 గ్రామాల్లో 1,100 మంది చిన్నారులకు పోలియోచుక్కలు వేయడానికి 4 రూట్లులో 26 బూత్‌లులో నిర్వహిస్తామని డా.సుష్మ, డా.నాగార్జునలు అన్నారు. జెడ్డంగి పిహెచ్‌సిలో గల 37 గ్రామాల్లో 1,342 మంది చిన్నారులకు పోలియోచుక్కలు వేయడానికి మూడు రూట్లు, ఒక మొబైల్ ద్వారా 25 బూత్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని డా.యామిని ప్రియ, డా.నాగార్జున తెలిపారు. లాగరాయి పిహెచ్‌సిలోగల 24 గ్రామాల్లో684 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి రెండు రూట్లు, ఒక మొబైల్, 15 బూత్‌లు ఏర్పాటు జరిగిందని డా.ఉషశ్రీ వెల్లడించారు.

# వైసిపి ప్రభుత్వం తీసేసిన గిరిజన పథకాలన్నీ చంద్రబాబు మళ్లీ కొనసాగిస్తారు

**గిరిజనులతో ముఖా ముఖి కార్యక్రమంలో నారా భువనేశ్వరి: అరాచక ప్రభుత్వాన్ని సాగనంపాలి**

పాడేరు,ఫిబ్రవరి28, ప్రభాతవార్త

వైసిపి ప్రభుత్వం తీసేసిన పథకాలన్నీ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత నారా చంద్రబాబునాయుడు కొనసాగిస్తారని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి హామీ ఇచ్చారు.పాడేరు మండలం అడారిమెట్ట గ్రామంలో నిజంగెలవాలి అనే కార్యక్రమంలో భాగంగా గిరిజన మహిళలతో ముఖా ముఖి కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా నారా భువనేశ్వరి హాజరయ్యారు.ఈ సభకు హాజరైన భువనేశ్వరికి దింసా నృత్యాలతో ఘన స్వాగతం పలికారు.అంతేకాకుండా ధింసా నృత్య కళాకారులతో భువనేశ్వరి,ఎమ్మెల్సీ అనురాధ,మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి నృత్యాలు చేసారు.అనంతరం అడారిమెట్ట గ్రామంలో గిరిజన మహిళలతో టిడిపి ఇన్‌చార్జి,మాజీ ఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి అధ్యక్షతన జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో మహిళలను ఉద్దేశించి నారాభువనేశ్వరి ప్రసంగించారు.రాష్ట్రం విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్,తెలంగాణా పేర్లు రావడంతో తాను,చంద్రబాబుజీర్ణించుకోలేకపోయామన్నారు.మేము,మాకుటుంబం కోలుకోవడానికిఎంతో టైం పట్టిందన్నారు.చంద్రబాబు హాయాంలో గిరిజనులు విదేశీ చదువుకోవడానికి ఎన్టీఆర్ విద్యోన్నత పథకాన్ని తీసుకువచ్చారన్నారు.గిరిజన బాలింతలకు,గర్భిణీలకు గోరుముద్ద,చిన్న పల్లిలకు బాలామృతం పథకాలను తీసుకువచ్చారన్నారు.అంతేకాకుండా పుట్టిన బిడ్డల కోసం ఎన్టీఆర్ బేబి కిట్లు అలాగే కాన్పు అయిన తర్వాత ఆస్పత్రి నుంచి తల్లీబిడ్డను ఇంటికి తీసుకువెళ్లగానికి తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ అంబులెన్సును కార్యక్రమాన్ని అమలు చేసారన్నారు.చంద్రబాబు రాష్ట్రంలో ఉన్న మహిళలను సొంత చెల్లమ్మలుగా చూసుకుంటారన్నారు.అరకు కాఫీని చాలా శ్రమించి ప్రమోట్ చేసారన్నారు.దీని కోసం ఎంతో కష్టపడ్డారన్నారు.ప్రధాని మోడీ విశాఖ వస్తే అరకు కాఫీ తాగింగా మోడీ మెచ్చుకున్నారన్నారు.మారుమూల గ్రామాల్లోకి వైద్యం కోసం ఫీడర్‌అంబులెన్స్ ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబుదన్నారు.ఇలా అనేక మంచి కార్యక్రమాలు అమలు చేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు.ఈ ప్రాంతం అభివృద్ధికి ఎన్నో పథకాలు అమలు చేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు.ఏ ప్రాంతంలో ఏ కార్య క్రమాలు చేపడితే అభివృద్ధి జరుగుతుందో ఆలోచించే వ్యక్తి చంద్రబాబు అన్నారు.గిరిజనుల కోసం చంద్రబాబు తీసుకువచ్చిన పథకాలను ఇప్పుడున్న ప్రభుత్వం తీసేసిందన్నారు.ఈ ప్రభుత్వానికి మంచి చేయడం రాదు చెడు చేయడమే ఈప్ర భుత్వానికి తెలుసని భువనేశ్వరి తీవ్రస్థాయిలో విమర్శించారు.ఈ చెడు కార్యక్రమాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెం-1 అయిందన్నారు.లోకేష్ రాష్ట్ర ప్రజలు కోసం రాష్ట్ర భవిష్యత్ కోస ,టిడిపి నిలబెట్టడం కోసం 3,132 కిలోమీటర్లు,226 రోజులు 8 నెలలు రాష్ట్రంలో పాదయాత్ర చేసారన్నారన్నారు.మహిళలు అనుకుంటే ఏదైనా సాదించగలమని మహిళా శక్తికి ఎవరూ సరిపోరన్నారు.మగాళ్ల కంటే మహిళలు ఎందులోనూ తీసుపోరన్నారు.మొగుళ్ల కోసం మహిళలు భయపడకండి మీకు నేను రక్షణగా ఉంటానని భువనేశ్వరి స్పష్టం చేసారు.చంబ్రాబును అక్రమంగా అరెస్టు చేసి 53 రోజులు జైలులో నిర్బందించారని అయినా చంద్రబాబు కుంగుపోలేదన్నారు.అరెస్టు సమయంలో 206మంచి కార్యకర్తలు చనిపోతే పార్టీ తరుపున వారికి భరోఎసా కల్పిస్తూ వారి కుటుంబాన్ని స్వయంగా కలిసి ధైర్యం చెప్పాలని తీంతో నిజం గెలవాలి అనే కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు.ఈ అరాచక ప్రభుతా ్వనికి చంపటం,అరెస్టులు చేయడమే తెలుసన్నారు.చంద్రబాబు రాష్ట్రనికి పరిశ్రమలు తీసుకువస్తే ఈ ప్రభుత్వం అరాచకాలు వలన ప్రక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయన్నారు.ఈ సారి బిడ్డలు భవిష్యత్,బావి తరాల కోసం అలోచించాలన్నారు.ఆంధ్రప్రదేశ్ అంటే నెం-1లో గంజాయి,ఇసుక మాఫియా,లిక్కర్ మాఫియాలో పనికిమాలిన దాంట్లో నెం-1గా మారిందన్నారు.చంద్రబాబు హయాంలో ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో గొప్పగా పేరుండేదని,ఇప్పుడు తలదించుకోవలసి వస్తుందన్నారు.ఈ ప్రభుత్వం అరాచక పాలనలో యువతికి గంజాయి అలవాటు చేసి నలుగురు యువకులు అఘాత్యాలకు ప్పాడ్డారని,అలాగే సాండ్‌మాఫీయా టిడిపి కార్యకర్తను జై జగన్,జై వైసిపి అనమంటే జై చంద్రబాబు జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేస్తే వైసిపి చంపేసారన్నారు.వైసిపికి ఎదురు తిరిగిన వ్యక్తులపై దాడులు చేస్తున్నారన్నారు.ఐదు రోజుల క్రితం చిత్తూరు జిల్లా బంగారుపాలెం గ్రామంలో నీళ్ల రావటంలేదని అడిగినందుకు ఆ మహిళ రెండు కళ్లు తీసేసారని తాను పరామర్శించి ఓదార్చడం జరిగిందన్నారు.ఆ మహిళ భవిష్యత్ నాశనం చేసారన్నారు.ప్రజలు మనిసి చంద్రబాబు డబ్బులు దోచేసే మనుషులు వైసిపి అన్నారు.2,3 నెలల్లో యుద్ధం వస్తుందని దానికి ఎదుర్కోనేందుకు సిద్ధంగా ఉండాలని సైకిల్‌కు ఎవరు ఎదురొచ్చినా తొక్కుకుంటూ పోవాలని భువనేశ్వరి పిలుపు నిచ్చారు.ప్రతీ ఒక్కరు ఓటు చాలా విలువైనదని ఈ ప్రభుత్వం తీసేసిన గిరిజనుల పథకాలను చంద్రబాబు మళ్లీ కొనసాగిస్తారని భువనేశ్వరి స్పష్టం చేసారు.అనంతరం గిరిజన మహిళలతో భువనేశ్వరి ముఖాముఖి కార్యక్రమంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనురాధ ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కిడారి శ్రావణ్ కుమార్,మత్స్యరాస మణికుమారి,ఎంవివి ప్రసాద్,బొర్రా విజయరాణి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న మాజీ సిఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి



పాడేరు,ఫిబ్రవరి28,ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి నిజంగెలవాలి కార్యక్రమంలో బాగంగా పాడేరులో పర్యటించిన సందర్భంగా మన్య ప్రజల ఆరాధ్యదేవత పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఆలయాన్ని బుధవారం దర్శించుకున్నారు.భవనేశ్వరికి ఆలయ ప్రధానఅర్చకులు సుబ్రమణ్యంశర్త పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం గర్భగుడిలోకి భువనేశ్వరి,ఎమ్మెల్సీ అనురాధలను తీసుకువెళ్లి ప్రత్యేక పూజలునిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేసాను.అనంతరం అమ్మవారిని దర్శించుకోవడానికి తొలిసారిగా వచ్చిన మాజీ సిఎం భార్య భువనేశ్వరి మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి,మాజీ మంత్రి మణికుమారి,టిడిపి విశాఖ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు,పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి,ఆలయ కమిటీ సభ్యులు రామారావు,మాజీ చైర్‌పర్సన్ కాంతమ్మ,మాజీ ఎంపిపి బొర్రా విజయరాణి,టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు,బూరెడ్డి నాగేశ్వరరావు, అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,శ్రేణులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన నారా భవనేశ్వరి

పాడేరు,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:



నిజంగెలవాలి కార్యక్రమంలో భాగంగా పాడేరు,జి.మాడుగుల మండలాల్లో పర్యటించిన మాజీ సిఎం చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి తిరుగు పయాణంలో పాడేరు స్టేట్ బ్యాంకు ఎదురుగా ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం వద్ద కొంత సేపు నివాళులు అర్పించారు. సేరిబయలు గ్రామానికి సందర్శించారు. ఎమ్మెల్సీ అనురాధ,మాజీ మంత్రి మణికుమారి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు,ఎంవివి ప్రసాద్,విశాఖ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు, పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి,మాజీ చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ,మాజీ ఎంపిపి బొర్రా విజయరాణి, అనకాపల్లి టిడిపి నాయకులు దాడి రత్నాకర్ టిడిపి శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




**డాక్టర్ విఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ 5 ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా శిబిరంలో ర్యాలీని నిర్వహించి పాలీ బ్యాగ్‌లకు బదులుగా గుడ్డ సంచులు వినియోగాన్ని ప్రోత్సహించే సందేశంతో కూడిన స్లోగన్ చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు సంబంధించి సాధారణ ప్రజలకు అవగాహన కల్పించామని జాతీయ సేవా పథకం అధికారి డా.పోలా ఉమామహేశ్వరరావు అన్నారు. వాలంటీర్లు పాల్గొన్నారు. --విశాఖపట్నం, ప్రభాతవార్త**

# 2,65,886 మందికి రూ. 53.32 కోట్ల రైతు భరోసా

## 36.643 మందికి 690.36 లక్షలు సున్నావడ్డీ : జిల్లా కలెక్టరు రవి పట్టన్‌శెట్టి

అనకాపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

జిల్లాలో 2 లక్షల 65 వేల 886 మంది రైతులకు రూ.53కోట్ల 32లక్షలు 5వ విడత వై.ఎస్.ఆర్. రైతు భరోసా అందజేసినట్లు జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి తెలిపారు. 36 వేల 643 మంది రైతులకు 6 కోట్ల 90 లక్షల36 వేలు వై.ఎస్.ఆర్. సున్నా వడ్డీ కూడా జమచేసినట్లు తెలిపారు. బుధవారం కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టరు, ప్రభుత్వవిప్ కరణం ధర్మశ్రీ కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ గత మూడేళ్ళగా జిల్లాలో మొత్తం 2,65,886 మంది రైతులకు రైతు భరోసాగా 1,625కోట్ల 68లక్షల 60వేల రూపాయలను వారి ఖాతాలకు జమచేసినట్లు చెప్పారు. సంవత్సరానికి రూ.13,500ల చొప్పున రైతుభరోసా, పి.ఎం.కిసాన్‌తో కలిపి ఇస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మహిళారైతులు, ఎస్.సి., ఎస్.టి.,బి.సి. మైనారిటీ రైతులకు ఇచ్చే రూ.13,500లు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తున్నదని వివరించారు. ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్.ఎల్.ఏ. కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతన్నల అభివృద్ధికి జగనన్న ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని రైతు భరోసా కార్యక్రమంతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ పెట్టుబడికి అప్పు చేయకుండా రైతు భరోసా, ప్రకృతి మూలంగా పంట నష్టం వచ్చినా కోలుకునేందుకు సున్నావడ్డీ పథకాలు ప్రవేశపెట్టారని చెప్పారు. అంతేకాకుండా రైతుకు ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహారాకాలు అందుబాటులో వుండేందకు, పండించిన పంటను అమ్ముకునేందుకు, తగిన సలహా, సహాయాలకు ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసినట్ల చెప్పారు. ప్రతి రైతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి రుణపడి వున్నారని చెప్పారు. వృద్ధులకు, వితంతువులకు పింఛన్లు, అమ్మఒడి మొదలైన అనేక పథకాలతో దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో సంక్షేమం పరవళ తొక్కిస్తున్నారని చెప్పారు. అంతకు ముందు తాడేపల్లి నుండి ముఖ్యమంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరు, విప్, వ్యవసాయాధికారి మోహనరావు పాల్గొన్నారు. జిల్లా వ్యవసాయ అభివృద్ధి సలహ మండలి ఛైర్మన్ చిక్కాలరామారావు జిల్లా నుండి వచ్చిన రైతులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

# ప్రియుడే కాల యముడు

## భీమిలి, తిమ్మాపురంలో వివాహిత హత్య -కిరాతకంగా మెడకు తాడు చుట్టి హతమార్చిన వైనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ప్రియుడే కాల యముడై ఓ వివాహితను కడతేర్చాడు. తాజాగా విశాఖలో వివాహేతర సంబంధం కారణంగా ఓ మహిళను అతి కిరాతకంగా ప్రియుడు హతమార్చాడు. వివరాల్లోకి వెళ్తే వివరాల్లోకి వెళితే చేపల తిమ్మాపురంలో నివసిస్తున్న కోనాడ రామ తల్లి(43) భర్త కొన్ని ఏళ్ల క్రితం మృతి చెందాడు. అప్పటి నుంచి ఇద్దరు పిల్లలతో చేపల తిమ్మాపురంలో నివాసం ఉంటుంది. ఇదిలా ఉండగా రామతల్లికి అదే ప్రాంతానికి చెందిన గరికిన దేముడు (47)తో పరిచయం ఏర్పడి సహజీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆమె ఇద్దరు పిల్లలు ఆమెకు దూరంగా ఉంటున్నారు. అయితే రామతల్లి తరచు ఫోన్స్ మాట్లాడుతూ ఉండడంతో ప్రియుడు గరికిన దేముడు అనుమానం పెంచుకున్నాడు. ఈ మేరకు మంగళవారం రాత్రి ఇద్దరి మధ్య పెద్ద ఘర్షణ జరిగింది. దీంతో వివేకాన్ని కోల్పోయిన ప్రియుడు బుధవారం ఉదయం రామతల్లిని ఇంట్లో అతికిరాతకంగా మెడకు తాడు చుట్టి మంచానికి కట్టి హత్య చేశాడు. అనంతరం నిందితుడు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పోలీసులకు లొంగిపోయాడు.సంఘటన స్థలానికి ఏసీపీ సునీల్ కుమార్, సీఐ.డి. రమేష్, చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. నిందితుడిని అదుపులో తీసుకుని విచారిస్తున్నారు.

# ప్రభుత్వ అంధ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన సీపీ రవిశంకర్

## విద్యార్థులకు దిశా దివ్యాంగ సురక్షపై అవగాహన

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనర్ ఏ.రవి శంకర్ ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో సాగర్ నగర్ వద్ద గల ప్రభుత్వ అంధ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు దిశా దివ్యాంగ సురక్షపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ముచ్చటించారు. బ్రెయిలీ లిపి ద్వారా విద్యార్థినులు అభ్యసిస్తున్న విధానం, కీ బోర్డును వినియోగిస్తూ టైప్ చేస్తున్న విధానం, వెయిట్ లిఫ్టింగ్, క్రికెట్‌తో పాటుగా పలు క్రీడలు ఆడుతున్న విధానం ప్రత్యక్షముగా చూసి తెలుసుకున్నారు. ప్రత్యేకంగా అంధులు ఓటు వేసే విధానం చూసి తెలుసుకున్నారు. ఇప్పటివరకూ దిశా దివ్యాంగ సురక్ష టోల్ ఫ్రీ నెంబర్ 7337324466పై ఉన్న అవగాహన తెలుసుకున్నారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్‌కు ఆపదలో ఉన్నప్పుడు వీడియో కాల్, వాయిస్ కాల్, టెక్స్ట్ మెసేజెస్ లేదా వాయిస్ మెసేజెస్ ద్వారా పోలీసులను సంప్రదించి నట్లయితే తక్షణమే లోకల్ పోలీస్ వారిని అప్రమత్తం చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా బాధితుల కు తగిన రక్షణ కల్పిస్తామని భరోసా ఇచ్చారు. దివ్యాంగులు తమ సమస్యలను నేరుగా టోల్ ఫ్రీ నెంబర్ 7337324466 ద్వారా కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు ఫిర్యాదు చేసి తక్షణం స్థానిక పోలీసుల సహాయం పొందవచ్చని తెలిపారు. ఇప్పటి వరకూ ఈ టోల్ ఫ్రీ నెంబర్‌కు రాజస్థాన్, ఒరిస్సా, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ వంటి విసుమారు 12 రాష్ట్రాల నుండి 52 పైగా కాల్స్ వచ్చాయని, అందులో ఇతర రాష్ట్రాలు ప్రాంతాల కాల్స్‌ను ఆయా ప్రాంతాల కంట్రోల్ రూంలకు తెలిపామని, వారుపై దిశా దివ్యాంగ సురక్ష టోల్ ఫ్రీ నెంబర్ల పట్ల తమ హర్షం తెలిపారు. సీపీ రవిశంకర్ అంధ విద్యార్థినులతో మాట్లాడి ఎటువంటి ఆపదలో అయినా పోలీసు వారు తమకు అండగా ఉంటామని తెలిపారు. డెమో చుపించుట కోసం ఆశ్రమ పాఠశాల నుండి సదరు టోల్ ఫ్రీ నంబరుకు కాల్ చేసి, ఫిర్యాదు చేయగా, 5 నిమిషాల వ్యవధి లో అక్కడకు లోకల్ బ్లూ కోట్ పోలీసు వారు రావడం చూసి, దిశా దివ్యాంగ సురక్ష టోల్ ఫ్రీ నెంబర్ల ద్వారా తమ భద్రతకు మరింత భరోసా కల్పించారని, అందుకు సీపీకి ప్రత్యేక కృతజ్ఞతలు అనీ సదరు బాలికలు తెలియజేశారు.ప్రజలకు 0891-2523408 నంబరు ద్వారా డయల్ యువర్ సి.పి కార్యక్రమం నందు ప్రతీ నెల 1, 15వ తేదీలలో ఉదయం 11 గంటల నుండి 12గంటల వరకూ, వృద్ధుల ఫిర్యాదుల కోసం 12నుండి 12:30 వరకు నిర్వహించడం జరుగుతున్న విషయం విధితమే అదేవిధంగా ప్రతి నెల 02 మరియు 15వ తేదీలలో ఉదయం 11 గంటల నుండి 12 గంటల మధ్య అందుల సమస్యల నిమిత్తం వారికి 7337324466 నంబరును, దివ్యాంగుల సమస్యల నిమిత్తం వారికి 7337434422 నంబరుతో పాటుగా సైన్ లాంగ్వేజ్ తెలిసిన నిపుణులు అందుబాటులో ఉంచి వారి సమస్యలకు సత్వర పరిష్కారం చేపడుతామని తెలిపారు. అదేవిధంగా దిశా దివ్యాంగ సురక్ష కంట్రోల్, ఇతర సిబ్బందిని పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా ఒక ఇన్స్పెక్టర్ స్థాయి అధికారిని నియమించడం జరిగినది. మంగళవారం పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్.ఆర్ పురం వద్ద గల ప్రియదర్శిని సర్వీస్ ఆర్గనైజేషన్ నిర్వహిస్తున్న దివ్యాంగుల స్కూల్‌ను సీపీ సందర్శించిన విషయం విధితమే అందులో భాగంగా దివ్యాంగుల స్కూల్‌కు చెందిన 40 మంది విద్యార్థులకు ప్రత్యక్షంగా అవగాహన కలిగించుటకు కమిషనర్ వారి కార్యాలయ ఆవరణలో గల పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్, దిశా దివ్యాంగ సురక్ష కంట్రోల్‌ను చూపించారు. దివ్యాంగులు టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ వస్తే సైన్ లాంగ్వేజ్ తెలిసిన నిపుణులు కాల్ రిసీవ్ చేసుకుని, ఫిర్యాదు సైన్ లాంగ్వేజ్ ద్వారా తెలుసుకుని, వెంటనే పక్కనే ఉన్న కంట్రోల్ రూం సిబ్బందికి తెలియజేయడం, వారు సదరు దివ్యాంగ ఫిర్యాదిని సమీపంలో గల పోలీసు సిబ్బందిని పంపడం, దివ్యాంగ ఫిర్యాదికి వద్దకు చేరిన పోలీసులు తిరిగి కంట్రోల్ రూం వద్ద గల లాంగ్వేజ్ తెలిసిన నిపుణులుతో వీడియో కాల్ మాట్లాడి ఫిర్యాదును పరిష్కరించి, సదరు దివ్యాంగులిని సురక్షితంగా ఆమె గమ్యం వద్ద చేర్చే విధానం గమనించిన విద్యార్థులు దిశా దివ్యాంగ సురక్ష టోల్ ఫ్రీ నెం బరు ద్వారా తమ భద్రతకు మరింత భరోసా కల్పించారని, అందుకు సీపీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ గడువు నేటితో పూర్తి

## జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ

విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలో వ్యాపారం నిర్వహించిన వారు డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్సు గడువు నేటితో ముగుస్తుందని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ఉన్న వ్యాపారులు వారి వ్యాపారానికి సంబంధించిన ట్రేడ్ లైసెన్స్ లను ఫిబ్రవరి 29 సాయంత్రం 4గం.లలోగా పునరుద్ధరణ చేయించుకోవలసి ఉందని తెలిపారు. నిర్ణీత కాల పరిమితి దాటిన తదుపరి 25 శాతం అదనపు పెనాల్టీ చెల్లించుకోవలసి వుంటుందని తెలిపారు. కావున గడువు తేదీలోగా డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్సు ఫీజులను చెల్లించి లైసెన్సును పునరుద్ధరణ చేసుకోవలసినదిగా కమిషనర్ తెలిపారు. ట్రేడ్ లైసెన్సులు జీవీఎంసీ నుండి పొందకుండా వ్యాపారాలు నడపడం చట్టరీత్యా నేరమని తెలిపారు.

# నక్కపల్లి సిఐ అంబటి విజయకుమార్‌ను కలిసిన టిడిపి మత్స్యకార నాయకులు

నక్కపల్లి,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



నూతనంగా బాధ్యతలు చేపట్టిన నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అంబటి విజయ కుమార్‌ను మండలంలోని రాజయ్యపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన మత్స్యకారుల నాయకులు సంయుక్తంగా కలిసి అభినందనలు తెలిపారు. ఆయనను కలిసిన వారిలో మాజీ సర్పంచ్ పిక్కి శ్రీనివాసరావు, ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, సొసైటీ ప్రెసిడెంట్ పిక్కి కోదండరావు, జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి కోదండరావు (బుజ్జి) వాసుపల్లి శివాజీ, బిజెపి జిల్లా కమిటీ సభ్యులు మడదా రాంబాబు, పిక్కి దేముడు, పూజారి తాతీలు, చోడిపల్లి నాగేష్, బొంది బాబురావు, దైలపల్లి శ్రీను, జనసేన పార్టీ పిక్కి కిరణ్, జనసేన పార్టీ పిక్కి చిన్నారి, పీక్కి రమణ తదితరులు ఉన్నారు.

# రాజయ్యపేటలో టిడిపి ఇంటింట ప్రచారం



నక్కపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

రాజయ్యపేట గ్రామంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ అనే కార్యక్రమంతోపాటు శంఖారావం పేరుమీద ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల్లోకి తీసుకెళ్లి మహిళలకు వివరించి ప్రచారం చేయడం జరిగింది. సుమారు వృద్ధులు, మహిళలకు బాబుతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని గ్రామస్తులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ పిక్కి సత్తారావు, జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి కోదండరావు (బుజ్జి), బిజెపి జిల్లా కమిటీ సభ్యులు మడదా రాంబాబు, పిక్కి గోపి, పిక్కి చిన్నారి, పిక్కి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నాదెండ్ల మనోహర్‌ను కలిసిన బోడపాటి..



నక్కపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్‌ను జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. తాడేపల్లిగూడెంలో జరిగే సభలో మనోహర్ని కలిసి పలు విషయాలు ఆయన దృష్టి తీసుకెళ్లారు. ఆయన కలిసిన వారిలో జిల్లా సహాయ కార్యదర్శి కురుందాసు అప్పలరాజు, జనసేన పార్టీ నాయకులు పాము గణేష్ తదితరులు ఉన్నారు.

# ఒకచోట కలిసిన టిడిపి, జనసేన నాయకులు..

నక్కపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించి రానున్న కాలంలో ఏ విధంగా ముందుకు పోవాలనే విషయంపై పలు విషయాలు మాట్లాడుకునేందుకు జనసేన పార్టీ కార్యాలయంలో టిడిపికి చెందిన రాష్ట్ర రైతు సంఘం నాయకులు, మాజీ జెడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు, మాజీ దేవస్థానం చైర్మన్ సిహెచ్ఆర్ఎస్ఎన్ రాజు (పెంకుల రాజు) టిడిపి నాయకులు కర్రి వెంకట సత్యనారాయణ (కేవీ), కోసూరి శ్రీను (సెల్ శ్రీను), కొప్పిశెట్టి జగదీష్, వాసు, సీనియర్ పార్టీ నాయకులు అల్లాడ రాము తదితరులు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి ఆకేటి గోవిందరావుతో కలిసి మాట్లాడారు. అనిత విజయానికి ఉమ్మడిగా పని చేద్దామని మాట్లాడారు. జనసేన పార్టీ నాయకులు పాము గణేష్, చందర్రావు తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి..



నక్కపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

మండలంలోని గొడ్డిచెర్ల జాతీయ రహదారిపై మంగళవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. హెచ్‌సి కిషోర్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లికి చెందిన సన్నిధి సన్యాసిరావు(32) కాకినాడలోని ఒక వివాహానికి ఇక్కడి నుంచి తన బండి బయలుదేరాడు. గొడ్డిచెర్ల వద్దకు వచ్చేసరికి ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలిసిన వెంటనే 108 సిబ్బంది సంఘటన స్థలాన్ని చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. తీవ్రంగా గాయపడిన సన్యాసిరావును రక్షించే ప్రయత్నం చేయగా పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. బంధువులు ఫిర్యాదు మేరకు సీఐ అంబటి విజయకుమార్ ఆధ్వర్యంలో హెచ్‌సి కిషోర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# మంచినీటి బోరు ఏర్పాటు..

నక్కపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

మండలంలోని పెద్ద తీనార్ల గ్రామంలో ఆ గ్రామ ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు నిధులతో చేతి బోరును ఏర్పాటు చేశారు. బుధవారం ఈ బోరును ఎంపీటీసీ సభ్యులు మెరుగు నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మైలపల్లి శ్రీను, టిడిపి నాయకులు గోసల తాతారావు, పి.దేవుడు, కే.వెంకటరమణ, ఏ.చిట్టిబాబు, ఎం.జగ్గా, ఎం.నల్లోడు, వి.సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా విఘ్నేశ్వర ఆలయ ప్రారంభోత్సవం

## భక్తులతో కిటకిటలాడిన ఆలయం -5వేల మందికి అన్నదానం

నక్కపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



మండల కేంద్రమైన నక్కపల్లి వీవర్స్ కాలనీలో నూతనంగా నిర్మించిన విఘ్నేశ్వరస్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలు బుధవారం మధ్యాహ్నం నేత్రపర్వంగా సాగాయి. నాలుగు రోజుల పాటు ఆలయ ప్రారంభోత్సవాలు శాస్త్రోక్తంగా జరిగాయి. బుధవా రం ఉదయం ధ్వజస్తంభం, ఆలయ ప్రారంభోత్సవం, కలశ ప్రతిష్ట, విఘ్నేశ్వరస్వామి, భక్త మార్కండేయ, సరస్వతి దేవి విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమంలో అంగరంగవైభవంగా జరిగాయి. ముందుగా ఆలయంలో స్వామి వారిని గోమాత దర్శించుకునేలా ఏర్పాట్లు చేపట్టారు. అనంతరం వేలసంఖ్యలో భక్తులు ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ఉపమాక దేవస్థానం ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, వేదపండితులు పీసపాటి శేషాచార్యులు, కుమారస్వామి శర్మ నేతృత్వంలో ఆలయ ప్రారంభోత్సవం, దేవతామూర్తుల ప్రతిష్ట కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. అ నంతరం ఆలయం పక్కన ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక వద్ద సిద్ధి, బుద్ధి సమేత విఘ్నేశ్వరస్వామి ఉత్స వమూర్తులకు కల్యాణోత్సవం జరిపించారు. ఈ ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం ఆలయం వద్ద సుమారు 5వేల మంది భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు.

# మా.. భూములను డి-ఫారంగా గుర్తించి పరిహారం ఇవ్వాలని రైతులు డిమాండ్..



నక్కపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

మేము సాగులో ఉన్న భూములకు డి-ఫారం భూములుగా గుర్తించి ఏపీఐఐసీ భూసేకరణలో భాగంగా పరిహారం చెల్లించాలని కోరుతూ మండలంలోని వేంపాడు, అమలాపురం శివారు పాటిమీద గ్రామాలకు చెందిన రైతులు ఉప తహశీల్దార్ సత్యనారాయణకు బుధవారం వినతిపత్రం అందజేశారు. 100సం.గా ఈ భూములను సాగు చేసుకుంటుంటే అటువంటి భూములను డి-ఫారం భూములుగా గుర్తించకుండా గయ్యాలి భూములుగా పరిహారం ఇస్తామనడం సరైనది కాదని డి-ఫారంగా గుర్తించాలని కోరుతూ భూసేకరణ అడ్డుకుంటున్నామని సర్పంచ్ పెదపూడి శంకర్రావు, ఉప సర్పంచ్ నరసింగరావులు కలిసి వివరించారు. ఇప్పటికే ఈ భూములకు సంబంధించి కట్టిన పన్నులు పాస్ పుస్తకాలు అన్ని ఆధారాలు ఉన్నాయని వాటిని పరిశీలించి డి-ఫారం భూములుగా పరిహారం అందజేయాలని అంతవరకు హద్దులు నిర్ణయించవద్దని డిమాండ్ చేశారు. రైతులు విజ్ఞప్తి మేరకు పరిశీలించి తహశీల్దార్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు తెలియజేస్తామని రైతులకు చెప్పారు.

# ఉచిత ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులు పంపిణీ

గాజువాక, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త



గాజువాక జీవీఎంసీ 67వ వార్డు పాత గాజువాక వద్ద 200 మంది ముఠా కలాసీలకు ప్రధాని నరేంద్ర మోడీ గ్యారెంటీ ఐదు లక్షల రూపాయల ఉచిత ఆరోగ్య సదుపాయం గల ఆయుష్మాన్ భారత్ కార్డులు అందరికీ అందజేయడం జరిగింది. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక నియోజక వర్గం బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. పేద ప్రజల ఆరోగ్యానికి ప్రధాని మోదీ భరోసా కల్పిస్తున్నారని అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాట శ్రీను, గూటూరు శంకర్రావు మేస్త్రీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ టైలర్స్ దినోత్సవ వేడుకలు

గాజువాక, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త



రెడీమేడ్ రంగం విస్తరించడంతో టైలరింగ్‌కు గిరాకీ తగ్గి తమ పరిస్థితి దయనీయంగా మారిందని దర్జీలు బుధవారం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ టైలర్స్ దినోత్సవం సందర్భంగా గ్రేటర్ విశాఖ టైలర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పోర్ట్ హాస్ప టల్ దగ్గర కమ్యూనిటీ హాల్లో ప్రపంచ టైలర్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టైలరింగ్ మిషన్ సృష్టికర్త ఐజాక్ మెరిట్ సింగర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గ్రేటర్ విశాఖ టైలర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు సిహెచ్ యాదగిరి రెడ్డి మాట్లాడుతూ గత 27 ఏళ్లుగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. తాము ఎన్నిసార్లు అధికారులకు ప్రభుత్వానికి సామాజిక భవనం కోసం విన్నవించుకున్న కనీస స్పందన లేదన్నారు. సంయుక్త కార్యదర్శి కొల్లి సత్యనారాయణ మాట్లాడుతూ 27 ఏళ్ల క్రితం తాము స్థాపించిన తమ సొసైటీ దినదిన అభివృద్ధి చెంది సుమారు 150 షాపులకు చెందిన వెయ్యి మంది సభ్యులు ఉన్నారన్నారు. తమని ప్రభుత్వం గుర్తించి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. గంటల తరబడి కుట్టు మిషన్‌పై కూర్చుని దుస్తులు కుట్టాల్సి రావడంతో టైలర్లకు అనేక అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయన్నారు. వెంటనే తమ సొసైటీ సభ్యుల కనీస అవసరాల నిమిత్తం సామాజిక భవనాన్ని మంజూరు చేసి ఇతర రంగాలకు ప్రభుత్వం చేస్తున్న రుణ పథకాలను తమకు వర్తింప చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వి డెంటల్ డైరెక్టర్ రమేష్ కెఎంకె మాట్లాడుతూ తాను కూడా ఒక దర్జీ కుటుంబానికి చెందిన వ్యక్తినని ఎప్పటి నుంచో మిమ్మల్ని కలుసుకోవాలన్న కోరిక ఈరోజు నెరవేరిందని అన్నారు. ప్రస్తుతం టైలర్ల ఆర్థిక స్థితి అంతగా బాగోలేదని వాళ్ళ పరిస్థితి చూస్తుంటే చాలా బాధగా ఉందన్నారు. తనవంతు సాయంగా ఒక పేద టైలర్ కు రూ.5వేల నగదును అందజేస్తానన్నారు. అదేవిధంగా టైలర్స్‌కు వీ డెంటల్‌లో ఉచిత కన్సల్టేషన్ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి సిహెచ్ వేణు, కోశాధికారి సిహెచ్ తిరుపతిరావు, సభ్యులు బి.ఇషక్, ఆర్కే, నరసింగరావు, మోహన్, అధిక సంఖ్యలో టైలర్లు పాల్గొన్నారు.



# ఘనంగా సైన్స్ డే..

యలమంచిలి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రీజినల్ ఇన్‌చార్జ్ రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ శ్రీ చైతన్య కరిక్యులంలో విద్యార్థులకు పాఠ్య బోధనతో పాటు సైన్స్‌కు సంబంధించిన ప్రయోగ నమూనాలను తయారు చేయించడం ఒక కార్యక్రమంగా ఉందని, పిల్లల్లో ఉన్న సృజనాత్మక శక్తిని గ్రహించి వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయడమే శ్రీ చైతన్య విద్యా సంస్థల ప్రధాన కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్ట్ నమూనాలను పరిశీలించి వాటిలో మేటి అయిన ప్రాజెక్టులకు పాఠశాల ప్రిన్సిపల్ రిషికేశ్ దాస్, అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ వెంకటరమణ, డీన్ దత్తు, ఏఓ ప్రకాష్, అసిస్టెంట్ డీన్ శ్రీనివాసరావు, సైన్స్ ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ప్రాజెక్టు నమూనాలను తయారుచేసిన అందరు విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జంప పాలెం పాఠశాల యందు విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎగ్జిబిట్స్ తయారుచేసి 16 నమూనాలను ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులను విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

# మండలంలో మిన్నంటిన సైన్స్ సంబరాలు

నక్కపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



నక్కపల్లి మండలంలో పలు ఉన్నతపాఠశాలల్లో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్న సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయులు పర్యవేక్షణలో చిన్నారులచే రూపొందించిన పలు ప్రయో గాలను ప్రదర్శనగా ఉంచారు. ఆ ప్రదర్శనలకు సంబంధించిన వివరాలను ఉపాధ్యాయులకు, విద్యార్థుల కు అవగాహన కల్పించారు. రాజయ్యపేట, దేవవరం నక్కపల్లి బాలురు, బాలికల హైస్కూలు, జానకయ్య పేట, చినదొడ్డిగల్లు, వేంపాడు, కె.జి.బి.వి.తదితర పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు ఈ వైజ్ఞానిక ప్రదర్శనలను ప్రారంభించారు.రాజయ్యపేట హైస్కూలు హెచ్.ఎం.నారాయణరావు మాట్లాడుతూ విద్యా ర్థులలో నిగూఢంగా దాగిఉన్న తృష్ణ, సృజనాత్మక, మేధస్సును బయటకు వెలికితీసేందుకు ఈ ప్రద ర్శనలు దోహదపడతాయన్నారు. దేవవరంలో ప్రధానోపాధ్యాయుడు వేమగిరి నూకరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులు రూపొందించిన పలు ప్రదర్శనలు అందరినీ ఆకట్టు కున్నాయి. సమాజంలో సవాల్‌గా నిలిచే సమస్యలకు పరిష్కారాన్ని కనుగొనే దిశగా విద్యార్థి దశనుండి శాస్త్రీయ, వైజ్ఞానిక దృక్పధాన్ని అలవరచుకోవాలని అన్నారు. ఇటీవల కాలంలో తొలిప్రయత్నంలోనే అంగారకుడిపై ప్రయోగం విజయవంతంచేసి ప్రపంచ అంతరిక్ష ప్రయోగాల చరిత్రను తిరగరాసిన ఘనత భారత్‌కే దక్కిందన్నారు. స్థానికబాలుర హైస్కూలు హెచ్.ఎం.రాణీలలిత మాట్లాడుతూ వైజ్ఞానిక రంగంలో భిన్నముఖాలను తెలుసుకుంటూ ప్రతీ విద్యార్థి జిజ్ఞాస, ఉత్సుకతను అలవరచుకోవాలన్నారు. బాలికల హైస్కూలు హెచ్.ఎం.సుందరరావు మాట్లాడుతూ కేవలం తరగతిలో నాలుగు గోడల మధ్యనే పరిమితంకాకుండా పుస్తకాలలో ఉన్న అంశాలతో పాటు సామాజిక పరిసరాల విజ్ఞానాన్ని తెలుసుకోగలి గితే ఎన్నో పరిశోధనాత్మక అంశాలు వెలుగులోకి వస్తాయన్నారు. చినదొడ్డిగల్లు హైస్కూలు హెచ్.ఎం. మాట్లాడుతూ స్థానికంగా ఉంటున్న సమస్యలకు పరిష్కారం కనుగొనేలా వివిధ ప్రాజెక్టులు ను రూప కల్పన చేసేవిధంగా విద్యార్థులు తయారు కావాలన్నారు. జానకయ్యపేట హైస్కూలులో నిర్వహించిన సైన్స్ విజ్ఞాన సంబరాలను హెచ్.ఎం.త్రినాధరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రముఖ శాస్త్రవేత్త సి.వి.రామన్ నోబుల్ పురస్కారం పొందిన కారణంగా ఈ వేడుకలు నిర్వహిం చుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆయన స్పెక్ట్రో స్కోప్ అనే పరికరం తయారు చేశారని, దీనిద్వారా పదార్ధ నిర్మాణం, కాలపరిమితి, ఆకృతి తదితర అంశాలను కనుగొనవచ్చని వీటిపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. వేంపాడు ఉన్నతపాఠశాలలో హెచ్.ఎం.నరశింగరావు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు సైన్స్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

గాజువాక,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త



ప్రతి ఒక్కరూ మూఢనమ్మకాలను విడనాడి, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బుధవారం సైన్స్ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన సదస్సులో ఆమె ముఖ్య వక్తగా మాట్లాడుతూ క్రమబద్ధంగా విజ్ఞానాన్ని ఆర్జించడమే సైన్స్ అని, ప్రతి ఒక్కరు హేతువు, పరిశోధన, ప్రయోగాలపై ఆధారపడి నిర్ణయాలు తీసుకోవడం అలవర్చుకోవాలని ఆమె అన్నారు. ప్రకృతిలో నిత్య సత్యాలను కనుగొని, వాటిని పరిశీలించి, వాటికి సంబంధించిన సమాచారాన్ని సేకరించి, దానిని వర్గీకరించి, సిద్ధాంతాలను, సూత్రాలను నిర్మించడమే సైన్స్‌లోని ముఖ్యాంశము అని ఆమె అన్నారు. పరిశోధన, ప్రయోగాలు చేయడం ద్వారా భవిష్యత్తును ఊహించడం, ప్రపంచమంతా ఒకే విధమైన సూత్రాలను కనిపెట్టడం శాస్త్ర లక్షణాలని అన్నారు. సైన్స్ వల్ల కలిగే లాభాలను సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయదేవి వివరించారు. సైన్స్ ద్వారా మహిళల జీవితాల్లో వచ్చిన మార్పు గురించి విద్యార్థినులు బృందాలుగా ఏర్పడి, చర్చించారు. సదస్సు నిర్వాహకులను, విద్యార్థినులను ప్రిన్సిపాల్ డా.సిస్టర్ ప్రేమకుమారి అభినందించారు.

# విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన ప్రారంభం

చోడవరం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా చోడవరం మండల విద్యాశాఖాధికారి ఎన్.జయలక్ష్మి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జుత్తాడలో ఏర్పాటు చేసిన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు రోజువారీ జీవితంలో ఉపయోగించే సైన్స్ ప్రాముఖ్యత గురించి సందేశాన్ని వ్యాప్తి చేయడానికి జాతీయ సైన్స్ జరుపుకుంటామని, శాస్త్రీయ దృక్పథం గల విద్యార్థులకు అవకాశం కల్పించడం, ప్రోత్సాహించడానికి ఈ ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. పాఠశాలలో అందరు విద్యార్థులు ఏదో ఒక ప్రాజెక్ట్‌తో పాల్గొనడం పట్ల జుత్తాడ ప్రధానోపాధ్యాయులు వి.వి.శేషగిరిరావుని, ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం పాఠశాలలో పదవి తరగతి విద్యార్థులు పాఠశాలకు బహుకరించిన వాటర్ కూలింగ్ కేన్‌లను ప్రారంభించారు. ఈ సందర్భనలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు, సి.ఆర్.పి.కె.వి.ఎం.నాయుడు పాల్గొన్నారు.

# సిహెచ్ నాగవరంలో వైసీపీ నుండి టిడిపిలో చేరిక

## పార్టీ కండువాలతో ఆహ్వానించిన అయ్యన్న



గొలుగొండ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

తెలుగుజాతి ఉన్నంతకాలం తెలుగుదేశం పార్టీ ప్రజలతోనే ఉంటుందని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. మండలంలో సిహెచ్ నాగపురం గ్రామం నుండి వైసీపీకి చెందిన ఆరు కుటుంబాలు అయ్యన్న సమక్షంలో టిడిపిలో చేరారు. వీరిని అయ్యన్న పాత్రుడు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ అందరికీ కూడా ఆహ్వనమే పలుకుతుందని ఎవరు వచ్చినా స్వాగతిస్తామని అయ్యన్న అన్నారు. అభివృద్ధికి తెలుగుదేశం పార్టీగా నిలుస్తుందని నాడు చేసిన అభివృద్ధిని ఏడు ఉందా అంటూ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామారావు మాట్లాడుతూ వైసీపీ పార్టీ వేధింపులు వారి తీరు నచ్చకే తెలుగుదేశం పార్టీకి వచ్చారని అన్నారు. గ్రామం నుండి మరికొంతమంది అయ్యన్న వెంటనేడిచేందుకు త్వరలో పార్టీలో చేరుతారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అమ్మలాంటిదని ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, సీనియర్ నాయకులు చిటికెల సాంబమూర్తి, మాజీ జడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్, గ్రామ పార్టీ నాయకులు బొప్పన ప్రసాద్ గ్రామ పార్టీ అధ్యక్షులు కలం నాగేశ్వరరావు, బూత్ కన్వీనర్ గణేష్‌తో పాటు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒడిశా రాష్ట్రం నుంచి ముంబైకి తరలిస్తున్న గంజాయి పట్టివేత



చింతూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

ఒరిస్సా రాష్ట్రం మోటు నుండి ముంబైకు బైక్‌పై 75వేల విలువగల 25 కేజీల గంజాయి తరలిస్తుం డగా చట్టి జంక్షన్ వద్ద వాహనాల తనికి చేస్తున్న చింతూరు ఎస్సై శ్రీనివాసరావు తన సిబ్బందితో పట్టుకున్నారు. ముంబైకి చెందిన ఇద్దరు, మహమ్మద్ నయిం మీర్జా, ఆలియా నయింమీర్జాలను ఒడిస్సాకు చెందిన కబాసి భిమాను అదుపులోకి తీసుకుని విచారించారు మరొకరు పరారీలో ఉన్నారు. రెండు మొబైల్‌లు, ఒక బైకు సీజ్ చేశామన్నారు. నిందితులను కోర్టుకు తరలిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# 1న దుర్గ నగర్ తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

1న శుక్రవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు మధురవాడ సబ్ స్టేషన్ నందు గల 11కెవి చంద్రంపాలెం ఫీడర్‌పై మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడునని చంద్రంపాలెం, మధురవాడ మెయిన్ రోడ్, దుర్గ నగర్-1, దుర్గ నగర్-2, కృష్ణనగర్, పోర్ట్ కాలనీ, మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్ జోన్-3, విశాఖపట్నం తెలిపారు.

## బొడ్డవరలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్

శృంగవరపుకోట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త




మండలంలోని బొడ్డవర ప్రాంతంలో జిందాల్ సంస్థకు సంబంధించి భూములలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. 1166 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్క్‌ను ఏర్పాటు చేయనున్నారు. సుమారు 15 వేల కోట్ల పెట్టుబడులతో పార్క్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఇక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు జరిగితే 45 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. అలాగే బొడ్డవర ప్రాంతం కూడా బాగా అభివృద్ధి చెందితే గత 15 సంత్సరాల క్రితమే అల్యూమినియం పరిశ్రమను ఏరాపటు చేయాల్సి ఉన్నప్పటికీ కొనిన అనివార్య కారణాల రీత్యా పరిశ్రమ ఏర్పాటు నిలిచి పోయింది. ఇక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు సంబందించి మార్చి నెల మొదటి వారంలో ముఖ్యమంత్రి జగన్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరగనుననట్లు సమాచారం.

## వాలంటీర్లకు వందన కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి

మెంటాడ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



మండల కేంద్రంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర ముఖ్య అతిథిగా హాజరై వాలంటీర్లకు సేవా పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వాలంటరీ వ్యవస్థను తీసుకొచ్చి ప్రజలకు నేరుగా సేవలు అందిస్తున్నారన్నారు. వాలంటీర్ల సేవలు గుర్తించి వారికి సేవా పురస్కారాలు అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం జన్మభూమి కమిటీలు పెట్టే దోచుకోవడం కాకుండా ప్రతి కుటుంబానికి ప్రతి పథకం అందే రీతిగా వ్యవస్థను ఏర్పాటు చేస్తే పవన్‌కల్యాణ్ చంద్రబాబు తోడు దొంగలు ప్రజలను మభ్యపెట్టి మళ్ళీ అధికారం కావాలని అడుగుతున్నారు. 15 సంవత్సరాలు ప్రజలకు ఏం చేశారని చేసింది చెప్పలేని పరిస్థితిలో ఉన్నారని జగన్మోహన్‌రెడ్డి ఐదు సంవత్సరాలు అభివృద్ధి చూసి ఓర్వలేక వీధి నాటకాలు వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు, వైస్ ఎంపిపిలు సారికి ఈశ్వరరావు, పొట్టంగి దుర్గా, సచివాలయ కన్వీనర్ కనిమెరక త్రినాథ్‌రావు మండల పార్టీ అధ్యక్షుడు రాయిపల్లి రామారవు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచ్‌లు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

శృంగవరపుకోట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు ఎస్.కోట మహంతీస్ కౌముది గ్లోబల్ పాఠశాల బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు కెమిస్ట్రీ( ఐఐటి ఖరగ్‌పూర్) పి.బాస్కరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలను ఆయన పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల శాంతి మోహంతి, పలువురు పాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్లోబల్ పాఠశాలలో ఆకట్టుకున్న సైన్స్ విజ్ఞాన ప్రదర్శన

గుర్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



మండలంలో గుజ్జింగివలస గ్రామంలో ఉన్న గోబల్ ఆంగ్ల పాఠశాలలో సైన్స్‌వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. బుధవారం జరిగిన సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గూడెం సొసైటీ చైర్మన్ రెడ్డి మురళీధర్‌రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యభివృదిధని వెలికి తీసేందుకు ఇలాంటి సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని అన్నారు. రానున్న రోజుల్లో పోటీతత్వం పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థినీ విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచడానికి కృషి, పట్టుదల ఎంతో అవసరమన్నారు. కాబట్టి విద్యార్థులంతా పట్టుదలతో అనుకున్న లక్ష్యాలను సాధించడానికి ఇప్పటి నుంచే పోటీతత్వంతో అభివృద్ధికి బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రం ఆకస్మిక తనిఖీ :



సాలూరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

సాలూరు పట్టణ బంగారమ్మ కాలనీలో ఉన్న అంగన్వాడీ సెంటర్‌ను ఐసిడిఎస్ జిల్లా పీడి ఎం.ఎస్.రాణి బుధవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో టీజర్‌లు ప్రీ స్కూల్ పిల్లలతో ఎక్టివ్‌గా ఆట పాటలు ఆడించడం చూసి ఆనందం వ్యక్తం చేశారు. అలాగే పిల్లల ఎత్తు, బరువులు ప్రతి నెల కరెక్ట్‌గా పరిశీలించి వారి తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచన చేశారు. అనంతరం అంగన్వాడీక ఏంద్రం రికార్డులు పరిశీలించి అంగన్వాడీ కార్యకర్తలను అభినందించారు. పీడి రాణి మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ కేంద్రంలో కూడా ఇదే విధంగా టీచర్లు, హెల్పర్లు విధులను సక్రమంగా నిర్వహించేటట్లు చూడానలి సీడి పిఒ సత్యవతి కొన్ని సూచనలు చేశారు. అంగన్వాడీ కార్యకర్లఉ ప్రవీణ, పద్మ, హెల్పర్లు పాల్గొన్నారు.

## షెడ్యూల్ ఏరియాలో గిరిజనులను చేర్చాలి

మెంటాడ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



మండల కేంద్రంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సదస్సుకు సీపీఎం పార్టీ మండల నాయకులు తామరాపల్లి సోములు అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.లోకనాదం మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు గడుస్తున్నా గిరిజన బతుకుల్లో దళితుల పేదల బతుకుల్లో మార్పు రావడం లేదు. దీనికి ఇప్పటివరకు పాలించిన పాలకలే కారణమని తెలిపారు. మండలం ఏజెన్సీ పరిధిలోకి చ్చేకుండా గిరిజనులకి భూమి లేకుండా చేశారు. షెడ్యూల్డ్ ఏరియాలో చేర్చాలని కాలంగా పోరాడుతున్న గిరిజనులు పట్టించుకోకుండా గిరిజన మంత్రులు కూడా అన్యాయం చేస్తున్నారని తెలిపారు. గిరిజన సలహ కమిటీ చైర్మన్ చేసి రాజ్యాంగ బద్దంఆ భూమిపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి 75 ఏళ్ళు సరిపోదా అని ప్రశ్నించారు. అలాగే ఇప్పటికే సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వటం లేదు. పట్టా నుంచే భూములు చూపడం లేదు. కబ్జాకి గురైన భూముఎలను తిరిగి పేదలకి ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. నిజంగా పేదల పక్షాన వైఎస్సార్ ప్రభుత్వం నిరూపించుకోవాలంటే తక్షణమే రిటైర్డ్ జడ్జితో కమిటీ వేసి సర్వే చేసి పేదలకు భూమి దక్కే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాబట్టి భూమి దక్కాలి బతుకు నిలబడాలంటే భూమి సాధించే వరకు పోరాటం కొనసాగించాలి. ఎర్రజెండా మీకు నిరంతరం అండదండగా ఉంటుందన్నారు. పోరాటం ఐకమత్యంతో సాధించుకునే వరకు సాగిచంఆలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు జి.శ్రీనివాస్, మెంటాడ మండల నాయకులు రాకోటి రాములు, హరికృష్ణ, వేణి చిలకయ్య, పెదరాము, కృష్ణవేణి, రవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్‌డే

బలిజిపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



మండలంలో అరసాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో నేడు సైన్స్‌డే సందర్భంగా పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ సైన్స్‌ను దేను ఏర్పాటు చేయడం జరిగింది. స్వయంగా పాఠశాల విద్యార్థినీవిద్యార్థులచే నిర్వహించడం జరిగింది. దీనికి సంబందించిన ఉపాధ్యాయులతో కూడినటువంటి సైన్స్ పరికరాలతో ఈ అక్కడ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో మొదటిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రారంభించి డాక్టర్ సి.వి.రామన్‌కి పూలమాలతో సత్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థిని వారి నైపుణ్యాన్ని బట్టి సైన్స్ పరికరాలు ఉపయోగించి ఒక్కొక్క విద్యార్థి ఒక్కొక్క ఎగ్జిబిషన్ చూపించి వారి నైపుణ్యాన్ని చూపించి ప్రదర్శనశాలలో ఉంచారు. ఇందులో ప్రధాన ఉపాధ్యాయులు సి.హెచ్. రమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ అభయాంజనేయ ఆలయ వార్షికోత్సవం

లక్కవరపుకోట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



మండలంలోని ఎల .కోట మేజర్ పంచాయతీ హాస్టల్ జంక్షన్ వద్ద నియోజకవర్గంలోనే అత్యంత ఎత్తైయిన విగ్రహం ఆయన శ్రీ అభయాంజనేయ ఆలయ వార్షికోత్సవం బుధవారం ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు అక్కాజోష్యుల శ్రీహరిశర్మ ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు పులిహోర పొట్లాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సంఘం గోవిందరావు, కమిటీ సభ్యులు తరిని వెంటరమణ, శ్రీనాదు బాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బిలి శ్రీ చైతన్యలో విజ్ఞాన శాస్త్ర దినోత్సవాలు

బొబ్బిలి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

స్థానిక చర్చి సెంటర్‌లో చారిత్రాత్మక విజయాలకు అగ్రగామి అయిన శ్రీ చైతన్య పాఠశాలలో భారతదేశ ప్రముఖ జాతీయ శాస్త్రవేత్త సర్ సి.వి.రామన్ జన్మదినోత్సవం సందర్భంగా జాతీయ విజ్ఞాన శాస్త్ర ఉత్సవాలు చూపరులను సందర్శకులను అబ్బుర పరిచే విధంగా అత్యద్భుతంగా జరిగాయి. ఈ సైన్స్‌డే ఉత్సవాన్ని పురసక్రించుకని పాఠశాల విద్యార్థులు మొత్తంగా బౌతిక రసాయన జీవిశాస్త్రలకు సంబందించి 243 సైన్స్ ఆవిష్కరణలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి పాల్గొని ప్రసంగించారు. మనుగడకు అభివృద్ధికి సైన్స్ ఎంతో దోహదపడుతుందని, విద్యార్థులు ఇంకెన్నో నూతన ఆవిష్కరణలు కనుగొని సి.వి.రామన్ అబ్దుల్ కలాతం వంటి వారిలా ఎదగాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, పాఠశాల డీన్ దుర్గాప్రసాద్, సహాయ డీన్ పాదాలనాయుడు, ఇన్‌చార్జి ప్రసాద్, ఫిజిక్స్ హెచ్‌డిఒ నాగేంద్ర ఏజీఎం సురేష్,. ఆర్.ఐ శ్రీనివాసరావు, కోఆర్డినేటర్ బాలరాజు అభినందించారు.

## ముఖ్యమంత్రిని ఓడించండి!

### వై.వి.రాజేంద్రప్రసాద్ పిలుపు

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వై.వి.వి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మి ముత్యాలరావు, విజయనగరం సర్పంచ్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట దర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న 16 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రెండు నెలల్లో జరగబోయే రాష్ట్ర అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో స్థానిక సంస్థల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఓడించాలని అందుకు రాష్ట్రంలోని అందరూ సర్పంచ్‌లు సహకరించాలని రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. 12,918 గ్రామాల్లోని మూడు కోట్ల యాభై లక్షల మంది గ్రామీణ ప్రజలకు ఈ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఉత్సవ విగ్రహంలాగా మిగిలిపోయే అసమర్థులుగా, చేతగాని వారిలా మా గ్రామ ప్రజల ద్వారా నిందలు ఎదుర్కొంటున్నామన్నారు. పంచాయతీకి వచ్చే నిధులను ప్రజాప్రతినిధులకు తెలియకుండా ఈ ముఖ్యమంత్రి వేరే కార్యక్రమాలకు వినియోగించడంతో మేము తీవ్ర అన్యాయానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీకి చెందిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఉండటం పరిస్థితి ఎంత తీవ్రతంగా ఉందో హితవు పలికారు. తక్షణమే ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.ప్రతాప్‌రెడ్డి, విజయనగరం జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సోమునాయుడు పాల్గొన్నారు.

## మూడు చక్రాల వాహనాల పంపిణీ

### జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :



మానవసేవే మాదవసేవ అన్న లక్ష్యంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం జిల్లాపరిషత్ చైర్మన్ కార్యాలయంలో రాజాం మండలం బొద్దాం గ్రామానికి చెందిన కె.శృతి, కొటారిపురానికి చెందిన బట్న భవాని, గుర్ల మండలం చింతపల్లి పేట గ్రామానికి చెందిన పట్నాన సన్యాసినాయుడు అనే ముగ్గురు దివ్యాంగులకు బ్యాటరీ మూడు చక్రాల వాహనాలను అందజేశారు. అనంతరం ఇటీవలే బొద్దాం గ్రామానికి చెందిన బండి పార్వతి విద్యుత్ షాక్‌తో మృతి చెందగా వారి భర్త బండి బాస్కర్‌కు జిల్లా పరిషత్ సాధారణ నిధుల నుంచి యాభై వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో గుర్ల ఎంపిపి ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు, రాజాం వైస్ ఎంపిపి నక్క వర్షిణిమోహన్, బొద్దాం సర్పంచ్ ప్రతినిధి నక్కా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్‌డే ఉత్సవాలు

లక్కవరపుకోట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :



మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ సైన్స్‌డే ఉత్సవాలను బుధవారం నిర్వహించారు. కొట్యాడ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం పద్మావతి ఆధ్వర్యంలో జమ్మాదేవిపేట జ్యోతిబా పూలే బీసీ బాలికల పాఠశాలలో ప్రిన్సిపల్ యు.విజయకుమార్ ఆధ్వర్యంలో సీవీ రామన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు వివిధ సైన్స్ ప్రయోగాలకు సంబందించిన మోడల్స్‌ని తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర భంగా సైన్స్ ఉపయోగం సమాజానికి ఎంత ఉందో వివరించారు. అలాగే వివిధ రంగాలలో ఎన్నో ఆవిష్కరణలు చేసిన శాస్త్రవేత్తల విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు అన్ని సబ్జెక్టులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి మంచి పేరుతేవాలి



శృంగవరపుకోట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని మండల వైస్‌ఎంపిపి ఇందుకూరి సుధారాజు తెలిపారు. బుధవారం మండలంలోని అలుగుబిల్లి, కిల్తంపాలెం, పెదఖండేపల్లి గ్రామాల్లో సచివాలయంలో సిబ్బంది, వాలంటీర్లతో ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్‌ఎంపిపి సుధారాజు మాట్లాడుతూ ప్రజల వద్దకే పరిపాలన అందించేందుకు ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిందని తెలిపారు. అవినీతికి తావులేకుండా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, మాజీ ఎంపిపి ఒంటి అప్పారావు, అలుగుబిల్లి సర్పంచ్ జగదీశ్వరి, ఎంపిటిసి చంద్రశేఖర్, పెదఖండేపల్లి సర్పంచ్ యాళ్ళ రమణ, ఎంపిటిసి బోదల దేముడు, మాజీ ఎంపిటిసి బోజంకి గోవింద పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త

## వెలుగు సిబ్బందిపై వెల్లివెత్తుతున్న విమర్శలు

గరుగుబిల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త




కార్యాలయం పని వేళల్లో ఏకంగా తాళం వేసి వెలుగు సిబ్బంది బయటకు వెళ్లడం పట్ల ఒక వైపు విమర్శలు వెల్లివెత్తుతుండగా ఇంకోవైపు మండల అధికారులు వెలుగు సిబ్బంది పనితీరుపట్ల విస్మయం వ్యక్తం చేస్తునానరు. జియ్యమ్మవలస మండలంలోని ఒక గ్రామంలో జరిగే ఫంక్షన్‌కు ఏకంగా వెలుగు కార్యాలయానికి తాళం వేసి వెళ్ళిన సిబ్బంది మాత్రం ఆసరా సమావేశానికి తోటపల్లి, గిజబ గ్రామాలు వెళ్ళామని పారవ ఈపురం మన్యం జిల్లా డిఆర్‌డిఏ అధికారులకు కట్టు కథలు చెప్పి నమ్మించే పనిలో ఉన్నారు. ఏకంగా కార్యాలయ పని వేళల్లో కార్యాలయానికి తాళం వేసి సిబ్బంది ఎవరి దన్నుతో బరితెగించి వెళ్ళారో ఉన్నతాధికారులు తేల్చాల్సి ఉంది. వెలుగు ఏపీఎం తన కింద స్థాయి సిబ్బందిచే పని చేయించడంలో విఫలమయ్యారన్న అపవాదులు, విమరశలు ఎదుర్కొంటున్నారు. అయినా కనీసం ఏపీఎంలో చలనం లేదని పలువురు ప్రజాప్రతినిధులు విమర్శిస్తున్నారు. అదేవిధంగా సదరు సిసి పని తక్కువ హడావుడి ఎక్కువ అన్న విమర్శలు చవిచూస్తున్నప్పటికీ ఏపీఎంకు చీమకుట్టినట్లయినా లేదని అంటున్నారు.

## 70 లక్షలతో బీటీ రోడ్డు ప్రారంభం

కురుపాం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



కురుపాం మేజర్ పంచాయతీ పరిధిలోని టి.జి.రోడ్డు నుంచి సీతంపేట గ్రామానిక బి.టి రోడ్డు నిర్మాణ పనులు ఒక కిలోమీటరు 70 లక్షలతో ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే రహదారి లేని గ్రామాలకు బీటీ రోడ్డును వేసి ప్రాధాన్య కల్పించినట్లు ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లె సుజాత, వాణిజ్య విభాగం జల్లా అధ్యక్షుడు అంధవరపు కోటేశ్వరరావు, సర్పంచ్ సుజాత, వైస్ ప్రెసిడెంట షేక్ ఆదిల్, జిల్లా కోఆప్షన్ సభ్యులు నిశారు, మండల కో అప్షన్ సభ్యుడు జిలాని పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యాసన ప్రక్రియ మెరుగ్గా ఉండాలి

రామభద్రపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



ప్రతీ విద్యార్థి అభ్యాసనాభివృద్ధి పొందేలా బోధనా పద్ధతులు ఉండాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు తమ బోధన ప్రక్రియలో ఎప్పటికప్పుడు మార్పులు చేసుకుంటూ ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ బోధనాభివృద్ధి పథకం రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ ఎస్.ఉపేంద్రరెడ్డి అన్నారు. బుధవారం ఉదయం స్థానిక మండల పరిధిలోని భూసాయివలస కస్తూరీబా గాంధీ బాలికల కళాశాలను రాష్ట్ర రీసోర్స్ పర్సన్ ఆకుల ప్రవీణ్‌కుమార్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎనిమిదోతరగతి విద్యార్థినీలకు పలు అంశాలపై అభ్యాసనలపై పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.స్థానిక కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ దమయంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులు అధిక దిగుబడులు సాధించేలా అవగాహన కల్పించాలి

### విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ-సెంచూరియన్‌లో స్మార్ట్ అగ్రికల్చర్ స్కూల్ ప్రారంభం

నెల్లిమర్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



రైతులు అధిక దిగుబడులు సాధించేలా వారిలో అవగాహన కల్పించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.బుధవారం ఉదయం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్ స్మార్ట్ అగ్రికల్చర్, రైతు సమ్మేళనాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ ప్రాంతంలో ఎక్కువ మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తారని గుర్తు చేశారు. వారికి మేలైన పంటల సాగుకు అవసరమైన మెళకువలను నేర్పాలని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి విద్య, ఆరోగ్యం, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. సెంచూరియన్ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డిఎన్ రావు మాట్లాడుతూ తక్కువ రసాయనాలతో పంటలు పండించే విధానంపై రైతుల్లో అవగాహన కల్పిస్తామని అన్నారు. పర్లాకిమిడిలో మాదిరిగా ఇక్కడ కూడా రైతు సమ్మేళనానికి శ్రీకారం చుట్టామని అన్నారు. ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నెముక వంటి వారని వ్యవసాయంలో మెళకువలు తెలుసుకుని మేలు రకం పంటలను పండించేలా వారిలో అవగాహన కల్పించాలని అన్నారు. దీనికి ముందర విశ్వవిద్యాలయంలో అమలు చేస్తున్న



నైపుణ్య కార్యక్రమాలు, అత్యాధునిక ప్రయోగశాలలు, స్టాళ్లను మంత్రి బొత్ససత్యనారాయణ తిలకించారు.వీటిగురించి వైస్ ప్రెసిడెంట్ డి.ఎన్‌రావు మంత్రి బొత్సకు వివరించారు. కృషి జాగరణ్ సహకారంతో స్మార్ట్ అగ్రికల్చర్ స్కూల్ ,రైతు సమ్మేళనం చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ. బెల్లాన చంద్రశేఖర్, ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు), బొబ్బిలి ఎంఎల్ఏ శంబంగి వెంకట చినఅప్పలనాయుడు, ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు,వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పి.పల్లవి,యాజమాన్య ప్రతినిధి రవీంద్ర, కృషి జాగరణ్ సిఇఒ డొమినిక్ , డీన్ అగ్రికల్చర్ డాక్టర్ పుష్పలత, డీన్ ప్రొఫెసర్ పిఎస్‌వి రమణారావు,డీన్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, డీన్ డాక్టర్ సన్నిడియోల్, డీన్ ప్రొపెసర్ మురళీ, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ఎస్ వర్మ, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు

## నెల్లిమర్ల రోడ్ మార్జిన్ ఆశీలు వేలం పాట రూ.2.29 లక్షలు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



నెల్లిమర్ల నగర పంచాయితీ రోడ్ మార్జిన్ ఆశీలు వేలం పాటను కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో బుధవారం నిర్వహించారు.2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఈ పాటను జంగాల వీధికి చెందిన సలాది కాత్యాయని 2,29,000 రూపాయిల ఖరారు చేసుకున్నారు. ఈ పాట సొమ్ముకు అదనంగా జిఎస్‌టిగా 41, 310 రూపాయిలు, రిజిష్ట్రేషన్ ఫీజుగా 6000 రూపాయిలను కాత్యాయిని అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. గత ఏడాది పాట సొమ్ము కన్నా ఈ ఏడాది 3882 రూపాయిలు పెరిగినట్లు కమీషనర్ బాలాజీ ప్రసాద్ వివరించారు.ఈ వేలం పాట కాలపరిమితి ఈఏడాది ఏప్రిల్ 1 నుంచి వచ్చే ఏడాది మార్చి 31 వరకు అమలులో ఉంటుందని ఆయన తెలిపారు.ఈ వేలం పాట నిర్వహణలో కమీషనర్‌తో పాటు మేనేజర్ టివిఎసప్ విశ్వేశ్వరరావు, ఆర్ఐ ఎ.రాజ్యలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

# 'భూతద్దం భాస్కర నారాయణ' అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది: హీరో శివ కందుకూరి

శివ కందుకూరి హీరోగా రూపొందిన యూనిక్ క్రైమ్ థ్రిల్లర్ భూతద్దం భాస్కర నారాయణ.. అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్‌తో సినిమాపై హ్యూజ్‌బజ్ క్రియేట్ చేస్తోంది.. స్నేహాల్, శశిధర్, కార్తీక్ నిర్మించిన ఈచిత్రంకు పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహించారు.. డిఫరెంట్ కంటెంట్‌తో రూపొందుతోంది.. మార్చి 1న విడుదల కానుంది.. ఈనేపథ్యలో ప్రీరిలీజ్ ట్రైలర్ వేడుకను ఘనంగా నిర్వహించారు.. హీరో శివ కందుకూరి మాట్లాడుతూ, ఈసినిమా ప్రమోషనల్ కంటెంట్‌ను ప్రేక్షులు అద్భుతంగా రిసీవ్ చేసుకోవటం ఆనందంగా ఉందన్నారు.. ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు అని తెలిపారు.. ట్రైలర్ కూడ అందరికీ నచ్చుతుందని తెలిపారు.. సినిమా చాలా అద్భుతంగా వచ్చిందని, సినిమాపై చాలా నమ్మకంగా ఉన్నామని తెలిపారు.. పరిశ్రమ నుంచి కూడ మంచి ఆదరణ లభించిందని తెలిపారు. ఓటిటి డీల్ క్లోజ్ కావటంతో మా సినిమాపై మరింత నమ్మకం పెరిగిందన్నారు. దర్శక, నిర్మాతలకు థాంక్స్ అన్నారు.. మార్చి 1న సినిమా రాబోతోందని తెలిపారు. దర్శకుడు మాట్లాడుతూ, పదేళ్లుగా పరిశ్రమలో ఉన్నానని, ఈసినిమాతో దర్శకుడిగా నా కల నెరవేరుతుందని అన్నారు.. కార్యక్రమంలో హీరోయిన్ రాశీసింగ్, శ్రీచరణ్ పాకాల, రాజ్‌కందుకూరి, నిర్మాత స్నేహాల్, శశిధర్ తదితరులు మాట్లాడారు.



## పాన్ ఇండియా రిలీజ్‌కు 'ది గోట్ లైఫ్'

మలయాళ సూపర్‌స్టార్ పృధ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్న ది గోట్ లైఫ్ (ఆడు జీవితం) సినిమా వెబ్‌సైట్‌ను లాంచ్ చేశారు.. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ ఈ సినిమాను వరల్డ్ క్లాసిక్ మూవీ లారెన్స్ ఆఫ్ అరేబియాతో పోల్చారు.. ది గోట్ లైఫ్ ఇనిమా ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వస్తుందని అన్నారు. రెహమాన్ ఈచిత్రానికి సంగీతం అందించారు.. ఈసినిమాకు సంబంధించి ఆడియో వేడుకను మార్చి 10న గ్రాండ్‌గా ర్వహించను




న్నారు.. మార్చి 28న చిత్రం మలయాళంతోపాటు తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో థియేటర్లలో విడుదల కానుంది. ఈసినిమాలో పృధ్వీరాజ్ సుకుమారన్‌తోపాటు హాలీవుడ్ యాక్టర్ జిమ్మీ లూయిస్, అమలాపాల్, కేఆర్ గోకుల్, అరబ్ ఫేమస యాక్టర్స్ తాలిబ్ అల్ బలూషి, రీక్ అబే ఇతర పాత్రల్లో నటించారు.. బెన్యామిన్ రాసిన గోట్ లైఫ్ నవల ఆధారంగా ఈ సినిమాను అవార్డు విన్నింగ్ డైరెక్టర్ బ్లెస్సీ రూపొందించారు.. ఈసినిమాను యజ్ఞంలా యూనిట్ పూర్తిచేసింది.. ఎడారి లొకేషన్స్ ప్రతికూల వాతావరణాన్ని తట్టుకుంటూ అరుదైన లొకేషన్స్‌లో చిత్రీకరణ చేశారు.. పాన్ఇండియా స్థాయిలో ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతి అందించనుందని మేకర్స్ తెలిపారు.

## న్యూజిలాండ్‌లో విష్ణు మంచు 'కన్నప్ప' రెండో షెడ్యూల్



డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్టు కన్నప్ప రెండో షెడ్యూల్ ప్రారంభమైంది.. ఈమేరకు యూనిట్ న్యూజిలాండ్‌కు వెళ్లింది. అక్కడ రెండో షెడ్యూల్‌ను ప్రారంభిస్తున్నట్టు తెలిపారు.. అల్‌రెడీ న్యూజిలాండ్‌లో 90 రోజులపాఉట నిర్విరామం గా ఫస్ట్‌షెడ్యూల్‌ను కంటిన్యూ చేశారనే సంగతి తెలిసిందే.. ఇది అయ్యాక యూనిట్ ఇండియాకు వచ్చింది.. తిరిగి కాస్త గ్యాప్ తీసుకుని టీం ఇపుడు రెండో షెడ్యూల్‌ను గ్రాండ్‌గా ప్రారంభించింది.. ఈ మేరకు అక్కడ దిగిన విష్ణు మంచు ఓ వీడియోను షేర్ చేశారు. ఇందులో మోహన్ బాబు, విష్ణు కన్పిస్తు న్నారు.. ఈ రెండో షెడ్యూల్‌లో ఒళ్లు గగుర్పొడిచే సీన్స్ చిత్రీకరిస్తున్నట్టుగా తెలుస్తోంది.. ఈచిత్రం అంతర్జాతీయ స్థాయిలో కూడా భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ముందెన్నడూ చూడిన దృశ్యకావ్యంగా ఇది ఉండబోతోందని తెలిపారు.. పాన్‌ఇండియా వైడ్‌గా రాబోతున్న ఈ చిత్రాన్ని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ , అవా ఎంటర్‌టైన్ డమెంట్స్ బ్యానర్లపై మోహన్‌బాబు నిర్మిస్తున్నారు.


న్యూ ఫొటో షూట్
రకుల్‌ప్రీత్ సింగ్

## 'రాజుగారి అమ్మాయి నాయుడుగారి అబ్బాయి' ట్రైలర్ రిలీజ్ ఈవెంట్

వెంకట శివ సాయి ఫిల్మ్స్ పతాకంపై మణికొండ శంకర్ రంజిత్ దర్శకత్వంలో సత్యరాజ్‌ను దర్శకుడిగా పరిచయంచేస్తూ ముత్యాల రామదాసు , నున్నాకుమారి సంయుక్తంగా నిర్మించిన చిత్రం రాజుగారి అమ్మాయి నాయుడుగారి అబ్బాయి. ట్రైలర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది.. తెలుగు సినీ దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్ చేతులమీదుగా ట్రైలర్‌ను విడుదల చేశారు. అనంతరం



ఆయన మాట్లాడారు.. అందరికీ కనెక్ట్ అయ్యే టైటిల్ అని అన్నారు.. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఉంటుందన్నారు.. సత్యరాజ్ మొదటి సినిమాగా దర్శకత్వం వహించారని తెలిపారు.. హీరో రవితేజ నున్నా ట్రైలర్‌లో బాగాచేశాడని అన్నారు.. పక్కింటి అబ్బాయిలా కన్పిస్తున్నాడని అన్నారు.. ఈచిత్రం ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. నిర్మాత ముత్యాల రామదాసు మాట్లా డుతూ, టైటిల్‌తోనే సినిమా పట్ల ఆసక్తి కలిగేలా చేశారన్నారు.. దర్శకుడికి మంచి విజన్ ఉందన్నారు. హీరో రవితేజ నున్నా మాట్లాడుతూ, నిర్మాతగారు మా వెనుకుండి సినిమాను విజయవంతం గా పూర్తి చేయించారన్నారు. కార్యక్రమంలో దర్శకుడు సత్యరాజ్ తదితరులు మాట్లాడారు.

## 'అరి' నుంచి వినోద్ వర్మ క్యారెక్టర్ ఫస్ట్‌లుక్

ఆర్‌వి రెడ్డి సమర్పణలో ఆర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి, తిమ్మప్ప నాయుడు పురిమెట్ల, శేషుమారంరెడ్డి నిర్మిస్తున్న చిత్రం అరి. వినోద్‌వర్మ, సూర్య పురిమెట్ల, అనసూయ భరద్వాజ్, సాయికుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.. పేపర్‌బాయ్ చిత్రంతో ప్రతిభావంతమైన దర్శ కుడుగా పేరు తెచ్చుకున్న జయశంకర్ దర్శక త్వంలో ఈ సినిమా రూపొందుతోంది.. అరిలో ముఖ్యపాత్రలో నటించిన వినోద్‌వర్మ క్యారెకటర్ ఫస్ట్‌లుక్‌ను ఇవాళ విడుదల చేశారు.. ఓ పెద్ద లైబ్రరీలో ఇంపార్టెంట్ విషయాలు నోట్ చేసుకుటున్న వినోద్ వర్మ స్టిల్ ఆసక్తికరంగా ఉంది.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమవుతోంది.. ఈ మూవీలో ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ భాగస్వామి కానుంది.. త్వరలో రిలీజ్‌కు రాబోతోంది..



## 'డాక్టర్ యోగి డైరీస్' ప్రారంభం

అకీరా డ్రీమ్ క్రియేషన్స్ పతాకంపై యోగేష్, ఆకృతి అగర్వాల్ హీరోహీరోయిన్లుగా సన్నీలియోన్ మరో ప్రధాన పాత్రలో నిర్మిస్తున్న చిత్రం డాక్టర్ యోగి డైరీస్.. ఇటీవల ఫిల్మ్‌నగర్ దైవసన్నిధానంలో పూజా కార్యక్రమాలు జరిగాయి.. సరికొత్త, కథ,కథనాలతో హర్షవర్ధన్, శ్రీదేవి మద్దాలి నిర్మిస్తున్నారు.. ఈచిత్రానికి రాజేష్ ప్రసాద్ ద్వయం దర్శకత్వం వహిస్తున్నారు.. ఈ పూజా కార్యక్రమానికి దర్శకులు వీరశంకర్, చంద్రమహేష్, విఎన్ ఆదిత్య, గవిరెడ్డి శ్రీనివాస్,





సూర్యతేజ, గీతా ఆర్ట్స్ అనీష్, వెంకటేష్, ఎన్ఎన్ గంగాధర్ తదితరులు హాజరయ్యారు.. దర్శకుడు వీరశంకర్ క్లాప్ ఇచ్చారు.. విఎన్ ఆదిత్య కెమెరా స్విచ్చాన్ చేశారు.. చంద్ర మహేష్ గౌరవ దర్శకత్వం వహించారు. నిర్మాత హర్షవర్ధన్ మాట్లాడుతూ, మంచి కథతో కుదిరిన కథే అని అన్నారు.. రాజేష్, ప్రసాద్ కథ చెప్పగానే లైవ్‌లో కూడా ఇలా జరుగుతాయా? అనే ఆశ్చర్యానికి లోనయ్యానని తెలిపారు.. 45 రోజుల్లో షూటింగ్‌ను పూర్తిచేయటానికి ప్లాన్ చేశామన్నారు.. మరో నిర్మాత శ్రీదేవి మాట్లాడుతూ, మంచి కథలను ప్రేక్షకులు అంగీకరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో నటుడు ఆదత్య శ్రీవాస్తవ్, హీరో యోగేష్ డిఓపి ప్రభాకర్‌రెడ్డి, సంగీత దర్శకుడు చైతన్ భరద్వాజ్, దర్శకుడు రాజేష్, ప్రసాద్ మాట్లాడారు.

## కొత్త మూవీ వివరాలు

యంగ్ హీరో శర్వానంద్ నటించిన సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చి చాలా రోజులైంది.. ఈఏడాదిలో ఆయన రెండు చిత్రాలతో అలరించనున్నారు. శర్వానంద్ ప్రస్తుతం శమంతకమణి, దేవదాస లాంటి చిత్రాలతో ఆకట్టుకున్న శ్రీరామ్ ఆదిత్యతో సినిమా చేస్తున్నారు.. శర్వా 35వ సినిమాలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.. కొన్ని నెలల క్రితం ఈ మూవీ షూటింగ్ లండన్‌లో జరిగినట్టు అప్‌డేట్ వచ్చింది. ఆ తర్వాత హైదరాబాద్‌లో కూడ జరిగినట్టు తెలిసింది.. అయితే పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈచిత్రానికి బిఓబి అనే టైటిల్ ఫిక్స్‌చేసినట్టు అప్పట్లో



టాక్ విన్పించింది.కథ మొత్తం ఓ భామ చుట్టూ తిరుగుతుందట.. అందుకే బిఓబి అని టైటిల్‌ను ఫిక్స్ చేశారని అంటున్నారు. కాగా మనమే అనే టైటిల్‌ను కూడ రిజిస్టర్ చేశారని తెలిసింది.. ఈ రెండింటిలో ఏదోఒకటి టైటిల్‌ను త్వరలో మేకర్స్ వెల్లడించనున్నారని తెలిసింది.. ఈ చిత్రంలో కీలకంగా ఉండే బాలుడి పాత్రను దర్శకుడు శ్రీరామ్‌కుమారుడు పోషిస్తూ బాలనటుడిగా ఎంట్రీ ఇవ్వబోతున్నారని తెలిసింది.. ఈ మూవీ నుంచి త్వరలో టీజర్ విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.. అంతేకాకుండా శర్వా సామజవరగమనతో సూపర్‌హిట్ కొట్టిన డైరెక్టర్ రామ్ అబ్బ రాజుతో మరో సినిమా చేస్తున్నారు. ఇటీవల పూజాకార్యక్రమాల కూడ జరిగాయి.. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈచిత్రంలో ముగ్గురు భామలు ఉండనున్నట్టు తెలిసింది..

## సేవాకార్యక్రమాలతో జీవితం ఆనందంగా మారిపోయింది....

మన అమెరికా తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 17 నుంచి మార్చి 10 వరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది.. కాగా బుధవారం కోట్ల విజయభాస్కరరెడ్డి స్టేడియంలో జరుగుతున్న కంటి కాటరాక్ట్ ఆపరేషన్ల శిబిరం ముగిసింది..ఈ సందర్భంగా మాట అధ్యక్షుడు శ్రీనివాస్ గనగోని మాట్లాడుతూ, మాట ప్రారంభించిన పదినెలల్లోనే 22 బ్రాంచిలను దాదాపు 5వేల మందితో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు.. ఇండియా ఈనెల 17న వరంగల్‌లో




500 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు , జనరల్ మెడిసిన్ ట్రీట్‌మెంట్, ఉచిత మందులు అందించటం జరిగిందని తెలిపారు. తాను చేస్తున్న సేవా కార్యక్రమాలతో నా జీవితం ఆనందంగా మారిపోయిందన్నారు. కార్యక్రమలో ఫెస్టివల్స్ ఫర్ జోయ్ అధ్యక్షురాలు సుమ కనకాల మాట్లాడుతూ, ఇలాంటి గొప్ప కార్యక్రమం చేయాలంటే ఎంతో మానవత్వం ఉండాలన్నారు. కార్యక్రమంలో రాజీవ్ కనకాల, శంకర్ నేత్రాలయం ప్రతినిధి అరుల్, డాక్టర్ విజయ్‌భాస్కర్ బొలగం, ప్రవాసాంధ్రుడు ప్రదీప్ పాముల, టివి ఫెడరేషన్ సభ్యుడు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు పట్టాలు పంపిణీ చేసిన రాజాం వైసీపీ ఇన్‌చార్జ్ తలే రాజేష్

రాజాం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



రాజాం నియోజకవర్గ పరిధిలో ఉన్న నాలుగు మండలాలకు సంబంధించిన గూడు లేని నిరుపేదలకు 1894 మంది అర్హత కలిగిన లబ్ధిదారులకు బుధవారం నాడు స్థానిక ఎస్ఆర్ కళ్యాణమండపంలో తలే రాజేష్ చేతుల మీదుగా రిజిస్ట్రేషన్‌చేయించిన ఇల్లు పట్టాలను పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సుదీర్ఘ ఆలోచనతో గూడు లేని నిరుపేదలకు సొంత ఇంటి కలను నిజం చేసిన ఏకైక ముఖ్యమంత్రిని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఎప్పుడైనా ఇలాంటి పథకాలను ప్రవేశపెట్టారా అని తెలుగుదేశం పార్టీని ఉద్దేశించి మాట్లాడారు. జన్మభూమి కమిటీలను ఏర్పాటుచేసి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు మాత్రమే లబ్ధి చేకూరేలా చేశారని, పేదవాడికి ఎక్కడ కూడా లబ్ధి చేకూరలేదని తెలుగుదేశం ప్రభుత్వంపై గళం విప్పారు. ఇప్పుడున్న వైసీపీ ప్రభుత్వంలో అర్హత కలిగిన ప్రతి ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ ఫలాలు అందించడమే ధ్యేయమనిస్తున్నదని తెలిపారు. మరో కొద్ది రోజుల్లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పార్టీని అధికారంలోకి తెచ్చి మళ్లీ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసే బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై, నాయకులపై ఉందని తెలిపారు. ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో శాసన మండలి విప్ పాలవలస విక్రాంత్, రాజాం పట్టణ వైసీపీ అధ్యక్షులు పాలవలస శ్రీనివాసరావు, ఎంపీపీ లావేటి సులోచన, జెడ్పీటీసీ బండి నరసింహులు, రేగిడి వైస్ ఎంపీపీ టంకాల అప్పలనాయుడు, వావిలపల్లి జగన్మోహన్‌రావు, నాలుగు మండలాలకు సంబంధించి మండల పరిషత్ అధికారులు, రెవెన్యూ అధికారులు, లబ్ధిదారులు, కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

## మందరాడ జెడ్పీహెచ్ స్కూల్‌లో జాతీయ దినోత్సవ వేడుకలు

సంతకవిటి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మందరాడలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.రవిశంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలని, శాస్త్రీయ వైఖరిని కలిగి ఉండాలని సైన్స్ యొక్క ప్రాముఖ్యతను చెప్పడం జరిగింది. అలాగే సైన్స్ ఉపాధ్యాయులు బొడ్డేపల్లి నాగభూషణరావు, జక్క ఆనంద్‌కుమార్, టి.జానకి మాట్లాడుతూ దేశానికి సైన్స్ యొక్క ఉపయోగం చాలా ఉందని వీరందరూ భవిష్యత్తు భారతావనికి శాస్త్ర సాంకేతిక రంగాల్లో మీ పాత్ర ఉండాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వీరఘట్టం ఎంపీడీఓగా సుబ్రహ్మణ్యం

వీరఘట్టం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



వీరఘట్టం మండల ప్రజాపరిషత్ నూతన ఎంపీడీఓగా ఎం.వి.బాల సుబ్రహ్మణ్యం బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన విజయనగరం జిల్లా వంగర మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇంత వరకు ఇక్కడ ఎంపీడీఓగా పని చేసిన సింగిరెడ్డి సాల్మన్‌రాజు బదిలీపై వంగర మండలానికి వెళ్లారు. ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన సుబ్రహ్మణ్యం గతంలో వీరఘట్టం ఎంపీడీఓగా పని చేశారు. ఈ మండలంపై పూర్తిస్థాయిలో అవగాహన ఉండడంతో మండలం అభివృద్ధి పథంలో పరుగులు తీస్తుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలి

ఆముదాలవలస (సరుబుజ్జిలి), ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



ప్రతి విద్యార్థి భవిష్యత్తులో శాస్త్రవేత్తగా ఉండాలనే భావన అందరిలో రావాలని కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ బెవర హరినారాయణ అన్నారు. సరుబుజ్జిలి మండలం రొట్టవలస గ్రామంలో గల కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైన్స్ ఎగ్జిబిషన్‌ను విద్యార్థులు బుధవారం ఏర్పాటు చేశారు. పిల్లల్లో దాగియున్న సృజనాత్మకతకు అద్దం పట్టేలా ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. గాలి పీడనాన్ని ఉపయోగించి వివి సాంద్రత గల పదార్థాలను వేరు చేయడం, జల వనరుల్లో ఉన్న నీటిని శుద్ధి చేయడం, సోలార్ వినియోగం వంటి తదితర ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రదర్శనలను తిలకించిన అతిథులు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల మేధస్సును కొనియాడారు. విద్యార్థులు ఇలాంటి ప్రయోగాలు నేర్చుకోవడం వలన వారు శాస్త్రవేత్తలు కావాలనే భావన పెంపొందని, దీనికి ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు సహకరించాలని సూచించారు. విద్యార్థులకు మంచి వాతావరణం అలవాటు చేస్తే అదే వారి భవిష్యత్తుకు పునాదిగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బెవర కృష్ణవేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రూ.2.1 లక్షల వ్యయంతో సీసీ డ్రైనేజ్ నిర్మాణానికి భూమిపూజ

కంచిలి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



కంచిలి మండలం గోకర్ణపురం గ్రామ సచివాలయం పరిధిలో గల శాసనాం పంచాయతీ, జె.శాసనాం గ్రామంలో ప్రజల అవసరాల మేరకు 15వ ఆర్థిక సంఘం ఎంపీపీ నిధులు రూ.2.1 లక్షల వ్యయంతో సీసీ డ్రైనేజ్ నిర్మాణం కొరకు స్థానిక జి.భేమ, ఎంపీటీసీ మాధవరావుల ఆధ్వర్యంలో బుధవారం ఎంపీపీ పైల దేవదాసురెడ్డి చేతుల మీదుగా భూమిపూజ, శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ లద్దుకేశవపాత్రో, మాజీ పిఏసిఎస్ ఛైర్మన్ దుర్గాశి ధర్మారావు, వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షులు తలగాన తిరుపతిరావు, వైస్ సర్పంచ్ గొరకల కుమారస్వామి, మద్ది జేజేరావు, మద్ది మోహనరావు, గార వైకుంఠరావు, కళ్ల వైకుంఠరావు, గొరకల హేమసుందర్, వార్డు మెంబర్లు, గ్రామపెద్దలు, యువకులు, వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు

పాతపట్నం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలను ఏపీ మోడల్ స్కూల్ పాతపట్నంలో ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఆప్‌కాస్ట్) జిల్లా కోఆర్డినేటర్ కుమారస్వామి సహకారంతో ఈ వేడుకలు పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులచే తయారు చేయబడిన విజ్ఞాన ప్రాజెక్టుల ప్రదర్శన, వ్యాసరచన, పోస్టర్ తయారీ మొదలైన కార్యక్రమాలు జరిగాయి. ప్రిన్సిపాల్ కె.వి.రత్నకుమారి, సివిరామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి సైన్స్ దినోత్సవ కార్యక్రమాలను ప్రారంభించారు. మానవ జీవితంలో సైన్స్ యొక్క పాత్ర గూర్చి విద్యార్థులకు వివరించారు. సైన్స్ విభాగపు ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఘనంగా దుశ్శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన శాస్త్ర అధ్యాపకులు బి.అప్పలరాజు, సురేష్, రమ్య, చిన్నబాబు, దేవి, మరియు అధ్యాపక మరియు ఇతర కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. సైన్స్ ప్రాజెక్టుల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## దేవాలయాన్ని పరిశీలించిన ఆర్డీఓ రంగయ్య

శ్రీకాకుళం/జలుమూరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



శ్రీముఖలింగేశ్వర స్వామి దేవాలయాన్ని రెవెన్యూ డివిజనల్ అధికారి సిహెచ్ రంగయ్య పరిశీలించారు. బుధవారం జలుమూరు మండల పరిషత్ కార్యాలయంలో శ్రీముఖలింగేశ్వరస్వామి ఉత్సవాల సమావేశానంతరం శ్రీముఖ లింగేశ్వరస్వామి వారి దేవాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. మార్చి 8 నుంచి 11 వరకు జరుగనున్న ఉత్సవాల సందర్భంగా ఆయన ఆలయ పరిసరాలను సందర్శించి భక్తులకు ఇబ్బందులు లేకుండా తగు ఏర్పాట్లు చేయాలని దేవాదాయశాఖ సహాయ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ పర్యటనలో దేవాదాయశాఖ సహాయ కమిషనర్ ప్రసాద్‌పట్నాయక్, దేవాలయం ఈఓ ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

## లబ్బ సోమరాజపురం గ్రామాల్లో పంట కోత ప్రయోగాల నిర్వహణ

కొత్తూరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని లబ్బ యూనియన్ పరిధి లో గల లబ్బ సోమరాజపురం గ్రామంలో పిఎండి ఎస్‌లో 4, 3, 3 సంవత్సరాల్లో మినుము వేసిన రైతుల వ్యవసాయ క్షేత్రాల్లో బుధవారం మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్య నారాయణ ఆధ్వర్యంలో పంట కోత ప్రయోగాలు నిర్వహిస్తున్నట్లు స్థానిక విలేకర్లకు ఎంటి ఎస్.సూర్యనారాయణ తెలిపారు. నాలుగేళ్ల పిఎండిఎస్‌లో వేసిన పొలంలో మొక్కలు బాగా పెరిగి సరాసరి 52 కాయలు రావడం జరిగిందన్నారు.ఇదిలా ఉండగా కెమికల్ (పురుగు మందులు) వాడకం చేసిన రైతుల పొలాల్లో మొక్కలు వచ్చాయి కానీ సరాసరి 20కాయలు వచ్చాయన్నారు. ఈ మేరకు ప్రకృతి వ్యవసాయం చేసే రైతుల పొలంలో అలాగే కెమికల్ వేసి పండిస్తున్న రైతుల దిగుబడిలో వ్యత్యాసాలు చాలా ఎక్కువగా ఉన్నట్లు గుర్తించామన్నారు. రైతులు కూడా పిఎండిఎస్ వేయడం వలన వచ్చే లాభాలను స్వయంగా గ్రహిచడం జరిగిందన్నారు. ఈవిధంగా పంట కోత ప్రయోగం చేయడం వలన ప్రకృతి వ్యవసాయానికి రసాయన వ్యవసాయానికి దిగుబడులు అంచనా వేసి ప్రకృతి వ్యవసాయం వైపుకు రైతులు మళ్లించడానికి ఈ పంట కోత ప్రయోగం ఎంతో ఉపయోగపడుతుందని రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఎంటిఎస్ సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జ్ చిన్నమ్మి, ఐసిఆర్‌పి శ్రీనివాసరావులతో సహా రైతులు హాజరయ్యారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

బూర్జ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



మండలంలోని ఓ.వి.పేట ఆదర్శపాఠశాలలో ప్రిన్సిపాల్ బొడ్డేపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత సీవీ రామన్ చిత్రపటానికి తోటి ఉపాధ్యాయులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సైన్స్ అంటేనే చీకటి నుంచి వెలుగులోకి తీసుకెళ్లే సాధనమని అన్నారు. సైన్స్ పట్ల విద్యార్థులు ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. సైన్స్ ఉపాధ్యాయులు శివప్రసాద్ మాట్లాడుతూ 1928లో రామన్ ఎఫెక్ట్ ఫలితంగా సైన్స్ అభివృద్ధి పథంలోకి వచ్చిందని సీవీరామన్‌కి నోబెల్ పురస్కారం, భారతరత్న వంటి అవార్డులు పొందారన్నారు. భారతరత్న వంటి అవార్డులు పొందారన్నారు. అనంతరం విద్యార్థుల నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. తెలుగు సైన్స్ కాంపిటేషన్ ఎగ్జామ్ జరిగింది. సైన్స్ కాంపిటేషన్ ఎగ్జామినేషన్‌లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.రాజశేఖర్, పి.రమణమూర్తి, సిహెచ్.సురేష్, ఆర్.భవాని, ఉపాధ్యాయసిబ్బంది పాల్గొన్నారు.

## శరవేగంగా శ్రీపంచదామ క్షేత్ర అభివృద్ధి పనులు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



సుమారు 40కోట్ల రూపాయల అంచనాల వ్యయంతో మండలం చిన్నహరిశ్చంద్రపురం గ్రామంలోని శ్రీపంచదామ క్షేత్ర అభివృద్ధిపనులు శరవేగంగా జరుగుతున్నట్లు క్షేత్ర అభివృద్ధి సేవాసంస్థాన్ ఉప్పాడ కనకరాజు తెలిపారు. అయితే 8 సంవత్సరాల్లో 2030 నాటికి పూర్తి చేయడానికి 2022లో సంకల్పం చేయడం జరిగిందన్నారు. ఇటీవల కాలంలో క్షేత్ర అభివృద్ధి కొరకు దాతలు దుంపల నర్సింహులు, సావిత్రి దంపతులు (హరిశ్చంద్రపురం) క్షేత్ర ప్రాంగణంలో అయోధ్య బాలరాముని సిమెంగ్ విగ్రహం ఏర్పాటు నిమిత్తం రూ.60వేలు, షేక్ మదీనా రూ.20వేలు (విశాఖపట్నం), దుంపల సురేష్ రాణి దంపతులు రూ.25వేలు(విశాఖపట్నం), బమ్మిడి బాలకృష్ణ విశాఖపట్నం రూ.50వేలు, మజ్జి దుర్గారావు రవణమ్మ దంపతులు (విశాఖపట్నం) రూ.50వేలు, పాత్రుని రమేష్ రూ.20వేలు, ఉప్పాడ సింహాచలం దంపతులు (విశాఖపట్నం) రూ.10,116లు, సబ్బవరం అచ్చుతరావు (విశాఖ) రూ.10,116లు, జి.శ్రీనివాసరావు భారతి దంపతులు (విశాఖ) రూ.5116లు, టి.మాణిక్యం (విశాఖ) రూ.516లు, బొంగు ధనుంజయరావు (కరకవలస) రూ.5వేలు, రఘుపతి ధర్మారావు కుమారి దంపతులు (కనిమెట్ట-కింతలి) పంచముఖ హనుమాన్ సిమెంట్ విగ్రహం క్షేత్ర ప్రాంగణంలో ఏర్పాటుకు రూ.25వేలు ఇవ్వడం జరిగిందన్నారు. దాతలకు ఆ మహాశివుని కరుణా కటాక్షాలు కలగాలని కోరుకుంటూ క్షేత్ర అభివృద్ధి నిమిత్తం దాతలు ఎవరైనా ధన, వస్తు రూపంలో ముందుకు వచ్చిన వారు శ్రీపంచదామ క్షేత్రం అభివృద్ధి సేవాసంస్థాన్ 6302807802 కు సంప్రదించగలరని ఉప్పాడ కోరారు.

## విద్యార్థులలో శాస్త్రీయ దృక్పదం పెంపొందించాలి

### బోరుభద్ర, డీజీపురం ఉన్నత పాఠశాలల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



విజ్ఞాన శాస్త్ర బోధన ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ వైఖరి, సాంకేతిక పరిజ్ఞానంలను పెంపొందించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బోరుభద్ర, డిజిపురం ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ, కోత చైతన్య కోరారు. జాతీయ సైన్స్ దినోత్సవంను పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో సర్ సివి రామన్ విగ్రహానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ పట్ల అవగాహన పెంచి మూఢనమ్మకాలను సమాజం నుంచి దూరం చేయాలని పిలుపునిచ్చారు. సైన్స్ ఉపాధ్యాయులు టి.లోకేశ్వరరావు ఎ.వెంకటరెడ్డి, ఉమాశంకర్‌లు మాట్లాడుతూ కేవలం పుస్తకాలకు మాత్రమే పరిమితం కాకుండా నిజ



జీవితంలో సైన్సు ఆధారంగా జీవించాలని అన్నారు. విద్యార్థి దశ నుండే పిల్లలు శాస్త్రీయ దృక్పదం కలిగి ఉండాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన లేజర్ సెక్యూరిటీ హౌస్, హైడ్రాలిక్ వంతెన, ఫైర్ డిటెక్టర్, భూకంపాల రాక ముందుగా పసిగట్టే యంత్రం, స్మార్ట్ పార్కింగ్, క్రిస్టియన్స్ నిర్వహణ, రహదారి ప్రమాదాల నివారణ, వర్షపునీటి సంరక్షణ వంటి ప్రయోగాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే డీజీపురం పాఠశాలలో సీవీరామన్ అక్షర ఆకృతిలో విద్యార్థులు కూర్చుని ఆయన పట్ల వారికి గల మక్కువ చాటారు. విజ్ఞాన శాస్త్రభోధనలో విశేష కృషి చేస్తున్న సైన్స్ ఉపాధ్యాయులు టి.లోకేశ్వరరావు, ఎ.వెంకటరెడ్డి, డి.ఉమాశంకర్‌లను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. అనంతరం భక్తి ముసుగులో నకిలీ బాబాల లీలలు మీద విద్యార్థులు ప్రదర్శించిన నాటిక అందరిలో ఆలోచన రేకెత్తించింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ, ఉపాధ్యాయులు టి.లోకేశ్వరరావు, ఎ.వెంకటరెడ్డి, డి.ఉమాశంకర్, కె.త్రినాధరావు, బాడాన రాజు, డి.ఉమాదేవి, కె.రమణమ్మ, టి.విజయలక్ష్మి, బి.నాగమణి, తవిటిరెడ్డి, బి.రజని, జగదాంబ, బి.శ్రీనివాసరావు, పి.తిరుపతిరావు, గోపాలరెడ్డి, ఎ.శంకరరావు, సాయి శివాని, త్రివేణి, భాస్కరరావు, విజయలక్ష్మి, మురళీధర్, పార్వతి, కృష్ణవేణి, రోజా, ఉమా, రాము, చిన్నారావు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ భవిష్యత్తుకు పునాదులు : శాసపు రమేష్‌నాయుడు

రాజాం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



తెలుగుదేశం, జనసేన, ఉమ్మడి మేనిఫెస్టోలో పొందుపర్చిన సూపర్ 6 హామీలు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు పునాదులు వంటివని రాజాం తెదేపా ప్రధాన కార్యదర్శి శాసపు రమేష్ నాయుడు అన్నారు. బుధవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ తెదేపా జనసేన కలిసి ప్రజాహిత పాలన అందించడానికి నడుం బిగించిందని తెలిపారు. పేదలకు ఉచితంగా ప్రతి ఏటా 3 గ్యాస్ సిలెండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇంటిలో చదువుకుంటున్న ప్రతి ఒక్క విద్యార్థికి తల్లికి వందనం పేరుతో ఏటా 15వేలు, రైతులకు ప్రతి ఏటా 20వేలు నగదు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ప్రతినెల 3వేలు, 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 15 వందలు నగదు అందిస్తామని ప్రకటించడం హర్షనీయమని అన్నారు. ఈ నేపథ్యంలో సూపర్‌సిక్స్ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లి రాజాం నియోజకవర్గంలో నుంచి తెదేపా నుంచి పోటీ చేస్తున్న కోండ్రు మురళీమోహన్‌ను గెలిపించే బాధ్యత ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన సైనికులు కృషి చేయాలని తెలిపారు.

# శ్రీకాకుళం వార్త



## మార్చి 28 నాటికి వంద రోజులు పని పూర్తి చేయాలి

హిరమండలం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



జాతీయ గ్రామీణ ఉపాధిహామీ వేతనదారులకు మార్చి నెల 28వ తేదీ నాటికి వంద రోజుల పని పూర్తి చేయాలని డ్వామా పీడీ జిజి చిట్టిరాజు అన్నారు. బుధవారం హిరమండలంలోని ఎన్ఆం జిఎస్ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో డ్వామా పీడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ చిట్టిరాజు మాట్లాడుతూ ప్రతి వేతనదారునికి వంద రోజులు పని కల్పించాలని రోజువారి సమావేశం రిజిష్టర్ ఏర్పాటు చేయాలని, మస్టర్ రోల్‌పై ఎటువంటి దిద్దుబాటు ఉండకూడదని మస్టర్ రోల్‌పై మేట్ సంతకం తప్పనిసరిగా ఉండాలని ఆయన ఆదేశించారు. వేతనదారులు ఖచ్చితంగా ఆరుగంటలు తప్పకుండా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడి అనురాధ, ఎంపీడీఓ జిజి స్వరూపరాణి, ఏపీఓ ఆబోతుల శ్రీనివాస్, టిఎలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు మేట్‌లు పాల్గొన్నారు.

## మినీ స్టేడియం కొరకు స్థల పరిశీలన చేసిన జాయింట్ కలెక్టర్ నవీన్

మెళియాపుట్టి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



మెళియాపుట్టి మండలంలో ఎన్నో సంవత్సరాలుగా యువత చేస్తున్న శ్రమకు ప్రతిఫలం దక్కే రోజులు దగ్గరలో ఉండే సూచనలు కనిపిస్తున్నాయి. మండలానికి మినీస్టేడియం కావాలని గడచిన కొన్ని సంవత్సరాలుగా స్థానిక యువత పోరాటం చేస్తున్నారు. మినీ స్టేడియం కొరకు జాయింట్ కలెక్టర్ నవీన్ మెళియాపుట్టి మండలంలో సాయిరాం గుడి ప్రక్కన ఉండే ఖాళీ ప్రదేశాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. రెవెన్యూశాఖ పరంగా తీసుకోవల్సిన చర్యలపై అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ జానకమ్మ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాతపట్నం ఎంపీడీఓగా కె.రామకృష్ణంరాజు

పాతపట్నం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



పాతపట్నం మండలం ఎంపీడీఓగా కె.రామకృష్ణంరాజు పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈయన జి.సిగడాం మండల ఎంపీడీఓగా పని చేశారు. పాతపట్నం ఎంపీడీఓగా పదవీ బాధ్యతలు చేపట్టడంతో కార్యాలయ సిబ్బంది, వీఎఓలు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతించి అభినందించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం

ఆమదాలవలస, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



ఆమదాలవలస మున్సిపాలిటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్‌బిఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ఎస్ఎస్‌టి వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం జరిగింది. సైబర్ మోసాల కోసం టోల్‌ఫ్రీ నెంబరు 1930, పిఎంజెజెవై, పిఎంఎస్‌బివై ఇన్సురెన్స్‌ల కోసం బ్యాంక్ ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మన్ టోల్‌ఫ్రీ నెంబర్ 14448 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎటిఎం కార్డ్స్ వలన కలిగే ఉపయోగాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆర్‌డి సిందు, డిగ్రీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఉష పద్మిని, అధ్యాపకులు బి.శ్రీనివాసరావు, సాయికుమార్, అష్టలక్ష్మి, రాజశేఖర్, జగన్, బాలరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సిఎఫ్ఎల్ సిబ్బంది సిహెచ్.వెంకటేష్ (చిన్నూ), రామారావు నిర్వహించారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని రూల్ 8 (5) & (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.**

**టు, ఋణగ్రహీత పేరు & చిరునామా:** మెస్సర్స్ కార్తికేయ రైస్ ఇండస్ట్రీ, ప్రొప్రయిటర్: **శ్రీ బూరాడ సాయికిరణ్,** తండ్రి: ఆదినారాయణ, డి.నెం.4/1, కడుము గ్రామం, కాశీనగర్, పర్లాకిమిడి రోడ్డు, కొత్తూరు మండలం, శ్రీకాకుళం జిల్లా. **వేరొక చిరునామా:** ప్లాటు నెం.11, వివేకానంద నగర్ కాలనీ, చర్లపల్లి, ఘట్‌కేసర్ మండలం, కె.వి.రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-501301. **హామీదారు: శ్రీ బూరాడ సాయి కిరణ్,** తండ్రి: ఆదినారాయణ, డి.నెం. 3-104, కూసార వీధి, కడుము గ్రామం, కొత్తూరు మండలం, శ్రీకాకుళం జిల్లా.

**సర్ / మేడమ్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది.27-09-2023న (సంక్షిప్త డిమాండ్ నోటీసు తేది.27.10.2023న దినపత్రికలలో ప్రచురించబడినది)** జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.27-09-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.65,97,942/-** (అక్షరాల అరవై అయిదు లక్షల తొంభై ఏడు వేల తొమ్మిది వందల నలభై రెండు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.04.01.2024న** స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.10-01-2024న (సాక్షి : శ్రీకాకుళం జిల్లా ఎడిషన్ (తెలుగు)** మరియు **ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.27-09-2023న** డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**చర మరియు స్థిరాస్తుల వివరములు**

**పార్ట్-1:** హైపోథికేషన్‌లో ఉన్న **మెస్సర్స్ కార్తికేయ రైస్ ఇండస్ట్రీ** యొక్క స్టాక్స్, బుక్ డెట్స్, రిసీవబుల్స్, ప్లాంట్ & మెషినరీ మొ॥నవి.

**పార్ట్-2: 1.** శ్రీకాకుళం జిల్లా, పాతపట్నం యస్ఆర్‌ఓ, కొత్తూరు మండలం, కడుము గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.28/9లోని 726 చ॥గ॥లు ఖాళీ స్థల యావధాస్తి శ్రీ బూరాడ సాయికిరణ్, తండ్రి: ఆదినారాయణ గారికి చెందినది. **(డాక్యుమెంట్ నెం.2349/2020, తేది:02-11-2020). కొలతలు: తూర్పు నుండి పడమర:** 33 అ॥లు (10.065 మీ॥లు), **ఉత్తరం నుండి దక్షిణం:** 198 అ॥లు (60.39 మీ॥లు), **హద్దులు: తూర్పు:** మజ్జి దండశి గారి ఖాళీ స్థలం, **పడమర:** బూరాడ సాయి కిరణ్ గారి ఖాళీ స్థలం, **ఉత్తరం:** బూరాడ ధర్మారావు మరియు కోన కాంతారావు మరియు ఇతరుల ఖాళీ స్థలం, **దక్షిణం :** కాశీనగర్ నుండి పర్లాకిమిడికి వెళ్ళు ఆర్ & బి రోడ్డు.

**2.** శ్రీకాకుళం జిల్లా, పాతపట్నం యస్ఆర్‌ఓ, కొత్తూరు మండలం, కడుము గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.28/8లోని 1720 చ॥గ॥ల విస్తీర్ణం గల ఆర్‌సిసి రూమ్, ఎసి షీట్ గోడౌన్, రైస్ మిల్ మరియు ఖాళీ స్థలం యావధాస్తి శ్రీ బూరాడ సాయికిరణ్, తండ్రి: ఆదినారాయణ గారికి చెందినది. **(డాక్యుమెంట్ నెం.2358/2020, తేది:02-11-2020). కొలతలు: తూర్పు నుండి పడమర:** 86 అ॥లు (26.23 మీ॥లు), **ఉత్తరం నుండి దక్షిణం:** 180 అ॥లు (54.9 మీ॥లు). **రైస్‌మిల్ ఎసిసి టిన్ రూఫ్: తూర్పు నుండి పడమర:** 37 అ॥లు (11.28 మీ॥లు), **ఉత్తరం నుండి దక్షిణం:** 54 అ॥లు (16.47 మీ॥లు). మొత్తం ఏరియా: 1998 చ॥అ॥లు (186.49 చ॥మీ॥లు). **ఆర్‌సిసి స్లాబ్: తూర్పు నుండి పడమర:** 12 అ॥లు (3.66 మీ॥లు), **ఉత్తరం నుండి దక్షిణం:** 12 అ॥లు (3.66 మీ॥లు). మొత్తం ఏరియా: 144 చ॥అ॥లు (13.44 చ॥మీ॥లు). **టిన్ రూఫ్ షెడ్డు: తూర్పు నుండి పడమర:** 33.66 అ॥లు (10.26 మీ॥లు), **ఉత్తరం నుండి దక్షిణం:** 30 అ॥లు (9.15 మీ॥లు). మొత్తం ఏరియా: 1014 చ॥అ॥లు (94.64 చ॥మీ॥లు). **ఖాళీ స్థలం: తూర్పు నుండి పడమర:** 11 అ॥లు (3.355 మీ॥లు), **ఉత్తరం నుండి దక్షిణం:** 198 అ॥లు (60.39 మీ॥లు). మొత్తం ఏరియా: 242 చ॥అ॥లు (203.28 చ॥మీ॥లు) మరియు సర్వే నెం.28/9లోని 200 అ॥ల ప్రహారీగోడ వెడల్పుగా కలదు. **హద్దులు: తూర్పు:** అదే రోజు కొనుగోలు చేసిన బూరాడ సాయికిరణ్ గారి ఆస్తి, **పడమర:** కిల్లారి రామారావు గారి ఖాళీ స్థలం, **ఉత్తరం:** జగన్మోహన్ పాత్రో గారి ఖాళీ స్థలం, **దక్షిణం:** కాశీనగర్ నుండి పర్లాకిమిడికి వెళ్ళు ఆర్ & బి రోడ్డు.

తేది: 28-02-2024
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా




## బ్యాడ్మింటన్‌కోచ్‌తో తాప్సీ మూడుముళ్లు!

**ముంబయి:** బాలివుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న తాప్సీ పన్ను పెళ్లిపీటలెక్కు తోంది. ఎల్లలు దాటిన ప్రేమతో తాప్సీ డెన్మార్క్ బ్యాడ్మింటన్‌ప్లేయర్ మథియస్ బోతో ప్రేమలో పడింది. 2014లో బో ఇండియా ఓపెన్ ఆడేందుకు వచ్చినపుడు స్టాండ్స్‌లో కూర్చుని ఆతడిని చీర్‌చేసింది. అప్పటికే వీరిపై గుసగుసలు వచ్చాయి. అయితే గోప్యత అంతా కూడా తాప్సీ తమ బంధంపై అధికారిక ప్రకటనచేసింది. రాజ్‌షమాని పాడ్‌కాస్ట్‌లో తమ బంధంపై వెల్లడించింది. పదేళ్లుగా మథియస్‌బోతో తాను రిలేషన్‌లో ఉన్నట్లు తెలిపింది. ఇప్పుడిక ప్రేమను పెళ్లిపీటలు ఎక్కించేందుకు సిద్ధం అయ్యారు. ఉదయ్‌పూర్ పేలస్‌లో అతికొద్దిమంది తెలిసిన బంధువులు, సన్నిహితుల సమక్షంలోనే వీరు పెళ్లిపీటలెక్కుతున్నట్లు చెపుతున్నారు. మథియస్‌బో 1980 జులై11న డెన్మార్క్‌లో జన్మించాడు. 1998లో అంతర్జాతీయ బ్యాడ్మింటన్‌లో ప్రవేశించి అనతికాలంలోనే ప్రపంచ నంబర్‌వన్ స్థానానికి వచ్చాడు. రెండుదశాబ్దాలపాటు విజయవంతమైన ఆటగాడిగా కొనసాగిన మథియస్‌బో 2020లో రిటైర్మెంట్‌ప్రకటించాడు. ఆ క్రమంలోనే బ్యాడ్మింటన్‌స్టార్ చిరాగ్‌శెట్టి సూచనమేరకు కోచ్‌గా వచ్చాడు. చిరాగ్‌శెట్టి, సాత్విక్‌సాయిరాజ్‌రంకిరెడ్డి సహా భారత బ్యాడ్మింటన్ డబుల్స్ టీమ్‌కు మార్గనిర్దేశంచేస్తున్నాడు. తనప్రేయసి తాప్సితో కలిసి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం మథియస్‌కు అలవాటు. ఇటీవలే వీరిద్దరూ నన్హీకాలి ప్రాజెక్టులోభాగమైన బాలికా విద్య ఆవశ్యకతను చాటి చెప్పేప్రచారంచేస్తున్నారు.

## ఆర్సీబీ శ్రేయాంకకు ప్రపోజల్!

**బెంగళూరు:** మహిళల ఐపిఎల్ 2024 లో భాగంగా గుజరాత్‌జెయింట్స్ రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ సందర్భంగా ఒక ఆసక్తికరపరిణామంచోటు చేసు కుంది.




ఆర్సీబీ ప్లేయర్ టీమిండియా బౌలింగ్‌ఆల్‌రౌండర్ శ్రేయాంక పాటిల్‌కు స్టాండ్స్‌లో ఉన్న ఓ అభిమానినుంచి పెళ్లిప్రపోజల్ వచ్చింది. ఆర్సీబీ ఇన్నింగ్స ఏడో ఓవర్ సందర్భంగా ఈఘటన చోటుచేసుకుంది. స్టాండ్స్‌లో ఉన్న ఒక వ్యక్తి విల్‌యుమ్యారీమీ శ్రేయాంక అంటూ రాసి ఉన్న ప్లకార్డునుప్రదర్శించాడు. ఆ ప్లకార్డ్‌పై హార్ట్ సింబల్‌తోపాటు ఆతనిపేరు కన్నడలో రాసి ఉంది. ఈ సీన్‌లైవ్‌లోకి రాగానే డగౌట్‌లో ఉన్న ఆర్సీబీ ప్లేయర్లు నవ్వుకున్నారు. క్రీడాప్రాంగణాల్లో ఇలా జరగడం కొత్తేమీ కాదు.

గతంలో చాలాసందర్భాల్లోక్రీడాకారులు ఇలాంటి ప్రపోజల్స్ అందుకున్నారు. గతంలో మాజీ టెన్నిస్‌క్రీడాకారణిని స్టెఫీ గ్రాఫ్ అందుకున్న పెళ్లిప్రపోజల్ బాగా హైలైట్ అయింది. బెంగళూరుకు చెందిన శ్రేయాంక ఆర్సీబీతోపాటు కర్ణాటక, టీమిండియా, గయానా అమెజాన్ వారియర్స్‌కుప్రాతినిద్యం వహిస్తోంది. ఈ యువతి టీమిండియా తరపున రెండు వన్డేలు నాలుగు వికెట్లుతీసింది. ఆరు టి20ల్లో ఎనిమిది వికెట్లు తీసింది. గుజరాత్‌తోజరిగిన మ్యాచ్‌లో కూడా ఆమె కీలకంగానిలిచింది.

## ఒకే మ్యాచ్‌లో బాబాయ్ అబ్బాయ్‌ల ఇన్నింగ్స్




**దుబాయి:** అంతర్జాతీయ క్రికెట్‌లో బాబాయ్ అబ్బాయి కలిసి టోర్నీ ఆడుతున్న వైనం ఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఐర్లాండ్ ఆఫ్ఘనిస్తాన్‌మధ్య జరుగుతున్న ఏకైక టెస్టులో ఈ అద్భుతం ఆవిష్కరించారు. ఆఫ్ఘన్ తరపున స్టార్ బ్యాటర్‌గా ఉన్న ఇబ్రహీం జద్రాన్, తన బాబాయ్ అయిన నూర్ అలి జద్రాన్‌తో కలిసి ఆఫ్ఘనిస్తాన్ ఇన్నింగ్స్‌ను షురూచేసాడు. ఇబ్రహీం వయసు 22 ఏళ్లుకాగా నూర్ ఆలీకి 35 ఏళ్లు. ఐర్లాండ్‌తో అబూదాబి వేదికగా జరుగుతున్న తొలి టెస్టు వేదిక అయింది. నూర్ ఆలీజద్రాన్ 2009లోనే ఆఫ్ఘన్ తరపున వన్డేలు ఆడినా తర్వాత జాతీయ జట్టుకు దూరం అయ్యాడు. ఇటీవలే దేశవాళీల్లో రాణించి మళ్లీ టెస్టుజట్టులోకి వచ్చాడు. శ్రీలంకతో జరిగిన ఏకైక టెస్టులో నూర్ ఆలీ తన అల్లుడయిన ఇబ్రహీం జద్రాన్‌చేతినుంచే అరంగేట్రక్యాప్ అందుకున్నాడు. తాజాగా ఐర్లాండ్‌తో సిరీస్‌లో ఇదనదరూ కలిసి ఆఫ్ఘన్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించారు. ఈ ఇద్దరూ కలిసి ఆడుతున్న ఫోటోలు విడియోలు ఇపుడు వైరల్ అవుతున్నాయి. లేటు వయసులో జాతీయ జట్టులోకి వచ్చిన అల్లుడితోకలిసి మ్యాచ్ ఆడుతున్న నూర్ ఆలీ తొలిమ్యాచ్‌లో ఆకట్టుకోలేదు. 27 బంతులు ఎదుర్కొన్న ఆతడు ఏడు పరుగులేచేసి ఔట్ అయ్యాడు. ఇబ్రహీం జద్రాన్‌మాత్రం అర్ధశతకం దాటి 53 పరుగులుచేసిరాణించాడు.



## మూడోసారి త్రండి అయిన కేన్‌విలియమ్సన్

**వెల్లింగ్టన్:** న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ ఆతడి సతీమణి సారా రహీమ్ మరోసారి తల్లితండ్రులయ్యారు. తాజాగా తన చిన్నారిని ఎత్తుకుని ఉన్న ఫోటోను కేన్ సోషల్‌మీడియాలో పోస్టుచేసాడు. దంపతులకు అంతకుముందు ఇద్దరు పిల్లలు, మూడేళ్లకుమార్తె, ఒకటిన్నరేళ్ల కుమారుడున్నారు. ప్రపంచంలోనే అందమైన చిన్నారికి స్వాగతం సురక్షితమైన రాకకోసం ఎదురుచూసాం. మున్ముందు ప్రయాణం అద్భుతంగా ఉండనుంది అని కేన్ తన పోస్టుకు క్యాప్షన్ ఇచ్చాడు. కేన్ విలియమ్సన్ ఈ పోస్టుపెట్టగానే ఆతడికి శుభాకాంక్షలు చెపుతూ వస్తున్న ట్వీట్లు వేలల్లో ఉన్నాయి. 2015నుంచి రిలేషన్‌షిప్‌లో ఉంటున్న కేన్ సారాలు ఇప్పటివరకూ తమ పెళ్లిని అధికారికంగా ధృవీకరించలేదు. 2020లో ఈ జోడీకి పాప పుట్టింది. 2022మేలో బాబు పుట్టాడు. తాజాగా స్వదేశంలో ఆసీస్‌తో ముగిసిన టి20 సిరీస్‌కు మిస్ అయిన విలియ్సన్ ఫిబ్రవరి 29 నుంచి మొదలుకాబోయే రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు మాత్రం వస్తాడు.

## బిసిసిఐ సెంట్రల్ కాంట్రాక్టు కోల్పోయిన ఇషాన్, అయ్యర్!

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్‌ఫాన్స్ అంచనావేసిందే నిజం అయింది. రంజీల్లో ఆడమని ఎంతచెప్పినా వినకుండా ఉనక్న ఇషాన్‌కిషన్, శ్రేయస్ అయ్యర్‌లు బిసిసిఐ సెంట్రల్‌కాంట్రాక్టును నష్టపోయారు. తాజాగా ప్రకటించిన బోర్డు సెంట్రల్ కాంట్రాక్టు ఆటగాళ్ల జాబితాలో వీరిద్దరిపేర్లు లేవు. ప్రస్తుతం బిసిసిఐ సెంట్రల్ కాంట్రాక్టు ఉన్న ఆటగాళ్లలో రోహిత్; కోహ్లి, బుమ్రా, జడేజా




ఏప్లస్‌స్థానాల్లో ఉంటే బికేటగిరినుంచి శ్రేయస్; సి కేటగిరినుంచి ఇషాన్‌కిషన్‌ను తొలగించారు. జట్టులో కొంతకాలంనుంచి లేకపోయినాహార్థిక్ పాండ్యా ఏగ్రేడ్ కాంట్రాక్టును నిలుపుకోగా కెఎల్‌రాహుల్,శుభ్‌మన్‌గిల్‌లకు ప్రమోషన్ వచ్చి బినుంచి ఏకేటగిరికి వచ్చారు. గత ఏడాది బిసిసిఐ సెంట్రల్ కాంట్రాక్టులో లేని యశస్వి జైస్వాల్‌ప్రస్తుత ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌లో వరుస డబుల్‌సెంచరీలతో రాణించడంతో ఆతనికి నేరుగా బిగ్రేడ్ కాంట్రాక్టు దక్కింది. ఏప్లస్ కేటగిరీలోనిఆటగాళ్లకు వార్షిక వేతనం కింద ఏటా ఏడు కోట్లు దక్కుతాయి. ఏకేటగిరీలోనివాళ్లకు ఐదు కోట్లు, బికేటగిరిలోని వారికి మూడు కోట్లు, సికేటగిరిలోని క్రికెటర్లకు కోటిరూపాయలు వార్షిక వేతనం లభిస్తుంది. ప్రస్తుతం ఏప్లస్ కేటగిరీలో రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లి,జస్‌ప్రీత్‌బుమ్రా, రవీంద్రజడేజాలు ఉంటే ఏ కేటగిరీలో అశ్విన్‌షమీ, సిరాజ్, కెఎల్‌రాహుల్, శుభ్‌మన్‌గిల్; హార్థిక్‌పాండ్యాలుంటారు. బికేటగిరిలో సూర్యకుమార్‌యాదవ్; రిషబ్‌పంత్, కుల్దీప్ యాదవ్, అక్షర్‌పటేల్; యశస్విజైస్వాల్, సికేటగిరీలో రింకూ సింగ్, తిలక్‌వర్మ, రుతురాజ్‌గైక్వాడ్, శార్దూల్‌ఠాకూర్, శివమ్‌దూబే, రవిబిష్ణోయ్, జితేష్‌శర్మ, వాషింగ్టన్‌సుందర్, ముకేష్‌కుమార్; సంజూశాంసన్, అర్షదీప్‌సింగ్; కెఎస్‌భరత్, ప్రసిద్‌కృష్ణ, ఆవేశ్‌ఖాన్, రజత్‌పాటిదార్‌లు ఉన్నారు.



## విహారికి ఆకాశ్‌చోప్రా మద్దతు

**ముంబయి:** హనుమవిహారి కెప్టెన్సీ తొలగింపు ఇపుడు చర్చనీయాంశంగా మారింది. రంజీట్రోఫీలో ఆంధ్రా జట్టుకు సారథిగా ఉన్న తోటి సహచరడిని అసభ్యపదజాలంతో మందించాడనే ఆరోపణలతో ఏకంగా



కెప్టెన్సీ నుంచి తప్పించడం గమనార్హం. అధికారపార్టీకిచెందిన కార్పొరేటర్ కుమారుడిని అనడమే దీనికి కారణమని విమర్శలు వచ్చాయి. విహారి ఇకపై ఆంధ్రాజట్టుకు ఆడేదిలేదని చెప్పాడు. భారత మాజీక్రికెటర్ విశ్లేషకుడు ఆకాశ్‌చోప్రా ఈ వ్యవహారంపై స్పందిస్తూ ఇదంతా బురదచల్లేప్రయత్నంగా కనిపిస్తోంది. ఇరువైపులా ఒకరిపై ఒకరు ఆరోపణలుచేసుకుంటున్నారు. సోదరభావంతో ప్లేయర్లకు ఒక విషయం చెపుతున్నా. సహచరులపై ఎప్పుడూ నమ్మకం ఉంచాలి. హనుమ విహారి సాధారణ ఆటగాడిగానే కాకుండా గతంలో ఆంధ్రాకోసం, టీమిండియా కోసం ఒంటిచేత్తో మ్యాచ్‌లు ఆడిన ట్యాలెంట్ ఉన్న టగాడు. ఆతడికెరీర్ అద్భుతంగా ఉంద.ఇ రంజీట్రోఫీలో ఆంధ్రాజట్టును సెమీస్‌కు క్వాలిఫైచేయడంలో కీలకంగా నిలిచాడు. సిడ్నీ టెస్టులో గాయమైనా సరే క్రీజులో పాతుకుపోయిన తీరుచూసిన తర్వాత ఆతడిపై గౌరవం పెరిగింది. అందుకే తాను హనుమవిహారి వాదనను నమ్ముతున్నట్లు ఆకాశ్‌చోప్రా తెలిపాడు.

## వాణిజ్యం

# రిటైల్ ఇన్వెస్టర్లకు సెబి వార్నింగ్!

**ముంబై, ఫిబ్రవరి 28:** భారతదేశంలో స్టాక్ మార్కెట్లను రెగ్యులేట్ చేసే సంస్థ సెబి. అక్రమ ట్రేడింగ్ విధానాలను అరికట్టడంతో పాటు పెట్టుబడిదారుల సంరక్షణను ఇది చూసుకుంటుంది. వారిని ఎప్పటికప్పుడు మోసాల నుంచి కాపాడేందుకు హెచ్చరిస్తూనే ఉంటుంది. విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్ మార్గం ద్వారా స్టాక్ మార్కెట్లో ట్రేడింగ్‌ను సులభతరం చేస్తామని చెబుతున్న ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌లకు వ్యతిరేకంగా కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబి పెట్టుబడిదారులను హెచ్చరించింది. ఈ ప్లాట్‌ఫారమ్‌లు పూర్తిగా మోసంలో భాగస్వాములేనని రెగ్యులేటర్ తెలిపింది. దీనికి తోడు ఆన్‌లైన్ ట్రేడింగ్ కోర్సులు, సెమినార్‌లు మొదలైన వాటి ద్వారా మోసగాళ్లు ప్రజలను స్టాక్ మార్కెట్లోకి రప్పిస్తున్నారనే వాస్తవాన్ని సెబి గుర్తించింది. సెబీలో రిజిస్టర్ అయిన ఎఫ్‌పిఐలు లేదా




ఎఫ్‌ఐఐల ద్వారా స్టాక్ మార్కెట్‌కు యాక్సెస్‌ను అందచేస్తామంటూ సోషల్ మీడియా సందేశాలు, వాట్సాప్ గ్రూపులు, టెలిగ్రామ్ ఛానెల్‌లు లేదా యాప్‌లకు దూరంగా ఉండాలని సెబీ ఇన్వెస్టర్లను హెచ్చరించింది. మోసగాళ్లు పెట్టుబడిదారులకు గ్యాలం వేసేందుకు వాట్సాప్ లేదా టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగిస్తున్నారు. దీని కోసం ఎలాంటి డీమ్యాట్ ఖాతా కూడా అవసరం లేదని వారు చెబుతున్నట్లు సెబి గుర్తించింది. మోసగాళ్లు తమ స్కీమ్‌లను ఆపరేట్ చేయడానికి వారు తరచూగా తప్పుడు పేర్లతో రిజిస్టర్ చేయబడిన మొబైల్ నంబర్‌లను ఉపయోగిస్తున్నారని మార్కెట్ రెగ్యులేటర్ పేర్కొంది. మోసపూరిత ట్రేడింగ్ ప్లాట్ ఫారమ్‌లపై ఇప్పటికే సెబీకి అనేక ఫిర్యాదులు అందాయి. ఆ తర్వాత రెగ్యులేటర్ దీనిపై ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌లపై ఇప్పటికే సెబీకి అనేక

ఫిర్యాదులు అందాయి. ఆ తర్వాత గ్యులేటర్ దీనిపై ఇన్వెస్టర్లను హెచ్చరించింది. ప్లాట్‌ఫారమ్‌లు ఎఫ్‌పిఐతో అనుబంధంగా ఉన్నాయని తప్పుడు క్లెయిమ్స్ చేస్తున్నట్లు వెలుగులోకి రావడంతో సెబి ఇన్వెస్టర్లను వీటికి దూరంగా ఉండాలంటూ అప్రమత్తం చేస్తోంది. భారతీయ ఇన్వెస్టర్లకు సెక్యూరిటీస్ మార్కెట్‌లో పెట్టుబడులకు సంబంధించి ఎఫ్‌పిఐలకు ఎలాంటి సడలింపు ఇవ్వలేదని రెగ్యులేటర్ స్పష్టం చేసింది.

**ముంబై, ఫిబ్రవరి 28:** ఫిబ్రవరి నెల 23వ తేదీ నాటికి చూపించిన డేటా ఆధా రంగా భారత్ డెట్ (రుణ) మార్కెట్లోకి విదేశీ పెట్టుబడిదారులు రూ.18,500 కోట్లకుపైగా పెట్టుబడులు పెట్టారు. త్వరలో భారత ప్రభుత్వ బాండ్లను జెపి మోర్గాన్ ఇండెక్స్‌లో చేర్చనున్న నేపథ్యంలో ఎఫ్‌పిఐల విలువ పెరిగినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. దీంతో 2024లో ఎఫ్‌పిఐల మొత్తం పెట్టుబడి రూ.38,426 కోట్లకు చేరుకుంది. జనవరిలో భారత డెట్ మార్కెట్లోకి రూ.19,836 కోట్ల

### డెట్ మార్కెట్లోకి రూ.18,500 కోట్ల ఎఫ్‌పిఐలు

పెట్టుబడులు రాగా, ఇది ఆరు సంవత్సరాల కంటే ఎక్కువ నెలవారీ ఇన్‌ఫ్లోగా నిలిచింది. గతంలో 2017జూన్‌లో ఇన్‌ఫ్లో రూ.25,685 కోట్లుగా నమోదైంది. అలాగే సమీక్ష కాలంలో విదేశీ ఇన్వెస్టర్లు ఈక్విటీల నుంచి రూ.424 కోట్లను వెనక్కి తీసుకున్నారు. దీనికి ముందు జనవరిలో రూ.25,743 కోట్లను ఉపసంహరించుకున్నట్లు డేటా చూపించింది. జూన్ 2024నుంచి జెపి మోర్గాన్ ఎమర్జింగ్ మార్కెట్ ఇండెక్స్‌కు భారతప్రభుత్వ బాండ్లను యాడ్ చేస్తుందని గత యేడాది ప్రకటించింది. దీంతో భారతీయ బాండ్‌లను విదేశీ పెట్టుబడిదారులకు మరింత అందుబాటులోకి తెస్తుందని,




రూపాయిని బలపరిచే అవకాశం ఉందని, తద్వారా ఆర్థిక వ్యవస్థకు బలం చేకూరుతుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. అలాగే భారత మార్కెట్ వృద్ధి కూడా సానుకూలంగా ఉండడంతో విదేశీపెట్టుబడిదారులు దేశీయడెట్ మార్కెట్లల్లో డబ్బును ఇంజెక్ట్ చేస్తున్నారు. గత యేడాది డిసెంబరులో డెట్ మార్కెట్లో ఇన్‌ఫ్లో రూ.18,302కోట్లు, నవంబర్‌లోరూ.14,800 కోట్లు, అక్టోబర్‌లో రూ.6,381 కోట్లుగా ఉంది. 2023లో మొత్తం ఎఫ్‌పిఐల ప్రవాహాలు ఈక్విటీలలో రూ.1.71లక్షల కోట్లుగా, డెట్ మార్కెట్లలో రూ.68,663 కోట్లుగా నమోదయ్యాయి. వీరంతా కలిసి కేపిటల్ మార్కెట్లోకి 2.4 లక్షల కోట్ల రూపాయలను ఇన్వెస్ట్ చేశారు.

## ఒకటి కంటే ఎక్కువ డీమ్యాట్ ఖాతాలు ఉండొచ్చు..

**ముంబై, ఫిబ్రవరి 28:** స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టేందుకు డీమ్యాట్ తప్పనిసరి. అయితే ఓ వ్యక్తి ఎన్ని ఖాతాలు కలిగి ఉండాలి అని చాలా మందికి డౌట్ వస్తుంది. ఇలా చేయడం వల్ల తారసపడే లాభనష్టాలు గురించి అంతగా అవగాహన ఉండదు. ఈ విషయంపై పూర్తి వివరాలు తెలుసుకుందా. విపరీతంగా పుట్టుకొస్తున్న ఇన్వెస్ట్‌మెంట్ యాప్‌లు, సులభతర ఇంటర్నెట్ యాక్సెస్ కారణంగా స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ చాలా సింపుల్‌గా మారిపోయింది. తద్వారా డీమ్యాట్ ఖాతా ద్వారా ఆన్‌లైన్‌లోనే స్టాక్‌లు, ఇతర సెక్యూరిటీలను కొనుగోలు చేసేందుకు అవకాశం లభించింది. దీంతో మార్కెట్లో పెట్టుబడి పెట్టే రిటైల్ ఇన్వెస్టర్ల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. ఓ వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ బ్రోకర్లతో డీమ్యాట్ ఖాతాలు ఉండవచ్చు. అయితే ఒక డిపాజిటరీ పార్టిసిపెంట్‌కు ఒక డీమ్యాట్ ఖాతాను మాత్రమే నిర్వహించే అధికారం ఉంటుంది. ఒకే ఖాతా ఉంటే స్టాక్‌లు, మ్యూచువల్ ఫండ్‌లు, ఇటిఎఫ్‌లు, బాండ్స్‌లో ట్రేడింగ్ సహా పెట్టుబడి పెట్టడానికి ఒకేచోట అవకాశం లభిస్తుంది. ఒక వ్యక్తి ఒక పాన్ కార్డ్ కలిగి ఉండడానికి అనుమతి ఉంది. అయితే దాన్ని ఉపయోగించి రెండు లేదా అంతకంటే ఎక్కువ డీమ్యాట్ ఖాతాలను తెరవవచ్చు. కొనుగోలుచేసే లేదా విక్రయించే అన్ని సెక్యూరిటీలు పాన్‌కార్డ్‌కి కనెక్ట్ చేయబడతాయి. ఎక్కువ సంఖ్యలో డీమ్యాట్ ఖాతాలు ఉండడంవల్ల అనేక లాభాలు, నష్టాలు కూడా ఉన్నాయి.




ఎక్కువ ఖాతాలు ఉండడం వల్ల సమర్థవంతమైన పోర్ట్‌ఫోలియో విభజనకు అవకాశంలభిస్తుంది. దీర్ఘకాలిక, స్వల్పకాలిక పెట్టుబడుల కోసం ప్రత్యేక అకౌంట్స్ వినియోగించుకోవచ్చు. తరచూ జరిపే ట్రేడింగ్ వంటి విభిన్న కేటగిరీలు, పెట్టుబడిల కోసం సపరేట్ పోర్ట్ ఫోలియోను క్రియేట్ చేసుకోవచ్చు. ఐపిఒల కేటాయింపు వంటి సందర్భాల్లో ఇవి ఎంతగానో ఉపయోపడతాయి. వివిధ బ్రోకర్లు అందించే పరిశోధన నివేదికల ప్రయోజనాన్ని పొందవచ్చు. వార్షిక ఖాతా నిర్వహణకు ఎక్కువ ఛార్జీలు వెచ్చించాల్సి రావడం ప్రధాన నష్టంగా చెప్పుకోవచ్చు.

## విప్రో నోకియా నుంచి 5జి ప్రైవేటు నెట్‌వర్క్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** సాఫ్ట్‌వేర్‌సేవల్లో అగ్రశ్రేణి కంపెనీగా ఉన్న విప్రో, ఫిన్‌ల్యాండ్ టెలికాం గేర్‌మేకర్ నోకియాకంపెనీలు రెండూ కూడా దేశంలోఏ ప్రైవేటు వైర్‌లెస్ నెట్‌వర్క్ ఏర్పాటుకు ఒప్పందంచేసుకున్నాయి. ఈ రెండు కంపెనీల సౌజన్యంతో 5జి ప్రైవేటు వైర్‌లెస్ నెట్‌వర్క్ ఏర్పాటవుతుంది. సంస్థాలు, వాణిజ్య కార్పొరేట్‌లకు 5జి ప్రైవేటు వైర్‌లెస్‌ను సరఫరాచేయడంతోపాటు అందుకు అనుగుణమైన వాణిజ్యవ్యవస్థను కూడా ఏర్పాటు చేసుకుంటాయి. నోకియా నెట్‌వర్క్ నైపుణ్యం విప్రో వ్యూహాత్మ వాణిజ్యం టెక్నాలజీ, కనెక్టివిటీ సామర్థ్యాలు ఈ టైఅప్ ద్వారా మరింత బలపడతాయని విప్రో విభాగం దళపతి జో డేబెక్కర్ అన్నారు. ప్రాథమికంగా వివిధ రంగాల పారిశ్రామిక యాజమాన్యాలకు పరిమిత నెట్‌వర్క్‌లను ఏర్పాటుచేస్తామని రెండుకంపెనీలు సంయుక్తంగా ప్రకటించాయి. భారత్‌లో 5జి నెట్‌వర్క్‌ను ప్రయోగాత్మకంగా రెండు కంపెనీలు ప్రారంభించాయి. రెండు కూడా ప్రైవేటు నెట్‌వర్క్‌లోనే ఉన్నాయి. ఇపుడు వీటికి తోడు విప్రో నోకియా టైఅప్ అయి మొత్తం రంగ ప్రవేశం చేస్తే రానున్న కాలంలో ఈ రెండు కంపెనీల జాయింట్ 5జి మార్కెట్ లీడర్ అవుతుందన్న అంచనాలు ఎక్కువగా ఉన్నాయి.




## సిబ్బంది నైపుణ్యాలపై కంపెనీల ఫోకస్: లింక్డ్‌ఇన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** భారత కంపెనీలు తమ ఉద్యోగుల నైపుణ్యాల పెంపుదలపై దృష్టిసారించినట్లు లింక్డ్‌ఇన్ పేర్కొంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వర్క్‌ప్లేస్‌లను పునర్నిర్మించడంతో 90శాతం భారతీయ కంపెనీలు 2024లో తమ ఉద్యోగుల నైపుణ్యాలను పెంచడానికి ప్లాన్ చేస్తున్నాయని లింక్డ్‌ఇన్ 'వర్క్‌ప్లేస్ లెర్నింగ్ రిపోర్ట్' పేర్కొంది. సర్వేలో పాల్గొన్న 50శాతం కంటే ఎక్కువ కంపెనీలు తమ ఉద్యోగుల కోసం ఆన్‌లైన్ శిక్షణ, అభివృద్ధి కార్యక్రమాలను అందచేస్తామని చెప్పాయి. అలాగే దేశంలోని 48శాతం నిర్వాహకులు తమ ఉద్యోగులకు కెరీర్ పురోగతిని సాధించడానికి అవసరమైన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఉద్యోగ భద్రత కోసం దాదాపు 54శాతం సంస్థలు జెన్ ఏఐ సాధనాలతో ప్రయోగాత్మకంగా చేసే అవకాశాలను అందిస్తున్నాయి. నివేదిక ప్రకారం, కంపెనీలు ఏఐ నైపుణ్యం మాత్రమేకాకుండా సాఫ్ట్ స్కిల్స్ నేర్చుకునే సామర్థ్యం ఉన్న అభ్యర్థులకు విలువ ఇస్తున్నాయి. ముఖ్యంగా కంపెనీలకు మేనేజర్లను నియమించుకోవడంలో సాఫ్ట్ స్కిల్స్ చాలా కీలకంగా ఉంది. ప్రస్తుతం అన్ని వ్యాపారాల్లో కూడా ఏఐని తీసుకొస్తుండడం వల్ల టెక్ నైపుణ్యాల కోసం డిమాండ్ పెరుగుతుంది. నివేదిక



పేర్కొన్న దాని ప్రకారం, నైపుణ్యాలపరంగా సాంకేతిక, సాఫ్ట్ స్కిల్స్ రెండింటికీ స్పష్టమైన అవకాశాలు ఉన్నాయి. ఏఐ యుగంలో ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగాల నైపుణ్యాలు 2030 నాటికి 68శాతం మార్పులు చెందుతాయని, సంస్థల్లో విజయం సాధించడానికి టెక్నికల్, సాఫ్ట్ స్కిల్స్ రెండింటినీ నేర్చుకోవడంపై ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు.

## అయిదు కంపెనీల ఇన్వెస్టర్లకు ఇపిఎస్ అలర్ట్!

**ముంబై, ఫిబ్రవరి 28:** గడచిన యేడాది కాలంగా అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక పరిస్థితులు ఐటి సేవల రంగంలో పెను భూకంపాన్ని సృష్టించింది. ఈ రంగంలో ఉపాధి పొందుతున్న లక్షల మంది ప్రత్యక్షంగా, కోట్ల మంది పరోక్షంగా ప్రభావితం అవుతున్నారు. ఈ క్రమలో దేశీయ దిగ్గజ ఐటి కంపెనీల్లో కూడా మందగమనం ఆవరించింది. చాలా కంపెనీలు కొత్త ప్రాజెక్టులు లేక మార్జిన్ల ఒత్తిడిని ఎదుర్కొంటుండగా, మరో పక్క వాటికి ఉన్న పాత ప్రాజెక్టులు సైతం చేజారిపోతున్నాయి. దీంతో కంపెనీలు కొత్త రిక్రూట్‌మెంట్లను దాదాపుగా నిలిపి వేశాయి. ఉన్న టెక్కీలను ఎలా తగ్గించాలా అని ఆలోచిస్తున్నాయి. పైగా వేల మంది ప్రాజెక్టులు లేక కొత్త అవకాశాలు రాక బెంచ్‌పై బిక్కుబిక్కుమంటూ ఉద్యోగాల వేట కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో టిసిఎస్, విప్రో, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్, టెక్ మహీంద్రా కంపెనీల షేర్లలో పెట్టుబడులు పెట్టిన వారిలో కూడా గుబులు మొదలైంది. దేశంలోని ఈఐదు అగ్రశ్రేణి టెక్ కంపెనీల ఈక్విటీ షేర్లకు ఎర్నింగ్ ఫర్ షేర్ల గత 12 నెలల కాలంలో 4-27శాతం తగ్గడం చాలా మందిలో ఆందోళనలు కలిగిస్తున్నాయి. ప్రస్తుత డౌన్‌గ్రేడ్ సైకిల్ ప్రారంభంలో ఉన్న అధిక అంచనాలు, ఇప్పటికే అంతర్నిర్మిత రికవరీ ఆశల కారణంగా ప్రస్తుత 12 నెలల ఫార్వర్డ్ ఎర్నింగ్ వృద్ధి అంచనాలు గత ఇన్‌ఫ్లెక్షన్ పాయింట్ల కంటే ఎకునకవగా 11-55 శాతం వద్ద ఉన్నాయని జెఎం ఫైనాన్షియల్ తెలిపింది. దీనికి తోడు ప్రస్తుత ఆదాయ వృద్ధి గత సంవత్సరం ఫార్మార్డ్ అంచనాల కంటే చాలా తక్కువగా ఉంది. ఇది




టిసిఎస్, విప్రోలకు 2013-17 కాలం మాదిరిగానే కనిపిస్తోందని, నిరంతర ప్రతికూల ఆదాయాలు ఆశ్చర్యకరంగా తక్కువ స్టాక్ రిటర్న్‌కి దారితీసిందని బ్రోకరేజ్ సంస్థ తెలిపింది. ఇన్ఫోసిస్ ఎర్నింగ్ పర్ షేర్ 12 నెలల ఫార్వర్డ్ ఎర్నింగ్స్ వృద్ధి అంచనా ప్రస్తుతం 11శాతంగా ఉందని కూడా తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.